# భగవదారాధనవిధానము


రచన

ఆంధ్రవాల్మీకి - వాసుదాసు

**వావిలికొలను సుబ్బారావు**



**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**

**2024**

# BHAGAVADARADANA VIDHANAMU

**by**
**Vavilikolanu Subbarao**

*Editor*
**Dr. Akella Vibhishana Sarma**
Special Officer
Publications Division

T.T.D. Religious Publications Series No. 1414

© All Rights Reserved

*First Edition :* 2024

Copies : 200

*Published by*
**Sri J. Syamala Rao,** I.A.S.,
Executive Officer
Tirumala Tirupati Devasthanams
Tirupati - 517 507.

***D.T.P:***
Publications Division
T.T.D, Tirupati.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press
Tirupati - 517 507.

# ముందుమాట

విశ్వంలోని ప్రతి అణువులో పరమాత్మ చైతన్యరూపంలో ఉండి తన సంకల్పంతో సృష్టించి, సంరక్షించి, లయం చేస్తూ ఉంటాడు. ఈ సృష్టిలో 84 లక్షల జీవరాసులున్నాయి. వాటిలో మానవజన్మ అత్యుత్తమమైనది. వివిధ జన్మల్లో ఎంతో పుణ్యం చేసుకుంటేనే నరజన్మ పొందడం సాధ్యమవుతుంది. అందుకే 'జంతూనాం నరజన్మ దుర్లభ'మన్నారు. మానవజన్మ భగవంతుని ఆరాధించడం ద్వారా మోక్షాన్ని సాధించడానికి అత్యంత సులభమైన సాధనం. అందుకే వేదాలు, ఉపనిషత్తులు కూడా ప్రాణికోటిలో మానవజన్మను మించిన వరం లేదంటాయి.

పరమాత్ముని దర్శించడానికే ఆరాధనావిధానాలు ఏర్పడ్డాయి. భక్తజనుల హృదయాలలో నెలకొన్న పరమాత్మను ఆవిష్కరింపజేయటమే ఈ ఆరాధనావిధానాల ముఖ్యోద్దేశము.

భగవదారాధన అంటే భగవంతుని పూజించడం. ఇది బాహ్య, ఆంతరంగిక లేక మానసికమని రెండు విధాలు. బాహ్యపూజకు పూజాసామాగ్రి, విధివిధానాలు అవసరం. అదే మానసికారాధనకు ధ్యానం మాత్రమే చాలు. ఇది కష్టసాధ్యం కాబట్టి గృహస్థులకు బాహ్యపూజావిధానమే నిర్దేశింపబడింది. బాహ్యపూజలో భగవంతుని విగ్రహానికి కాని, చిత్రపటానికి గాని పూజ చేయవచ్చును.

'భగవదారాధనమనే' ఈ పుస్తకములో లఘువిధానమని, గురువిధానమని రెండు రకములుగా వివరించారు. లఘువిధానములో దేవాలయ ప్రవేశం, ధ్యానంతో ప్రాణాయామం చేసి సంకల్పించుకొని, మానసికారాధన చేసి, విగ్రహమును ప్రతిష్ఠించి, షోడశోపచారములు చేసి పంచసూక్తములతో అభిషేకించాలని, మంత్రపుష్పమును సమర్పించి,

కృష్ణాష్టోత్తరములతో, రామాష్టోత్తరములతో, లక్ష్మ్యష్టోత్తరములతో, తులసీ పుష్పాదులతో అర్చించాలని వివరించింది. అలాగే స్తోత్రములతో భగవంతుని ఆరాధించే విధానాన్ని కూడ పేర్కొనబడింది.

గురువిధానంలో పూజాగృహప్రవేశానికి పరమాత్ముని నుండి అనుమతి తీసుకొని, ఉత్తరీయాన్ని నడుముకు చుట్టుకొని, సాష్టాంగ ప్రణామం చేసి ప్రణవంతో భగవంతుని మేల్కొలిపి, గురుపరంపర చెప్తూ, మూలమంత్రాన్ని 28 సార్లు ఉచ్చరించాలి. తరువాత భూతశుద్ధి చేసి, గంధాదులతో పూజాసంభారాలను సమకూర్చుకొని, ఆధారశక్త్యాది పీఠకల్పనము చేసి, గంధాదులతో అర్చించాలి. భగవంతుని పంచోపనిషన్మంత్రములతో ధ్యానించి, మూలమంత్రముతో సాన్నిధ్యానికి ఆహ్వానించాలి. సాలగ్రామాలకు ఆవాహనమనేది లేదు. చివరలో పూజలో ఏవైనా లోపాలుంటే క్షమించమని శరణాగతి చేయాలి.

'భగవదారాధనవిధానము' అనే పుస్తకమును ఆంధ్రవాల్మీకిగా పేరుగాంచిన శ్రీ వావిలికొలను సుబ్బారావు గారు రచించారు. సరళగ్రాంధికంలో ఉన్న ఈ గ్రంథానికి ప్రస్తుత సమాజానికనుగుణంగా డా॥ తులసి సావిత్రి గారు చక్కటి పీఠికను అందించారు. వీరికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ గ్రంథాన్ని ముద్రింపజేయడంలో విశేషంగా కృషి చేసిన ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి డా॥ ఆకెళ్ళ విభీషణశర్మ గారికి అభినందనలు.

సదా శ్రీ వేంకటేశ్వరస్వామి సేవలో

డి. శ్యామలరావు

**శ్రీ కార్యనిర్వహణాధికారి**

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# పీఠిక

వేదాలు, ఉపనిషత్తులు సమస్త ప్రాణికోటిలో మానవజన్మ లభించడం గొప్ప వరంగా పేర్కొంటున్నాయి. అందువల్లనే 'జంతూనాం నరజన్మ దుర్లభం' అన్న ఆర్యోక్తి పుట్టింది. అటువంటి నరజన్మతోనే జనన, మరణ సంసారచక్రం నుండి విముక్తి పొందే అవకాశం ఉంటుంది.

లోకంలో మానవుడు అభీష్టసిద్ధిని, అనిష్టాన్ని పొందకుండా ఉండాలని ప్రయత్నిస్తుంటాడు. మానవ జీవిత పరమలక్ష్యం మోక్షసాధన. దాన్ని సాధించాలంటే మనకున్న అనేక మార్గాలలో విగ్రహారాధన ముఖ్యమైంది.

**'ప్రవః పాంతమంధసో ధియాయతే**
**మహే శూరాయ విష్ణవే చార్చత'** అనే వేదమంత్రం నిత్యం విష్ణువుని అర్చించాలి అని నొక్కి వక్కాణిస్తున్నది. వైదికకర్మలలో విష్ణ్వారాధనకంటే పుణ్యమైనది లేదు. పరాశరసంహితలో పూజను ఏయే కాలాలలో చేయాలో చెబుతున్నది. దినమును ఐదు భాగములుగా విభజించిన మధ్యాహ్నమందు భగవంతుని ఆరాధిస్తే విష్ణుసాయుజ్యాన్ని పొందుతాడట. దేవతాప్రతిమలను మూడు కాలాలలోను పూజించాలి. విష్ణుమూర్తిని ఆరాధించక భుజించేవాడు నరకాన్ని పొందే పందిగా పుడ్తాడని చెబుతారు. విష్ణువును పురుషసూక్తంతోనే ఆరాధించాలి.

ఎవరి ఇంట్లో తులసి, సాలగ్రామశిలార్చన ఉండదో ఆ యిల్లు స్మశానం వంటిది. భాగవతంలో విష్ణుమూర్తి ప్రతిమలేని యిల్లు స్మశానంతో సమానమని, విష్ణుమూర్తి కథలు లేని మాటలు నక్కయిాలలని, విష్ణుమూర్తికి నివేదించని పదార్థం విషమని చెబుతుంది. విష్ణుమూర్తి లేని యింటిలోను, గ్రామంలోను అన్నం తినరాదని, నీళ్ళు త్రాగరాదని అంటారు.

విష్ణుమూర్తి ప్రతిమలు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రుల చేత, స్త్రీలచేత వారి యోగ్యతానుసారంగా అర్చించదగినవి. వీరు పంచ

సంస్కారదీక్ష తీసుకొన్నవారుగా ఉండాలి. ఈ సంస్కారం లేనివారు విగ్రహాన్ని తాకి పూజింపనర్హులు కారు. విష్ణువుతో మిగిలిన దేవతలు సమానులనేవారు కాని, నాస్తికులు గాని, వేదవిహీనులు కాని విగ్రహప్రతిష్ఠ చేయరాదు.

ఐశ్వర్యం కోసం వైశ్యులు, పుణ్యంకోసం శూద్రులు, అభీష్టసిద్ధికి స్త్రీలు అర్చించిన సమస్తము ఫలిస్తాయి. భర్త అనుమతితోనే స్త్రీలు వ్రతములు, ఉపవాస నియమములు చేయవచ్చును. అనన్యభక్తితోనే పరమపురుషప్రాప్తి కలదు. అనన్యయోగముతో భగవంతుని ఆరాధిస్తూ ఉపాసించేవారిని మృత్యువువంటి సంసారము నుండి త్వరగా తరింపచేస్తాడు. ఇచ్ఛ ఉన్నట్లైతే యోగ్యతానుసారంగా భగవంతుని ఆరాధించవచ్చును. ఇందులో సందేహం లేదు.

'భగవదారాధనవిధానము' అను చిన్ని పొత్తములో భగవంతుని ఏవిధంగా ఆరాధించాలి? ఎవరు ఆచరించాలి? పూజ నియమప్రకారాలు, ఆచార వ్యవహారాలు, దేవాలయాలలో ఏవిధంగా ప్రవేశించాలి? ఏవిధంగా ధ్యానానికి కూర్చోవాలి? మానసికారాధన ఎలా చేయాలి? పురుషసూక్తపఠన, నారాయణసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీళాసూక్తం, పఠనలు, యజ్ఞోపవీతం, వస్త్రం, అర్ఘ్యం, పాద్యం, ధూపం, దీపములు సమర్పించి శ్రీకృష్ణాష్టోత్తర శతనామావళి, రామాష్టోత్తర నామావళి, లక్ష్మ్యష్టోత్తర నామావళులు పఠించి తులసీ పుష్పాదులతో చేసే ఆరాధనకంటే శ్రేష్ఠమైన ఆరాధన మరొకటి లేదని చెప్పబడింది.

అనురాగమాత్సర్యములు లేని హృదయము, అసత్యమాడని వాక్కు, హింసాదులు లేని దేహము - ఈ మూడు కేశవారాధన అనబడుతుంది. విష్ణువునకు 1. అహింస 2. ఇంద్రియనిగ్రహము 3. సర్వభూత దయ 4. క్షమ 5. జ్ఞానము 6. తపస్సు 7. ధ్యానము 8. సత్యములనే ఎనిమిది పుష్పములు మిక్కిలి ప్రీతిపాత్రములు.

భగవదారాధనములోని గురువిధానములో భగవంతుని అభ్యర్చించి పూజాగృహములో ప్రవేశించుటకు ఆజ్ఞను స్వీకరించి, అస్త్రమంత్రంతో అభిమంత్రించిన పుష్పమును దేవగృహంలో వేసి, సాష్టాంగ నమస్కారం, ప్రదక్షిణలు చేసి ఘంటానాదంతో భగవంతుని ప్రణవంతో, అస్త్రమంత్రముతో మేలుకొలిపి, ఆసనమంత్రంతో అస్మద్గురుభ్యో నమః అని గురుపరంపర చెబుతూ భగవంతుని శరణు వేడాలి. మూలమంత్రం ఇరవై ఎనిమిదిసార్లు చెబ్తూ భూతశుద్ధి చేసి అంగన్యాస కరన్యాసములతో జపించాలి. భగవంతుని పరివారంతో ధ్యానించి, నమస్కారము చేయాలి. ఆధారశక్త్యాది పీఠకల్పనం చేసి, శేషశయ్యను ధ్యానించి, నమస్కరించాలి.

సృష్టి స్థితి లయ హేతువయిన నీలమేఘశ్యాముని పంచోపనిషన్మంత్రములతో ధ్యానించి మూలమంత్రంతో సాష్టాంగ ప్రణామం చేసి స్వాగతం చెప్పాలి. పూజయందు గలిగిన లోపాలను క్షమించమని శరణాగతి చేసి, తలుపులు మూసి, సూర్యుని దర్శించాలి.

ఆరాధన మార్గములు సంగ్రహముగ, విపులముగా తెలుపబడ్డాయి. మానవులు ఏ వర్ణమువారైనా స్త్రీలైనా, పురుషులైనా, సుమంగుళులైనా, విధవలైనా, వారి వారి యోగ్యతానుసారంగా, సాధ్యమైన విధంగా భగవంతుని అర్చించకుండా ఆహారం తీసుకోరాదని, అది మహాపాపమని చెప్పబడింది.

భగవదారాధనవిధానము, గురువిధానములను విస్తారమైన రీతిలో వర్ణించి, అనుసరించవలసిన నియమ నిబంధనలను, ఆచారాలను విశేషంగా తెలిపిన పూజ్యులు, పండితులైన వావిలికొలను సుబ్బారావు గారిని అభినందిస్తూ, ఆ దేవదేవుని అనుగ్రహం కలగాలని ఆశిస్తూ...

శక్తికలవాడు మధ్యాహ్నకాలంలో విష్ణుపూజ చేసి నైవేద్యమర్పిస్తే చండాలుడవుతాడు. శక్తిలేనివాడు అనగా వృత్తిదోషమువల్లగాని, రోగియైనగాని, సమయానికి విష్ణుపూజ చేయకపోతే భోజనానికి ముందుగా అర్చించి నైవేద్యం పెట్టవచ్చు. మరీ అశక్తుడైతే తన కొడుకుతోనైనా

చేయించవచ్చును. అశక్తుడు మూలమంత్రముతోనే అభిషేకంచేసి నైవేద్యం అర్పించవచ్చును. కొంచెము శక్తి ఉన్నవాడు పురుషసూక్తంతో అభిషేకించి నైవేద్యం అర్పించవచ్చును. మూడుపూటలు గాని, రెండు పూటలు గాని భగవంతుని ఆరాధించినవాడు విష్ణసాయుజ్యాన్ని పొందుతాడు. పరాశరధర్మశాస్త్రములో పురాణపురుషుడైన విష్ణుమూర్తిని ప్రతిదినము జలములో, ఆకాశంలో, అగ్నిలో, హృదయంలో, గురువులో పూజించాలని చెప్పబడింది. తమ ఇంటికి వచ్చిన అతిథులను కూడా పూజించాలి. అజ్ఞానంలో గాని, సోమరితనంతో గాని విష్ణువునారాధించాక భుజించేవాడు నరకాన్ని పొందుతాడు. పంచసంస్కారదీక్ష తీసుకొననివారు విగ్రహాలను తాకి అర్చించడానికి యోగ్యులు కారు. చక్రచిహ్నము లేనివాడు ప్రతిష్ఠించిన విగ్రహాల్లో ఎన్ని కర్మలు చేసినా హరిసాన్నిధ్యం లభించదు. విహగేంద్రసంహితలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, స్త్రీ, శూద్రులు విష్ణుమూర్తిని ఆరాధించకపోతే పరమపదాన్ని పొందరని చెప్పబడింది. పంచసంస్కార దీక్ష స్వీకరించినప్పుడే వారికి భగవదారాధన యోగ్యత కలుగుతున్నది.

వాయుబీజంతో, అస్త్రమంత్రముతో పూజామందిర తలుపులు తెరచి లఘుభూతశుద్ధి చేసుకొని, భగవంతునికెదురుగా పద్మాసనమే, సిద్ధాపనమో వేసుకొని కూర్చొని గురుపరంపరతో శరణాగత వాక్యములతో శరణు చేసి నన్ను రక్షించే భారము నీదేనన్న భావముతో న్యాసదశకము చెప్పి, 28 సార్లు మూలమంత్రాన్ని స్మరిస్తూ, 'కృతం చ కరిష్యామి' అనే సంకల్పంతో 'భగవతో బలేన' అనే బలమంత్రాన్ని స్మరించి, మానస స్నానము చేసి మూలమంత్రముతో మానసికారాధన చేయాలి. భూతశుద్ధి, ప్రాణప్రతిష్ఠ చేసి షోడశోపచారములు మానసికంగా చేయాలి. మానసికారాధన తరువాత సాలగ్రామాన్ని, పూజావిగ్రహాన్ని పంచసూక్తాలతో అభిషేకించాలి. స్త్రీ, శూద్రులకు పంచసూక్తాలతో అభిషేకించక, మూలమంత్రము అభిషేకించాలి. పంచసూక్తాలతో అభిషేకించే సమయం లేనప్పుడు పురుషసూక్తంలో అభిషేకించవచ్చును. మూలమంత్రంతో పాదుకలర్పించి వస్త్రములు,

భూషణాలర్పించి, గంధధూప, దీప, ముఖవాస తాంబూలాదులిచ్చి కర్పూరనీరాజనమిచ్చి సాష్టాంగ నమస్కారముతో పూజలో జరిగిన లోపములను క్షమించమని శరణాగతి చేయాలి. విగ్రహములకు పూజాంతంలో 'ఓం భవన్మంత్రమూర్తే' అని ఉద్వాసన చెప్పాలి.

విగ్రహారాధనలో కూడా శ్రీకృష్ణుని తప్ప మిగిలిన దేవతామూర్తులను దేవీరహితులుగా పూజించరాదు. విగ్రహములందున్న మూర్తినికాక వేరొకమూర్తిగా భావించి పూజించరాదు. కాని సాలగ్రామ విషయంలో ఏ మూర్తినైనా అర్చించవచ్చు. సాలగ్రామాలకు యితర విగ్రహముల వలె ఆవాహన, ఉద్వాసనలు ఉండవు. సాలగ్రామార్చనను వేదాలు చదువనివాడైనా, యజ్ఞాలు చేయనివాడైనా, జపాలు చేయనివాడైనా చేయవచ్చు. అతడు తప్పక ముక్తుడవుతాడు. వికలాంగులు, పండితులు, రోగులు, అంత్యజులు ఎవరైనా సాలగ్రామశిలను పూజిస్తే ఉత్తమలోకాలను పొందుతారు. భగవద్భక్తులైన బ్రాహ్మణులు కాని, క్షత్రియులు కాని, వైశ్యులు కాని, శూద్రులు కాని, స్త్రీలు కాని వారి వారి యోగ్యతనుబట్టి గౌరవింపబడతారు. అప్పుడు వారి జాతి చూడరాదు.

విష్ణుమూర్తి విగ్రహమును కేవలం శిలయను భావము. గురువు సాధారణ వ్యక్తి అని, విష్ణుపాదతీర్థమును కేవలం జలమనే భావము, విష్ణునామములను సామాన్య శబ్దములని, విశ్వవ్యాపకుడైన విష్ణువును ఇతర దేవతలతో సమానమని భావించిన బుద్ధి నరక కారణమవుతుంది. శ్రేయోకాముకులు భగవదపచారము గాని, భాగవతాపచారము కాని చేయరాదు.

భగవన్నివేదితాన్ని దేవతలకు, పితృదేవతలకు నివేదించవచ్చు కాని పితృదేవతలకు నివేదించినది భగవంతునకు నివేదించరాదు. మహేశ్వరుని జ్ఞానంకోసం, విష్ణువును మోక్షముకోసం అర్చించాలి. విష్ణుపాదోదకం, నైవేద్య, నిర్మాల్యము మహాపాతక నాశనములు.

శ్రీరామచంద్రాయ నమః

# భగవదారాధనవిధానము

## పీఠిక

భగవదారాధనవిషయమైన యీక్రింది వాక్యములు ప్రపన్న ధర్మసారముచ్చయమునందుండి యనువదింపఁబడినవి.

ఉపనిషది –

“ధృతోర్ధ్వపుండ్రః పరమేశితారం నారాయణం పూజయతిస్మ భక్త్యా
అర్ఘ్యాదిభిః పూరుషసూక్తమంత్రై స్సంప్రాప్నుయా ద్విష్ణుపదం మహాత్మా॥”

ఊర్ధ్వపుండ్రమును ధరించి పరమేశ్వరుఁడైన నారాయణుని భక్తిచేఁ బురుషసూక్తమంత్రములచే నర్ఘ్యాదులచే నెవ్వఁడు పూజించునో యట్టి మహాత్ముఁడు విష్ణుదేవుని పరమపదమును బొందును.

**ఋగ్వేదమునందు**

ప్రవ పాంతమంధసో ధియాయ తే ।
మహేశూరాయ విష్ణవే చార్చత ॥

**యజుర్వేమందు**

భవామిత్రో న శేవ్యో ఘృతా సుతిః ।
విభూతద్యుమ్న ఏషయా ఉపప్రధాః ॥

అథా తే విష్ణో విదుషా చిదృధ్యః
బృహత్తే విష్ణో సుమతిం భజామహే ॥

**నారసింహపురాణమందు**

**శ్లో॥ జలదేవం నమస్కృత్య, తతో గచ్ఛే ద్గృహం పునః ।
పౌరుషేణైవ సూక్తేన తతో విష్ణుం సమర్చయేత్ ॥**

స్నానవేళ జలములందుండు నారాయణుని నమస్కరించి యింటికిఁ బోయి మరలఁ బురుషసూక్తముచే విష్ణువు నారాధింపవలయును.

**వ్యాసులు,**

**శ్లో॥ నిష్పీడ్య స్నానవస్త్రం వై, ద్విరాచమ్యార్చయే ద్ధరిమ్ ।
న విష్ణ్వారాధనాత్పుణ్యం విద్యతే కర్మవైదికమ్ ॥**

స్నానముచేసిన వస్త్రమును గట్టిగాఁ బిండి రెండు మార్లాచమించి హరి నర్చింపవలెను. వైదికకర్మములందు విష్ణ్వారాధనముకంటెఁ బుణ్యమైనది లేదు.

**శ్లో॥ తస్మా దనాదిమధ్యాంతం, నిత్య మారాధయే ద్ధరిమ్ ।
తద్విష్ణోరితి మంత్రేణ సూక్తేన పురుషేణ వా ॥**

కావున నాదిమధ్యాంతరహితుఁడైన విష్ణువును ప్రతిదినము ‘తద్విష్ణో’ యను మంత్రముచేఁగాని పురుషసూక్తముచేఁగాని యారాధింపవలయును.

**శ్రీవిష్ణుధర్మోత్తరమునందు,**

**శ్లో॥ హవిషోఽగ్నౌ జలౌ పుష్పే, ధ్యానే చ హృదయే హరిమ్ ।
అర్చంతి సూరయో నిత్యం, జపేన రవిమండలే ॥**

హవిస్సు – అగ్ని – జలము – పుష్పమునందును – ధ్యానముచే హృదయమందును, రవిమండలమందును జపముచేఁ బండితులు విష్ణువు నర్చింతురు.

నారదుఁడు,

శ్లో॥ అగ్నౌ క్రియావతాం దేవో, దివి దేవో మనీషిణామ్
ప్రతిమాస్వప్రబుద్ధానాం, యోగినాం హృదయే హరిః ॥

కర్మఠుల[1]గ్నియందును, మనీషావంతు[2] లాకాశమందును, విశేషజ్ఞానము గలవారు విగ్రహములందును, యోగులు హృదయమందును హరి నారాధింతురు.

కొంద అప్రబుద్ధ లనుమాట కిచ్చట బుద్ధిలేనివారని యర్థము చెప్పుచున్నారు. అది ప్రక్రమ క్రమభంగము వాస్తవార్థమేమనఁగా, దేనికంటె ఘోరములేదో యది యఘోర మనియు, దేనికంటె నుత్తమమైనది లేదో యది యనుత్తమమనియు నెట్లు సమర్థింపఁబడుచున్నదో నిదియు నట్లే యనియు గ్రహింపవలయును. ప్రక్రమము[3] సందర్భము నాలోచింపక యర్థముచెప్పిన నేశబ్దమునకైన విపరీతార్థము చెప్పవచ్చును. ప్రాజ్ఞులనిన 'ప్ర+అజ్ఞులు'= మిక్కిలి బుద్ధిలేనివారని యర్థమా? వినయమనఁగా నయములేమియని యర్థమా? విశ్వపతియనిన పక్షులకుఁ గుక్కలకు మగఁడని యర్థమా? కావున నుపక్రమధోరణి ప్రక్రమసరణి నాలోచించి యర్థము చెప్పవలయును. కర్మఠులై యగ్నిని బూజించువారికంటె సూర్యునియందు హరినిఁ బూజించువారు శ్రేష్ఠులనియు, వారికంటెఁ బ్రతిమలయందు విష్ణువును బూజించువారు శ్రేష్ఠులనియు, వారి కంటె నామూర్తినే తమ హృదయమందుఁ బూజించు యోగులు శ్రేష్ఠులనియు శ్లోకార్థము. ఇందు బుద్ధిహీనులకుఁ బ్రసక్తియే లేదు. ఎట్టులందురా యగ్నిని బ్రతీకముగాఁ బెట్టుకొని కర్మలు పూజింతురు.

---

1. కర్మఠులు : కార్యము నెరవేర్చువరకు పనిచేయువారు.
2. మనీషావంతులు : బుద్ధిమంతులు
3. ప్రక్రమ : క్రమము.

శ్లో॥ "ధ్యేయస్సదా సవితృమండల
మధ్యవర్తీ నారాయణ స్సరసిజాసన సన్నివిష్టః ।
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ,
హారీ హిరణ్మయవపుః ధృతశంఖచక్రః ॥"

అనునది ప్రసిద్ధ విషయమే కదా. సూర్యమండలమధ్యమందు పద్మమందు కేయూరములు, మకరకుండలములు, కిరీటము, హారములు, శంఖచక్రములు ధరించి బంగారువంటి కాంతిగలవాఁడై నారాయణుఁ డున్నాఁడు గదా! ఇట్టివానిని ధ్యానించుట శ్రేష్ఠము గదా! ఇట్లుండుట నిశ్చయమే కాని యామూర్తిని మనము చూడలేము. కావున నట్టిమూర్తిని ప్రతిమలందుఁ గన్నారఁజూచి చేతులారఁ బూజించుట శ్రేష్ఠతరము గదా. సూర్యునియందు బ్రతిమలందుఁ బ్రాకృతసంసర్గము కొంత గలదు. అట్టిది లేక కేవల మట్టిదే యగు మూర్తిని ధ్యానమార్గమున లోచూపుతోఁ జూచుట శ్రేష్ఠతమము గదా. సూర్యునియందుండు మూర్తి హృదయమునందుండు మూర్తియొక్కటేయని శ్రుతి చెప్పుచున్నది గదా! ఈ మార్గమందు బుద్ధిలేనివారికి నిలువ నెలవు లేదు. హృదయమందు భగవంతుఁడే రూపమున నున్నాఁడని విష్ణుపురాణము శ్రీభాగవతము చెప్పుచున్నదో చూడుఁడు.

**శ్లో॥ యచ్చ మూర్తం హరే రూపం, యాదృక్చింత్యం నరాధిప**
**తచ్ఛ్రూయతామపాధారా, ధారణా నోపపద్యతే ॥**

**ప్రసన్నవదనం చారు, పద్మపత్రోపమేక్షణమ్**
**సుకపోలం సువిస్తీర్ణ, లలాటఫలకోజ్జ్వలమ్ ॥**

**సమకర్ణాంతవిన్యస్త, చారుకుండలభూషణమ్**
**కంబుగ్రీవం సువిస్తీర్ణం, శ్రీవత్సాంకితవక్షసమ్ ॥**
**త్రిభంగివళిభిర్భుగ్న, నాభినా చోదరేణ చ ।**

అని ఈ ప్రకారము హృదయమందుండు భగవంతుఁడు వర్ణింపఁబడినాఁడు.

'ప్రతిమా స్వప్రబుద్ధీనా' మనునది నారదుని వాక్యము. నారదుఁడు భక్తుఁడు. పాంచరాత్రాగమప్రవర్తకుఁడు. వ్యాసవాల్మీకులకు భక్తిమార్గము నుపదేశించినవాఁడు. ఇట్టివాఁడు విగ్రహారాధనము నిషేధించియుండునా? పూర్వమందు విగ్రహారాధనముచేసిన మార్కండేయాదులందఱు బుద్ధిహీనులా? ఇఁక నొక్కమాట చెప్పి యీచర్చ విరమించెదను.

'ప్రతిమా స్వప్రబుద్ధీనా' మనుటకు విపరీతార్థము కల్పించిరి గదా. వారిమార్గ మనుసరించి 'దివి దేవో మనీషిణా' మ్మనుటకు 'అమనీషిణా'మ్మని యనఁగా బుద్ధిలేనివారు భగవంతు నాకాశమందు నర్చించెదరని యర్థముచెప్పిన వీరెట్లు కాదనఁగలరు? ముందున్న యీవాక్యమునకు నీయర్థ మంగీకరించునెడల దరువాత దానికిని నంగీకరింపవచ్చును. రెండును నపార్థములే. కావున నర్చావతారపూజ పూజ్యమేకాని త్యాజ్యముకాదు.

పరాశరసంహితయందు,

**శ్లో॥ పూజాకాలం పరిత్యజ్య స్వేచ్ఛాకాలే హరిం యజేత్ ।**
**స యాతి నరకం ఘోరం ప్రపన్నస్సన్ ద్విజోత్తమ ॥**

బ్రాహ్మణోత్తమా! ప్రపన్నుఁడై[4] పూజాకాలమును వదలి తన యిష్టమువచ్చిన సమయమున నెవఁడు విష్ణువును బూజించునో వాఁడు ఘోరనరకముల పాలగును. ప్రభువుల కాయాసమయముల నెఱిఁగి సేవకు లుపచారము చేయవలయును. వంటవాఁ డొకనాఁడు ఆఱుగంటలకే వంటచేసి, యొకనాఁడు మూఁడుగంటలకుఁ జేసి, యొకనాఁడు పండ్రెండుగంటలకుఁ జేసి భోజనానికి లేచి రమ్మనిన రాజేమనును?

**శ్లో॥ మధ్యాహ్నే వై విష్ణుపూజాం, నైవేద్యం శక్తిమాన్యతః**
**యః ప్రపన్నో న దద్యాచ్చ, స చండాలో భవే ద్ధ్రువమ్**
**విష్ణుద్రోహీ స ఏవ స్యాహీ, త్తం త్యజే త్సర్వకర్మసు ॥**

---

4. ప్రపన్నుడు : ప్రపత్తి చేసినవాడు, శరణాగతి చేసినవాడు.

శక్తిగల యే ప్రపన్నుఁడు మధ్యాహ్న కాలమున విష్ణుపూజచేసి నైవేద్య మర్పింపఁడో వాఁడు చండాలుఁడగును. వాఁడు విష్ణుద్రోహి గావున వాఁ డన్నికర్మములందుఁ ద్యాజ్యుఁడే. ప్రాతఃకాలము, సంగవము, మధ్యాహ్నము, అపరాహ్ణము, సాయంకాల మని దినమైదు భాగములు. అందు మూఁడవది మధ్యాహ్నము. ఇది యహస్సునుబట్టి కొంచెము భేదించుచుండును. సరాసరి 10-48 మొదలు 11-30 తప్పిన 11-45 లోఁగా నిది ముగించి భుజింపవలెను. సరిగా 12 గంటలకు భోజనము, చేయరాదు. 1-12 దాఁటిన నపరాహ్ణము వచ్చును. ఇది శక్తుని విషయము. రోగియైకాని, కలహాద్యుపద్రవములవలనఁ గాని, వృత్తిదోషమువలన గాని, సమయమునకు సరిగాఁ జేయలేనపుడు సమయముకొలది భోజనమునకు ముందుగ నర్చించి నైవేద్యము పెట్టవచ్చును. కేవల మశక్తుఁడయ్యేనేని పురోహితునిచేఁ గాని, కొడుకుచేఁ గాని, శిష్యునిచే గాని, తనతో సమానులగు మఱియెవ్వరిచేనైనఁ జేయింపవచ్చును. ఇట్లు చేయువాఁడు భార్య చచ్చినవాఁడుగను, బ్రహ్మచారిగను, సన్యాసిగను ఉండి యితరుల నిమిత్తమై కర్మము చేసెనేని వాఁడు చెడును. యజమానుని జెఱుచును. ఇరువురు భ్రష్టులే యగుదురు.

కొంచెము శక్తిగలవాఁడు కొంచెముగనే చేయవచ్చును. శక్తికి మించి చేయవలసినది లేదు. పురుషసూక్తముతో నభిషేకించి నైవేద్య మర్పింపవచ్చును. దానికి శక్తిలేనివాఁడు మూలమంత్రముతోనే చేయవచ్చును. ఒక్క యుపచారము మొదలు వెయ్యి యుపచారముల వఱకు వారి వారి శక్తి భక్తికొలఁది చేయవచ్చును అని పాంచరాత్ర రక్షయందుఁ గలదు. భార్య గూటమువలె బాగుండెనేని తనవేళకు సరిగా పప్పులు పులుసులు చారులు పచ్చడులు చేయలేదని భర్త కోపించును. ఆమె రోగముచే నీడిగిలఁబడిన నే వేళకో యొకవేళకు నొకయన్నము చేసివేసిన నుప్పుకారము వేసికొని మజ్జిగపోసికొని తినిపోదుమని కాచియుండు భర్తలు లేరా?

**పరాశరసంహితయందు**

**శ్లో॥ త్రికాల మేకకాలం వా మధ్యాహ్నే చ విశేషతః ।**
**ద్విజాతిర్యో యజేత్ బ్రహ్మన్ విష్ణుసాయుజ్యమాప్నుయాత్ ॥**

ముప్పూఁట గాని యిరుపూఁట గాని విశేషించి మధ్యాహ్నమందు నెవఁడు భగవంతు నారాధించునో వాఁడు విష్ణుసాయుజ్యమును బొందును.

పరాశరధర్మశాస్త్రము ఉత్తరఖండము 17వ యధ్యాయమున

**శ్లో॥ నిత్యమభ్యర్చయే ద్దేవం పురాణపురుషోత్తమమ్ ।**
**అప్సు వ్యోమ్ని తథార్చాయాం వహ్నౌ హృది తథా గురౌ ॥**

**త్రికాలమర్చయే ద్దేవం ప్రతిమాసు విశేషతః ।**
**స్నానకాలే జలే సమ్యక్పూజయే జ్జలశాయినమ్ ॥**

**సంధ్యాకాలే తథా వ్యోమ్ని పూజయే ద్రవిమండలే ।**
**ప్రతిమా మర్చయే ద్వేద్యా మగ్నౌ హోమ స్తథైవ చ ॥**

**ప్రాణాగ్నిహోత్రసమయే హృత్పద్మే పూజయే ద్ధరిమ్ ।**
**తథైవ విప్రముఖ్యేషు చాగతేషు గృహం ప్రతి ॥**

**తేష్వర్చయే ద్విశేషేణ మధుపర్కాది పూజనైః ।**
**ఏవమభ్యర్చయే ద్విద్వాన్ షట్సు దేవం హరిం సదా ॥**

పురాణపురుషుఁడగు విష్ణుదేవుని బ్రతిదినము జలము నందు, ఆకాశమునందు, ముఖ్యముగ విగ్రహములందు, నగ్నియందు, హృదయమందు, గురువునందు పూజింపవలయును.

అందుఁ బ్రతిమలయందు మూఁడు కాలముల యందు నర్చింపవలెను. స్నానముచేయునపుడు జలములందు జలశాయిని, సాయంకాలమందు నాకాశమున సూర్యమండలమందును, బ్రతిమలను వేదియందును,

నగ్నియందు హోమముగను, ప్రాణాగ్నిహోత్ర సమయమున (భోజనమునకు ముందుఁ బ్రాణాహుతులు వేసికొను సమయంబున) హృదయకమలమందును బూజింపవలయును. ఆ విధముగనే తన యింటికి నతిథులై యభ్యాగతులై వచ్చిన బ్రాహ్మణులందును బూజింపవలెను (అతిథిదేవో భవ యని కలదు గదా). వీరిని మధుపర్కముల చేతను బూజింపవలయును. జ్ఞానవంతుఁడీ యాఱింటియందును విష్ణువు నారాధింపవలయును. భగవదారాధనము చేయకుండిన బ్రత్యవాయము[5] చెప్పుటచే నిత్యకర్మయే. ఎట్లన –

**వ్యాసమహర్షి**

**శ్లో॥ యో మోహా దథవాలస్యా దకృత్వా విష్ణుపూజనమ్ ।**
**భుంక్తే స యాతి నరకాన్ సూకరేష్వభిజాయతే ॥**

అజ్ఞానముచేఁ గాని సోమరితనముచేఁ గాని విష్ణునారాధింపక భుజించువాఁడు నరకముల పాలై పందిగాఁ బుట్టును.

**విష్ణుధర్మోత్తరమందు,**

**శ్లో॥ మాతృవత్పరిరక్షంతం సృష్టిసంహారకారకమ్**
**యో నార్చయతి వై విష్ణుం సోఽక్షయం నరకం వ్రజేత్ ॥**

కన్నతల్లివలె రక్షించువానిని, సృష్టిసంహారకారకుని విష్ణువు నెవఁడు పూజింపఁడో వాఁడు క్షయింపని నరకముల పాలగును.

**స్మృతిసంగ్రహమునందు,**

**శ్లో॥ యద్గృహే నాస్తి తులసీ సాలగ్రామశిలార్చనా**
**స్మశానసదృశం విద్యా త్తద్గృహం శుభవర్జితమ్ ॥**

---

5. ప్రత్యవాయము : పాపము, దురదృష్టము.

ఏ యింటఁ దులసి, సాలగ్రామశిలార్చన లేదో యా యిల్లు శుభములేని స్మశానమువంటిది.

**శ్రీభాగవతమందు,**

**శ్లో॥ గృహం స్మశానం తవ బింబవర్జితం**
**కథావిహీనాశ్చ గిరి శ్శివారుతమ్**
**శ్వపుచ్ఛవద్దాస్య వినా కృతం వపు**
**ర్వదంతి హి త్వ య్యనివేదితం విషమ్ ॥**

స్వామీ! నీ బింబములేని యిల్లు స్మశానము. నీకథలు లేని మాటలు నక్కయీలలు. నీదాస్యము లేని దేహము కుక్కతోఁకవంటిది. నీకు నివేదింపనిది విషమని పెద్దలు చెప్పుదురు.

**'విష్ణుపూజలేని విబుధుండు విబుధుఁడే**
**పాదయుగముతోడి పశువుగాక,**

అని భాగవతమునఁ గలదు కదా!

**శ్లో॥ విష్ణ్వర్చారహితే గ్రామే విష్ణ్వర్చారహితే గృహే ।**
**న కుర్యా దన్నపానాది న తత్ర దివసం వసేత్ ॥**

విష్ణుమూర్తి యారాధింపఁబడని గ్రామమందు, విష్ణుమూర్తి యారాధింపఁబడని యింటియందు నన్నము తినరాదు. నీళ్లు త్రాగరాదు. ఆ చోట దినమైనను నుండరాదు.

**శ్లో॥ కేశవార్చా గృహే యస్య న తిష్ఠతి మహీపతే ।**
**తస్యాన్నం నైవ భోక్తవ్య మభక్ష్యేణ సమం హి తత్ ॥**

విష్ణుమూర్తిలేని యింటియందు రాజా! నిలువరాదు. ఆ గృహస్థుని యింటఁ బక్వముగాని, యపక్వముగాని తినరాదు. అది నిషిద్ధభక్ష్యముతో సమానము.

ఈ ప్రమాణవాక్యములవలన స్వామికి నివేదింపక యేదియుఁ దినవలదని సంజీవని చెప్పెడు మాటకుఁ గారణము తెలిసెను గదా. ఇఁక నీయారాధనము చేయుటకు నధికారు లెవ్వరని శాస్త్రములు చెప్పుచున్నవో చూతము.

**ప్రతిమాలక్షణపరిచ్ఛేదమందు**

**శ్లో॥ బ్రాహ్మణైః క్షత్రియై ర్వైశ్యైః శూద్రైః స్త్రీభి స్తథేతరైః ।**
**యథార్హమిజ్యస్సేవ్యశ్చ నిత్యం సర్వేశ్వరో హరిః ॥**

ప్రతిదినము సర్వేశ్వరుఁడగు హరి బ్రాహ్మణులచేతను, క్షత్రియులచేతను, వైశ్యులచేతను, శూద్రులచేతను, స్త్రీలచేతను ఆ ప్రకారమే తదితరులచేతను వారి వారి యోగ్యతకొలఁది విగ్రహములందుఁ బూజ్యుఁడు, సేవ్యుఁడు. యోగ్యతకొలఁది యనుటచే నంద ఱేకవిధముగనే చేయవలయునను నియమము లేదు.

**భీష్మపర్వమందు,**

**శ్లో॥ బ్రాహ్మణైః క్షత్రియై ర్వైశ్యైః శూద్రైశ్చ కృతలక్షణైః ।**
**అర్చనీయశ్చ సేవ్యశ్చ భక్తియుక్తై స్సదా హరిః ॥**

కృతలక్షణైః = కృతతాపాదిసంస్కారైః అని వ్యాఖ్య.

విష్ణువు భక్తియుక్తులైన బ్రాహ్మణులచేతను, క్షత్రియుల చేతను, వైశ్యులచేతను, శూద్రులచేతను, చకారమువలన స్త్రీలచేతను బ్రతిదినము నర్చనీయుఁడు, సేవ్యుఁడు. వీరు పంచ సంస్కారదీక్ష గైకొనినవారుగ నుండవలయును. ఊర్ధ్వపుండ్రము, నామము, మంత్రోపదేశము, తాపనము, భగవదారాధనములు పంచసంస్కారము లనఁబడును. 'కృతలక్షణై' యని చెప్పుటచే నీసంస్కారము లేనివారు విగ్రహములను దాఁకి యర్చింప యోగ్యులు కారని యేర్పడుచున్న యది ఈ కారణముచేతనే,

**శ్లో॥ "చక్రచిహ్నవిహీనేన స్థాపితే తత్ర విగ్రహే ।**
**న సాన్నిధ్యం హరిర్యాతి క్రియాకోటి శతైరపి ॥"**

యని వసిష్ఠుఁడు చెప్పెను.

చక్రచిహ్నములేనివాఁడు స్థాపించిన విగ్రహమునందు నూఱుకోట్లకర్మములు చేసినను హరిసాన్నిధ్యము లభింపదు.

**పరాశరసంహితయందు**

**శ్లో॥ చక్రలింగ ధరో విప్రః ప్రతిష్ఠాం కర్తు మర్హతి ।**
**తేన ప్రతిష్ఠిత స్తత్ర సన్నిధత్తే సదా హరిః ॥**

చక్రచిహ్నము ధరించిన బ్రాహ్మణుఁడే ప్రతిష్ఠచేయుట కర్హుఁడు. అతడు ప్రతిష్ఠించిన దానియందు హరిసన్నిధానము చేయును. వీఁడనన్యుఁడైన తన భక్తుడగుటయే కారణము.

**శ్లో॥ దేవతాంతరభక్తో వా సమదృష్టిరథాపి వా ।**
**నాస్తికో వేదహీనో వా న ప్రతిష్ఠాం సమాచరేత్ ॥**

ఇతరదేవతలకు భక్తుఁడగువాఁడుకాని, విష్ణువుతోడ తక్కిన దేవతలు సమానులనువారు కాని, నాస్తికులు గాని, వేదహీనులు గాని విగ్రహప్రతిష్ఠ చేయరాదు. మఱియొకచోట వీరు విగ్రహములు తాఁకిరేని మరల సంప్రోక్షణము చేయవలయునని చెప్పఁబడినది.

కావున నీ పంచ సంస్కారములు గలవారు వారివారి యింటియందు యథావిధి ప్రతిష్ఠితబింబముల నర్చింపవలయును. బ్రాహ్మణాదులేకాక స్త్రీలు శూద్రులు చేసినను వారికిని ఫలము చెప్పఁబడినది.

**శ్లో॥ వైశ్యో వా ధనకామస్తు శూద్రః పుణ్యఫలప్రియః ।**
**సర్వకామాస్త్రియో వాపి సర్వాన్ కామానవాప్నుయాత్ ॥**

ధనముగోరి వైశ్యులుచేసినను, పుణ్యముగోరి శూద్రులు చేసినను, అన్నికోరికలుగల స్త్రీలు చేసినను అన్నికోరికలు ఫలించును.

**స్త్రీలవిషయమున భరద్వాజసంహితయందు**

**శ్లో॥ అనుజ్ఞాతాః స్త్రియశ్చైవ మర్చయంతో జగద్గురుమ్ ।**
**యథార్హమపి శూద్రాద్యా స్సర్వే యాంతి పరాం గతిమ్ ॥**

భర్తల యనుజ్ఞదీసికొని తమ యోగ్యతకొలఁది స్త్రీలు జగద్గురువు శ్రీమన్నారాయణు నర్చించినను, శూద్రులైన వారర్చించినను అందఱు పరమపదమునకుఁ బోదురు.

**నారదీయమందు**

**శ్లో॥ అనుజ్ఞాతా తు యా భర్త్రా సైవ కుర్యాద్యథావిధి ।**
**వ్రతోపవాసనియమ దేవతారాధనాదికమ్ ॥**
**ఇతరా తు న కుర్వీత జీవమానే స్వభర్తరి**
**అజ్ఞానా దథవా లోభా ద్యది కుర్యా త్ప్రమాదతః**
**తత్సర్వం నిష్ఫలం తస్యా ఇతి వేదవిదో విదుః ॥**

భర్తచే ననుజ్ఞపొంది యావె యథావిధిగ వ్రతములు ఉపవాసనియమములు దేవతారాధనములోనైనవి చేయవచ్చును. భర్త జీవించియుండఁగా నతని యాజ్ఞలేనిస్త్రీ చేయరాదు. తెలియనితనముచేఁ గాని, దేవపూజ చేసిన శుభముగలుగునను నాశచే గాని, ప్రమాదమునఁ గాని చేసెనేని సర్వము వ్యర్థమని వేదవేత్త లెఱుఁగుదురు. వేదవేత్త లెఱుఁగుదురనుటచే నిది వేదసమ్మతమని తెలియబడుచున్నది.

**శ్లో॥ అనారాధ్య హృషీకేశం విధవా భోక్తు మిచ్ఛతి ।**
**సా వ్రజేన్నరకం ఘోరం కాలసూత్రమధోముఖీ ॥**

శ్రీమహావిష్ణువు నారాధింపక విధవ భోజనము చేయగోరెనేని యది తలక్రిందుగ౽ గాలసూత్రమను నరకమున౽బడును.

**జప స్తప స్తీర్థసేవా ప్రవ్రజ్యామంత్రసాధనమ్ ।**
**దేవతారాధనం చైవ స్త్రీ శూద్రపతనాని షట్ ॥**

జపము, తపము, తీర్థయాత్ర, సన్న్యాసము, మంత్రసాధనము దేవతారాధన మీయాఱును స్త్రీలను శూద్రులను బతితుల౽ జేయును అని ప్రమాణము కలదు గదా. ఎట్లు నీవు స్త్రీలకు శూద్రులకు దేవతారాధనము చేయు నధికారము గలదని చెప్పెదవందురేమో, వీరు వేదమంత్రములతో౽ జేయరాదు గాని తక్కినవిధముగ౽ దాంత్రికముగ౽ జేయవచ్చును. శక్తిగలదేని సంస్కృతమున నున్నను స్తోత్రపాఠములు గాని, శ్లోకములు గాని, వచనములు గాని యుచ్చరింపవచ్చును. అటుగాదేని వారివిషయమై చెప్పిన ప్రమాణములు వ్యర్థము నగుచున్నవి. స్త్రీలు శూద్రులు భగవదారాధనము చేయవచ్చునని ఋషులు ప్రొద్దుపోకయా చెప్పిరి. తాంత్రికముగ౽ జేయుటకు స్త్రీలకు శూద్రుల కధికారము గలదు.

**శ్లో॥ వైదికం బ్రాహ్మణానాం స్యాద్రాజ్ఞాం వైదికతాంత్రికమ్ ।**
**తాంత్రికం వైశ్యశూద్రాణాం సర్వేషాం తాంత్రికం తు వా ॥**

బ్రాహ్మణులకు వైదికము, రాజులకు వైదికతాంత్రికము, వైశ్యశూద్రులకు తాంత్రికము. అందఱకు౽ దాంత్రికము (ఇచ్చట వైశ్యులకు౽ దాంత్రికమని చెప్పినను వారు ద్విజులు గావున వైదికతాంత్రికము గలదు.) అనుటచే స్త్రీలకు శూద్రులకు౽ దాంత్రికమం దధికారము గలదు.

అటుగాదేని **విహగేంద్రసంహిత**యందు.

**శ్లో॥ అనిమిత్తం నిమిత్తం చ లోకే బింబం ద్విధా మతమ్**
**తత్ర ద్వారవతీక్షేత్రే సాలగ్రామే చ యా శిలా**
**అనిమిత్తం మహాబేరం సర్వవర్ణేషు యోగ్యకమ్ ॥**

**భారతమందు**

**శ్లో॥ బ్రాహ్మణః క్షత్రియో వైశ్యః స్త్రీ శూద్రశ్చ వరాననే ।**
**అనారాధ్య హృషీకేశం, నాప్నోతి పరమాం గతిమ్ ॥**

బ్రాహ్మణ క్షత్రియ వైశ్య స్త్రీలు శూద్రులు నారాయణు నారాధింపక పరమపదమునొందరు.

**'యథార్హమపి శూద్రాద్యాః'** యోగ్యతకొలఁది శూద్రాదులని పెక్కుగ్రంథములఁ గానవచ్చుచున్నది.

**"తస్మాదనవధికాతిశయ భక్తియుక్తానా, మాకార త్రయభక్తి, సంపన్నానా, మధిగతభగవల్లాంఛనానా, మాచార్య ప్రసాదలబ్ధ స్వాధికారాను రూపమంత్రనిష్ఠానా, మనుగుణాచారనిరతానా, మనుచితాచార విముఖానా, మఖిలవర్ణానామపి యథార్హం భగవదర్చాసమారాధనం కర్తవ్యం యథాశక్తి ప్రత్యహమితి సిద్ధ"** మ్మని సిద్ధాంతము చేయఁబడెను.

మీఁదఁ జెప్పిన కారణములచే నత్యంతభక్తిగలిగి యాకారత్రయ సంపత్తిగలిగి, చక్రపుండ్రాది భగవల్లాంఛనయుక్తులై యాచార్యునను గ్రహముచే లబ్ధులై తమ యధికారమునకుఁ దగినట్లు మంత్రనిష్ఠగలవారై తదనుగుణములగు నాచారములఁ బ్రీతిగలిగి యనుచితాచార విముఖులైన యన్నివర్ణముల వారు యోగ్యతకొలఁది భగవంతుని విగ్రహములఁ బ్రతిదినమారాధింపవలయునని సిద్ధాంతము.

**ఆకారత్రయసంపత్తియనఁగా**

1 **అనన్యార్హశేషత్వము** – నేను శ్రీమన్నారాయణునకుఁ దప్ప మఱియొకనికి దాసుఁడనుగాను – నన్ను దాసునిఁగ గ్రహింప యోగ్యతగలవాఁడు మఱియొకఁడు లేఁడు అను భావము.

2 **అనన్యశరణత్వము** – నేనితరుల నెవ్వరిని శరణమువేఁడను. శ్రీమన్నారాయణుఁడొక్కడే నాకు శరణము – ఇతరులతో నాకుఁబనిలేదు అను భావము.

3 **అనన్యభోగ్యత్వము** – అన్యులకు నేను భోగ్యమనుగాను. నన్ననుభవింపఁ దగినవాఁడు శ్రీమన్నారాయణుఁడొక్కఁడే. నా చేతఁ గైంకర్యములను జేయించుకొని వానిని స్వీకరించి సంతోషించి యనుగ్రహింపఁగలవాఁడు శ్రీమన్నారాయణుఁడొక్కఁడే, యితరులుగారు అను భావము. ఫలవంతమగునది యీ యనన్యత్వమే. భగవంతుఁడు శ్రీకృష్ణుఁడర్జునున కేమియుపదేశించెనో చూడుఁడు.

**శ్లో॥ మహాత్మానస్తు మాం పార్థ! దైవీం ప్రకృతి మాశ్రితాః**
**భజంత్యనన్యమనసో జ్ఞాత్వా భూతాది మవ్యయమ్ ॥ 9–13**

ఇందు ననన్యమనస్కులై భజించువారు మహాత్ములని, దైవప్రకృతికులని చెప్పఁబడిరి.

**శ్లో॥ అనన్యచేతా స్సతతం యో మాం స్మరతి నిత్యశః ।**
**తస్యాహం సులభః పార్థ! నిత్యయుక్తస్య యోగినః ॥ 8–14**

అనన్యమనస్కులయి తన్ను నిత్యము స్మరించువారు నిత్యయోగయుక్తులని తాను వారికి సులభుఁడనని చెప్పెను. అనన్య మనస్కులు గానివారు యోగయుక్తులు గారనియు భగవంతుఁడు వారికి దుర్లభుఁ డనియే కదా యర్థము.

**శ్లో॥ అపి చే త్సుదురాచారో భజతే మా మనన్యభాక్ ।**
**సాధురేవ స మంతవ్యః సమ్య గ్వ్యవసితో హి సః ॥ 9–30**

ఎటువంటి దురాచారుఁడైనను అనన్య హృదయముతోఁ దన్ను భజించువాఁడు సాధువని, వాని నిశ్చయమే శ్రేష్ఠమైనదని చెప్పెను గదా!

**శ్లో॥ పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ॥**

అనన్యభక్తిచేతనే పరమపురుషప్రాప్తి గలదని కదా చెప్పెను.

**శ్లో॥ భక్త్యా త్వనన్యయా శక్య అహ మేవం విధోఽర్జున ।**
**జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప ॥ 11-54**

అనన్యభక్తిచేతనే యీవిధముగా నన్నుఁ దెలిసికొనుటకు చూచుటకు ప్రవేశించుటకు సాధ్యమగునని కదా బోధించెను.

**శ్లో॥ యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః ।**
**అనన్యేనైవ యోగేన మాం ధ్యాయంత ఉపాసతే ॥**
**తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।**
**భవామి న చిరాత్పార్థ మయ్యావేశిత చేతసామ్ ॥ 12-6,7**

అనన్య యోగముచేఁ దన్ను ధ్యానించుచు నుపాసించు వారిని గదా మృత్యువువంటి సంసారమునుండి శీఘ్రకాలమునందే తరింపఁ జేసెదనని చెప్పెను.

**శ్లో॥ అనన్యాః చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।**
**తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం ॥ 9-22**

అనన్యులై తన్నుపాసించువారి యోగక్షేమములు గదా తాను వహించెదనని చెప్పెను.

**శ్లో॥ మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ ॥**

అనన్యయోగముతోడి యవ్యభిచారభక్తిగదా జ్ఞానసాధనమని భగవంతుఁడు చెప్పెను.

**శ్లో॥ యోగేనావ్యభిచారిణ్యా ధృతిః సా పార్థ సాత్త్వికీ ॥ 18-33**

అవ్యభిచారయోగమువలనఁ గలిగినది గదా సాత్త్వికధృతి.

**శ్లో॥ మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే ।**
**స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే ॥ 14-26**

అవ్యభిచారభక్తిచేఁగదా ప్రకృతిని జయించి ముక్తుఁడగునని చెప్పెను.

రామాయణమున సీతాదేవి విషయమున

"అనన్యభావాం, అనన్యా రాఘవేణ" యని యీప్రకారము అనన్యత్వము చెప్పఁబడెను గాని జారిణీ పాతివ్రత్యమువంటి భక్తి ఫలవంతమగునని యెందైనఁజెప్పఁబడెనా? ప్రపన్నులిట్టి యనన్యులు – వీరు

భగవంతునిఁ దప్ప వేఱు శరణము గాని

భగవంతునిఁ దప్ప వేఱుపాయము గాని

భగవంతునిఁ దప్ప వేఱు ఫలము గాని కోరరు – ఇదియే వీరి యనన్యత్వము.

**శ్రీభాగవతమున**

**విసృజ్య సర్వా నన్యాంశ్చ మామేవం విశ్వతోముఖమ్ ।**
**భజం త్యనన్యయా భక్త్యా తా న్మృత్యో తరతిపారయే ॥**

తక్కిన యందఱను, నన్నివిషయములను, బంధువులను వదలి విశ్వతోముఖుఁడైన నన్ను ననన్యభక్తిచే భజించువారు మృత్యువును దరింతురు.

ప్రపన్నులిట్టి యనన్యులు గావున నితరదేవతలఁ గొలువరు. ఇతర ఫలము నుపాయము నపేక్షింపరు. తక్కిన యందఱను భగవదంశములు గాను తక్కిన యుపాయములు కైంకర్యములు గాను దలఁతురు. ఈ యనన్యత్వమును మతిహీనులు అన్యదేవద్వేషమని భ్రమింతురు. ప్రపన్నులగు సర్వవర్ణములవారికిఁ బంచ సంస్కారములు గలవనియు వానిలో భగవదారాధన మొకటియనియు శాస్త్రములు చెప్పుచున్నవి గదా! అందొకటి

లోపించిన నవి పంచ సంస్కారములగునా? పంచ సంస్కారములు లేనివాఁడు ప్రపన్నుఁడగునా? కావుననెప్పుడు పంచ సంస్కారదీక్ష గలవాఁడయ్యెనో యప్పుడే వానికి భగవదారాధన యోగ్యత కలుగుచున్నది. పంచ సంస్కారదీక్షాతత్త్వముగాని, శాస్త్రజ్ఞానముగాని లేనివారెవరో యాక్షేపించిరని ప్రపన్నులైన స్త్రీ శూద్రాదులు సందేహింపక యథాశక్తి భగవదారాధనము చేయుచుందురు గాక. భగవంతు నారాధింపవలదు. పశువులవలెఁ జరింపుఁడని బోధించువా రెట్టి పుణ్యాత్ములో సమాశ్రయణము చేసికొని భగవదారాధనము చేయు సతీ మతల్లులారా! భక్తులారా! మిమ్మెవరైన మీకు భగవదారాధనమందు నధికారములేదని యాక్షేపించిరేని వారినిట్లు ప్రశ్నింపుఁడు.

**శ్లో॥ మాం హి పార్థ! వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః ।**
**స్త్రియో వైశ్యా స్తథా శూద్రా స్తేఽపి యాంతి పరాం గతిమ్ ॥**
**భ.గీ. 9-32**

పాపజాతులయినను, స్త్రీలైనను, వైశ్యులయినను, శూద్రులయినను నన్ను మిక్కిలి యాశ్రయించిరేని వారు పరమపదమునకుఁ బోదురు.

అని కృష్ణభగవానుఁడు చెప్పెను గదా. వ్యపాశ్రయమనఁగానేమి? ఊరక యాశ్రయమనక వి+అప+ఆశ్రయమని యేలచెప్పెను? ఆ యుపసర్గము లేమి బోధించుచున్నవి? సమాశ్రయణమనుటకు వ్యపాశ్రయమనుటకు నర్థభేదముగలదా? ఊరక యాశ్రయించుట శ్రేష్ఠమా? సమాశ్రయించుట శ్రేష్ఠమా?

ఆ యధ్యాయమునందే **"పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి"** పత్రము పుష్పము ఫలము జలము నెవఁడు నాకుఁ బ్రీతితో సమర్పించునో యనెనుగదా. వీని నెవరికెట్లు సమర్పింపవలెను? వీనిని జలములందో యగ్నియందో పాఱవేయవలయునా? అర్చావతారములకు సమర్పింపవలయునా? ఏది శ్రేష్ఠము?

**"యో యో యాం యాం తనుం భక్త్యా శ్రద్ధయార్చితు మిచ్ఛతి"** ఎవఁడెవఁడు నాయాకారమును నర్చించునోయని గదా. మేము చేయునది యది గాక మఱి యేది?

ఈ మూఁడుశ్లోకములు స్త్రీలు శూద్రాదులు భగవంతుని సమాశ్రయించి యాయనబింబమును నర్చించి శక్తికొలఁది ఫల జల పత్ర పుష్పాదులు నివేదింపవలయునని యేర్పడలేదా? ఇంతకుమించి మేము చేయరాని కార్యమేమి చేసితిమని ప్రశ్నింపుఁడు. తల్లులారా! అన్నలారా! మీవలన నొక లాభము గోరిగాని లోభముచేఁగాని మీయందలి పక్షపాతముచేఁగాని మీకు సంజీవని యిచ్చకములు చెప్పదు. లేనియధికారము కల్పింపదు. ఉన్నయధికారము తీసివేయదు. దానికట్టి స్వాతంత్ర్యము లేదు. పరమార్థబుద్ధితో శాస్త్రీయపద్ధతిని మీకు హితము, పథ్యమైనదానినే సంజీవని బోధించును గాని మిమ్మాప్రకారమే నడవుఁడని బాధింపదు. మీకిష్టముగలదేని మీయోగ్యతానుసారముగ భగవంతుని నిశ్చలముగ నారాధింపవలెను. ప్రపన్నుల కిది యనివార్యము. ప్రపన్నులు తప్పఁ దక్కినవారు భగవంతు నారాధింపరాదని గాదు. తాము మనుష్యుల మనుకొనువారందఱు భగవంతుని నారాధింపవలసినది విధి. ప్రపన్నులు స్వప్రతిష్ఠిత విగ్రహములఁ దాఁకి యర్చింపవచ్చును. తక్కినవారి కా యధికారములేదు. ప్రపన్ననకు దేవలకత్వము లేదు.

* * *

శ్రీరామచంద్రాయ నమః
శ్రీమతే రామానుజాయ నమః

# లఘు భగవదారాధనవిధానము

శ్రీ భగవంతు నారాధించుటకు ముందు, మోచేతులవఱకు హస్తములు, మోఁకాళ్ళవఱకుఁ బాదములు, కడుగుకొని "ప్రదక్షిణే ప్రణామే చ దేవతా గురుసన్నిధౌ, వస్త్రనిష్పీడనే స్నానే ఉపస్థానేఽభివాదనే । ధార్యం కట్యా ముత్తరీయం, పితృకార్యే సురాలయే" అనియుండుటచేఁ బ్రదక్షిణము చేయునపుడు, ప్రణామము చేయునపుడు, దేవతా గురువులకెదుట, గుడ్డపిండునపుడు, స్నానమునందు, ఉపస్థానమందు, అభివాదము (సాష్టాంగ నమస్కారము) నందు పితృకార్యములందు; దేవాలయములందు, నుత్తరీయమును నడుమునకుఁ జుట్టుకొనవలయునని యుండుటచే నుత్తరీయమును నడుమునకు జుట్టుకొని కుడి కాలుముందుగా దేవమందిరమునఁ బ్రవేశించుచు నీ శ్లోకములు పఠింపవలయును.

**శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥**
**యస్య ద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ ।**
**విఘ్నం నిఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥**

**శ్లో॥ శాంతాకారం, భుజగశయనం, పద్మనాభం, సురేశం,**
**విశ్వాకారం, గగన సదృశం, మేఘవర్ణం, శుభాంగమ్ ।**
**లక్ష్మీకాంతం కమలనయనం, యోగిహృద్ధ్యానగమ్యం**
**వందే విష్ణుం భవభయహరం, సర్వలోకైకనాథమ్ ॥**

**శ్లో॥ మేఘశ్యామం పీతకౌశేయవాసం**
**శ్రీవత్సాంకం కౌస్తుభోద్భాసితాంగమ్**

పుణ్యోపేతం పుండరీకాయతాక్షం
విష్ణుం వందే సర్వలోకైకనాథం ॥

శ్లో॥ నమోఽస్మదాచార్య పరంపరాభ్యో
నమో నమో భాగవతవ్రజాయ
నమో నమోఽనంతముఖావరేభ్యో
నమశ్శ్రియై శ్రీపతయే నమోఽస్తు ॥

శ్లో॥ ఏవం విన్యస్తదేహస్సన్; ధ్యాయేత్కృష్ణం హృదంబుజే
ఇందీవరదళశ్యామ మంభోరుహనిభేక్షణమ్
వేణుగానరతం దేవం బర్హిబర్హావతంసకమ్ ॥

దివ్యపీతాంబరధరం పూర్ణచంద్రనిభాననమ్ ।
వన్యై స్తమాలపుష్పైశ్చ శోభితం వనమాలయా ॥

నేత్రోత్పలైశ్చ గోపీనా మర్చితం సుందరాకృతిం
హారకేయూర మకుట కుండలోదరబంధనైః
విరాజమానం శ్రీవత్స కౌస్తుభోద్భాసితోరసమ్ ॥

గోపాంగనాపరివృతం మూలే కల్పతరో స్థితం
హేమపీఠే సువిమలే నవరత్నోపశోభితే
రుక్మిణీసత్యభామాభ్యాం పార్శ్వస్థాభ్యాం విరాజితమ్ ॥

గోపాంగనాసమూహైశ్చ వన్యసత్త్వైశ్చ తత్పరైః
సేవితం దేవతాబృందైః పుష్పవృష్టికరై ర్దివి
వేణునాద సమాకృష్ట చిత్తవృత్తిభి రర్చితమ్
దివ్యేన వేణునాదేన నయన్తం స్వవశం జగత్
ఏవం గోపాంగనానాథం ధ్యాత్వా హృదయపంకజే
సమాహితమనా భూత్వా జపేన్మంత్ర మనుత్తమమ్ ॥

అని మూఁడుమార్లు చేతులు తట్టుచు వ్యాహృతు లుచ్చరించుచుఁగాని చేతనీళ్ళుదీసికొని

**"అపసర్పంతు తే భూతా యే భూతా భువి సంస్థితాః**
**యే భూతా విఘ్నకర్తార స్తే గచ్ఛంత్వాజ్ఞయా హరే"**

యని చెప్పి ప్రోక్షింపవలెను.

ఇట్లు ప్రోక్షించి వాయుబీజముచేతను అస్త్రమంత్రము చేతను పూజామందిర ద్వారకవాటములు తెఱచి నమస్కరింపవలయును.

ఇట్లు తలుపులు తెఱచి ఘంట వాయించుచు

శ్లో॥ **కౌసల్యా సుప్రజా రామ పూర్వాసంధ్యా ప్రవర్తతే**
**ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికమ్ ॥**
**వీర సౌమ్య విబుధ్యస్వ కౌసల్యానందవర్ధన**
**జగద్ధి సర్వం స్వపితి త్వయి సుప్తే నరాధిప ॥**

శ్లో॥ **యామి న్యపైతి యదునాథ విముంచ నిద్రా**
**మున్మేష మృచ్ఛతి తవోన్మిషితేన విశ్వమ్**
**జాతస్స్వయం ఖలు జగద్ధితమేవ కర్తుం**
**ధర్మప్రవర్తనధియా ధరణీతలేఽస్మిన్ ॥**

శ్లో॥ **సుఖాయ సుప్రాతమిదం తవాస్తు**
**జగత్పతే జాగృహి నందసూనో**
**అంభోజమంతశ్శయ మంజు తారా**
**లోలంబ మున్మీలతి లోచనం తే ॥**

అని భగవంతుని ప్రబోధింపవలెను.

ఇట్లు ప్రబోధించి లఘుభూతశుద్ధి గావించుకొని (యిది రహస్యరత్నాకరమునఁ జెప్పఁబడినది.) దర్భాసనముగాని కొయ్యపీఁటగాని

భగవంతున కెదురుగాఁ గుడివైపుగ నభిమంత్రించి **"ఆసనమంత్రస్య పృథివ్యా మేరు పృష్ఠః ఋషిః సుతలం ఛందః శ్రీకూర్మో దేవతా"** యని వేసికొని **"ఆసనే వినియోగః"** అని చెప్పి

**"పృథ్వి త్వయా ధృతా లోకా దేవి త్వం విష్ణునా సహ ।**
**త్వం చ ధారయ మాం దేవి పవిత్రం కురు చాసనమ్ ॥"** అని పద్మాసనమో స్వస్తికాసనమో సిద్ధాసనమో వీనిలో నేదియో యొకటి వారివారికి సాధ్యమైనది వేసికొని కూర్చుండి **"అస్మద్గురుభ్యో నమః"** యని గురుపరంపరచే శరణాగతివాక్యములచే భగవంతుని శరణు చొచ్చవలయును. (ఇవి రహస్యరత్నాకరమందుఁ జెప్పఁబడినవి) గురుపరంపర యంతయుఁ జెప్ప నవకాశములేదేని

**శ్లో॥ అస్మద్దేశిక మస్మదీయ పరమాచార్యా నశేషాన్ గురూన్**
**శ్రీమల్లక్ష్మణయోగిపుంగవమహాపూర్ణౌ మునిం యామునమ్**
**రామం పద్మవిలోచనం మునివరం నాథం శఠద్వేషిణమ్**
**సేనేశం శ్రియ మిందిరాసహచరం నారాయణం సంశ్రయే.**

యని కాని **"అస్మద్దేశికతద్గురూనపి"** యను శ్లోకము గాని చెప్పవచ్చును. (ఇవి రహస్యరత్నాకరమందుఁ జెప్పఁబడినవి.) ఇట్లు చెప్పి ఘంట వాయించుచు

**శ్లో॥ "అహం మద్రక్షణభరో మద్రక్షణ ఫలం తథా**
**న మమ శ్రీపతేరేవే త్యాత్మానం నిక్షిపే ద్బుధః.**
**న్యస్యామ్యకించన శ్శ్రీమ న్ననుకూలోన్యవర్జితః**
**విశ్వాసప్రార్థనాపూర్వ మాత్మరక్షాభరం త్వయి**
**స్వామిన్ స్వశేషం స్వవశం స్వభరత్వేన నిర్భరమ్**
**స్వదత్త స్వధియా స్వార్థం స్వస్మిన్ న్యస్యసి మాం స్వయమ్**
**శ్రీమన్నభీష్టవరద త్వామస్మి శరణం గతః**

ఏత ద్దేహావసానే మాం త్వత్పాదం ప్రాపయ స్వయమ్
త్వచ్ఛేషత్వే స్థిరధియం త్వ త్ప్రాప్త్యైకప్రయోజనమ్
నిషిద్ధకామ్యరహితం కురు మాం నిత్యకింకరమ్
దేవీ భూషణ హేత్యాది జుష్టస్య భగవం స్తవ
నిత్యం నిరపరాధేషు కైంకర్యేషు నియంక్ష్వ మామ్
మాం మదీయం చ నిఖిలం చేతనాచేతనాత్మకమ్
స్వకైంకర్యోపకరణం వరద స్వీకురు స్వయమ్
త్వదేకరక్షస్య మమ త్వమేవ కరుణాకర
న ప్రవర్తయ పాపాని ప్రవృత్తాని నివర్తయ
అకృత్యానాం చ కరణం కృతాన్యాం వర్జనం చ మే
క్షమస్వ నిఖిలం దేవ ప్రణతార్తిహర ప్రభో
శ్రీమన్నియత పంచాంగం మద్రక్షణభరార్పణమ్
అచీకర స్స్వయం స్వస్మిన్ నతోఽ హ మిహ నిర్భరః
సంసారావర్తవేగ ప్రశమనశుభదృ గ్దేశిక ప్రేక్షితోఽ హం
సంత్యక్తోన్యైరుపాయై రనుచితచరితేష్వద్య శాంతాభిసంధిః
నిశ్శంక స్తత్త్వదృష్ట్యా నిరవధికదయం ప్రార్థ్య సంరక్షకం త్వాం
న్యస్య త్వత్పాదపద్మే వరద నిజభరన్నిర్భరో నిర్భయోఽస్మి'

దీనికి న్యాసదశకమని పేరు. ప్రపత్తిమార్గనిష్ఠుల కిది యత్యంతావశ్యకము. దీనియర్థమేమన. నేను – నన్ను రక్షించు భారము – నన్ను రక్షించు ఫలము నాది గాదు. శ్రియఃపతిదే యని జ్ఞానము గలవాఁడు ఆత్మనిక్షేపము చేయవలయును. శ్రీమంతుఁడా స్వామీ! అకించనుఁడను, నీకనుకూలుఁడను, ప్రతికూలుఁడనుగాను. నన్ను నీవు రక్షింతువను మహావిశ్వాసముతో నన్ను రక్షించు భారము నీదియని రక్షాభారమును నీయందుంచితిని. స్వామీ! నీకు శేషుఁడను. నీకు వశుఁడను. భారము నీయందుంచుటచే భారము దొలఁగించుకొనినవాఁడను – నీవై యిచ్చిన

నీ జ్ఞానముచే నీ నిమిత్తమై నన్ను నీవై నీయందు న్యాసము చేయించుకొనుచున్నావు. లక్ష్మీవల్లభా! యభీష్టవరదా! నిన్ను నేను శరణు చొచ్చితిని – ఈ దేహాంతమునందు నీవే నన్ను నీ పాదములకడఁ జేర్చుకొనుము. నీ దాస్యమందు స్థిరబుద్ధి గలవానిఁగాను, నీ ప్రాప్తియొకటే ప్రయోజనము గలవానిని గాను, శాస్త్రనిషిద్ధములైన కామ్యములఁ గోరనివానిఁగను, నీకు నిత్యకింకరుఁడను అగునట్లు చేయుము. ఎల్లప్పుడు నన్ను లక్ష్మీదేవితోను వైజయంతీవనమాలాది భూషణములతోను నందకాదియాయుధములతోడను గూడిన నీనిరపరాధకైంకర్యములందు నియోగింపుము. నన్ను – నాదియని నేనభిమానము వహించిన చేతనాచేతనాత్మకసర్వపదార్థములను నీ కైంకర్యమునకుఁ బ్రయోజనపడు వస్తువులుగా నీవే చేయుము. నీవొకఁడవే రక్షకుఁడవుగాఁగల నా పాపములను, దయాళూ! ప్రవర్తింపకుండఁ జేయుము. ప్రవర్తించిన వానినుండి నివర్తింపఁజేయుము. దేవా! ప్రణతార్తిహరప్రభూ! చేయరానివి చేయుటను, చేయవలసినదానిని విడుచుటను క్షమింపుము. శ్రీనాథా! అయిదంగములచే నియతమైన నా రక్షణ భరార్పణమును నీవే నీ యందుంచుకొనుము. నమస్కరించెదను. ఇఁక నిందు నన్ను రక్షించు భారమెవరు వహింతురను విచారము లేనివాఁడనైతిని. జననమరణ వేగమును శమింపఁజేయు శుభదృష్టిగల యాచార్యుని కటాక్షమునకుఁ బాత్రుఁడనై తక్కిన యన్నియుపాయములు వదలి యనుచితకార్యములు జేయుటయందుఁ బట్టుదల వదలి తత్త్వదృష్టిచే నిస్సందేహముగా నపారదయగల నిన్ను రక్షకునిఁ బ్రార్థించి నాభారమును నీపాదకమలములందుంచి భారము దొలఁగించుకొనినవాఁడను, భయము లేనివాఁడనునైతిని.

అని ధ్యానించి కూర్చుండవలయును.

ఇట్లు కూర్చుండి 28 మార్లు మూలమంత్రము స్మరించుచు ముమ్మాఱు ప్రాణాయామము గావించి

**'కృతం చ కరిష్యామి - భగవన్నిత్యేన భగవత్ప్రీత్యర్థేన మహావిభూతి చాతురాత్మ్య భగవద్వాసుదేవ పాదారవిందార్చనేన ఇజ్యయా భగవతః కర్మణా భగవంత మర్చయిష్యామి'** అని సంకల్పించి,

**"భగవతో బలేన, భగవతో వీర్యేణ, భగవత స్తేజసా భగవతః కర్మణా, భగవతః కర్మ కరిష్యామి, భగవతో వాసుదేవస్య"** యని బలమంత్రము స్మరించి

**"భగవానేవ స్వనియామ్య స్వరూపస్థితి ప్రవృత్తిస్వశేషతైక రసేనానేనాత్మనా స్వకీయోపకరణైః స్వకీయదేహేంద్రియాంతఃకరణైః స్వకీయకల్యాణతమ ద్రవ్యమయా నౌపచారిక సాంస్పర్శిక సాందృష్టికాభ్యవహారికాది సమస్తభోగానతిప్రభూతా, నతిప్రియతమా, నతిసమగ్రా, నత్యంతభక్తికృతా, నఖిలపరిజనపరిచ్ఛదాన్వితాయ స్వస్మై స్వప్రీతయే స్వయమేవ ప్రతిపాదయితుముపక్రమతే. స్వశేషభూతేన మయా, స్వీయై స్సర్వపరిచ్ఛదైః। విధాతుం ప్రీతమాత్మానం, దేవప్రక్రమతే స్వయం"** అని యనుసంధించి మానసస్నానము చేసి 108 మార్లుగాని 28 మార్లుగాని మూలమంత్రము జపించి మానసికారాధనము చేయవలయును.

**మానసికారాధనము**

28 మార్లు మూలమంత్రజపముతో ముమ్మాఱు ప్రాణాయామము గావించి మీఁదఁజెప్పినట్లు 'భగవానేవ' యనునది స్మరించి దానిలో 'నుపక్రమతే' బదులు 'కారయతే'యని చెప్పవలయును. ఇట్లు చెప్పి ముందువలెనే ధ్యానింపవలెను.

ఆవల నరఁటిమొగ్గవలెఁ దామరమొగ్గవలె నధోముఖముగనుండు హృదయకమలమును నూర్ధ్వముఖముగఁ ద్రిప్పి వికసించినట్లు

భావింపవలయును. అందు ముందుభాగమునఁ దెల్లని రేకులున్నట్లు భావింపవలెను. మఱియే వర్ణము మనస్సునకు రారాదు. ఆ తామరనడుమ

**శ్లో॥ "కూర్మాదీన్, దివ్యలోక స్తదను మణిమయం మంటపం తత్ర శేషం;**
**తస్మిన్ ధర్మాధిపీఠం తదుపరి కమలం చామరగ్రాహిణీశ్చ**
**విష్ణుం దేవీర్విభూషాయుధగణ మురగం పాదుకే । వైనతేయం**
**సేనేశం ద్వారపాలాన్ కుముదముఖగణాన్ విష్ణుభక్తాన్ ప్రపద్యే ॥"**

యను శ్లోకమునఁ జెప్పఁబడినటుల పీఠము కల్పింపవలయును. దీని వివరము గురువిధానమందు వ్రాయఁబడినది.

ఇట్లు పీఠముకల్పించి దానియందు సంజీవని ముఖపత్ర మందుండు మూర్తిని గాని మంత్రమూర్తి పటమునందుండు మూర్తినిగాని వారి వారి పతకములయందుండు మూర్తినిగాని యందు నాసీనులఁ జేయవలయును. ఆ మూర్తికిఁ గుడివైపునఁ దాను గూర్చున్నట్లు భావింపవలెను. ఇట్లుచేసి భూతశుద్ధి ప్రాణప్రతిష్ఠ చేసికొనవలయును. షోడశోపచారములు మానసికముగానే చేయవలయును.

ఇట్లు పూజగావించి

**సౌవర్ణస్థాలివర్యే మణిగణఖచితే గోఘృతాక్తాన్ సుపక్వాన్**
**భక్ష్యాన్ భోజ్యాంశ్చ లేహ్యాన్ పరమమపి హవిశ్చోష్యమన్నం నిధాయ।**
**నానాశాకైరుపేతం సుదధి మధు ఘృత క్షీర పానీయయుక్తం**
**తాంబూలం చాత్మయాగే ప్రతి దివస మహమ్మానసం కల్పయామి ॥**

మణులచేఁ జెక్కఁబడిన బంగారుపాత్రమందు ఆవు నెయ్యితోఁ బక్వముకాఁబడిన భక్ష్యభోజ్యచోష్యలేహ్యపానీయములను నానావిధములైన కూరలు తేనె, నెయ్యి, పాలు మంచినీళ్ళతోఁగూడిన యన్నమునుంచి భుజింపఁజేసి యావల హస్తప్రక్షాళన పాదప్రక్షాళ నాచమనీయము గావింపఁ

జేసి తాంబూలము సమర్పించి నమస్కరింపవలెను. ఈ మానసికా రాధనమునకే యాత్మయాగమనిపేరు. ఇది భూతశుద్ధిచేసియే చేయవలెను. కమలముమొదలు తాంబూలాంతమువఱకు మూర్తి ప్రత్యక్షముగ నంతశ్చక్షువునకుఁ గానవచ్చుచుండవలెను. ఏమాత్రము మనస్సు చలించినను నేదియుఁ గానరాక పోవును. ఇదివఱకు ధ్యానక్రమము నేర్చుకొనిన సమాజసభ్యులు దానిని సాధించియుండిరేని యీ ధారణ కష్టకార్యము గాదు. యోగులుచేయు ధ్యానమిదియే. దీనికి పైమెట్టు సమాధి.

ఈ మూర్తి యెంతెంత విశదముగఁ గానవచ్చునో యెంతెంత దీర్ఘకాలము నిరంతరముగఁ గానవచ్చునో యంతంత యానంద మతిశయించును. ఎంతకాలమయినది యెట్లు పోయినది తెలియదు. ఇంతయేల? ఈ లోకమే మనస్సునకు రాదు. ఇది యనుభవముచేఁ దెలియవలసిన విషయము. కృషిచేతను భగవదనుగ్రహముచేతను సుసాధ్యము. కావున యథాశక్తి భక్తితోఁ జేయవలయును. దీనికిఁ బ్రాణాయామప్రత్యాహారములు మిగులఁ దోడుపడఁగలవు. అవి లేనివా రభ్యాసముచే సాధింపవలెను. ఇట్లు మానసికారాధనముఁ గావించి

**శ్లో॥ భగవన్ పుండరీకాక్ష హృద్యాగం తు మయా కృతం,**
**ఆత్మసాత్కురు దేవేశ బాహ్యే త్వాం సమ్యగర్చయే ।**
**విభో సకలలోకేశ ప్రణతార్తిహరాచ్యుత,**
**త్వాం భక్త్యా పూజయామ్యద్య భోగైరర్ఘ్యాదిభిః క్రమాత్ ॥**

అని విన్నవించి -

**"శ్రీ భగవదనుజ్ఞయా, భగవత్కైంకర్యార్థం, స్వామినః ఆచార్య శ్రీహస్తేన అర్ఘ్యం పరికల్పయామి - పాద్యం పరికల్పయామి - ఆచమనం పరికల్పయామి - ఆచార్య శ్రీహస్తేన సాలగ్రామం పాత్రే నిక్షిప్య"** అని సాలగ్రామమును పూజావిగ్రహమును పాత్రయందుంచవలెను. ఇవి లేని

వారు వారివారి పతకముల నుంచవలెను. **'స్వామినః ఆచార్యహస్తేన స్నానం పరికల్పయామి'** అని తరువాతఁ బంచ సూక్తములతో స్నానము చేయింపవలెను. ఈ సూక్తములతో స్త్రీ శూద్రులు అభిషేకింపరాదు. వారు మూలమంత్రముతో నభిషేకింపవలయును. ఇఁకమీఁద ఇట్లు కుండలీకరణ మందుండునవి స్త్రీలకు శూద్రులకు నిషిద్ధములు.

**పురుషసూక్తమ్**

(హరిః ఓమ్॥ సహస్రశీర్షా పురుషః, సహస్రాక్ష స్సహస్రపాత్
స భూమిం విశ్వతో వృత్వా, అత్యతిష్ఠద్దశాంగులమ్ ॥ 1

పురుష ఏవేదగ్ం, సర్వం యద్భూతం యచ్చ భవ్యమ్
ఉతామృతత్వస్యేశానః, యదన్నేనాతిరోహతి ॥ 2

ఏతావానస్య మహిమా, అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః*
పాదో౽స్య విశ్వా భూతాని, త్రిపాదస్యామృతం దివి ॥ 3

త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః, పాదో౽స్యేహా౽౽భవాత్పునః
తతో విష్వఙ్ వ్యక్రామత్, సాశనానశనే అభి ॥ 4

తస్మాద్విరాడజాయత, విరాజో అధి పూరుషః*
స జాతో అత్యరిచ్యత, పశ్చాద్భూమిమథో పురః ॥ 5

యత్పురుషేణ హవిషా, దేవా యజ్ఞమతన్వత
వసంతో అస్యాసీదాజ్యమ్, గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః ॥ 6

సప్తాస్యాసన్ పరిధయః, త్రిస్సప్త సమిధః కృతాః
దేవా యద్యజ్ఞం తన్వానాః అబధ్నన్పురుషం పశుమ్ ॥ 7

---

* ఇచ్చట పూరుషః అనియే చెప్పవలయును. పురుషః అనరాదు. తక్కినచోటుల పురుషః అనవలయును.

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్, పురుషం జాతమగ్రతః
తేన దేవా అయజంత, సాధ్యా ఋషయశ్చ యే ॥ 8

తస్మాద్యజ్ఞాత్సర్వహుతః, సంభృతం పృషదాజ్యమ్
పశూగ్‌స్తాగ్ శ్చక్రే వాయవ్యాన్, ఆరణ్యాన్ గ్రామ్యాశ్చ యే 9

తస్మాద్యజ్ఞాత్సర్వహుతః, ఋచస్సామాని జజ్ఞిరే,
ఛందాగ్‌ంసి జజ్ఞిరే తస్మాత్, యజుస్తస్మాదజాయత ॥ 10

తస్మాదశ్వా అజాయంత, యే కే చోభయాదతః
గావో హ జజ్ఞిరే తస్మాత్, తస్మాజ్జాతా అజావయః ॥ 11

యత్పురుషం వ్యదధుః, కతిధా వ్యకల్పయన్
ముఖం కిమస్య కౌ బాహూ, కావూరూ పాదావుచ్యేతే ॥ 12

బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్, బాహూ రాజన్యః కృతః
ఊరూ తదస్య యద్వైశ్యః, పద్భ్యాగ్‌ం శూద్రో అజాయత 13

చంద్రమా మనసో జాతః, చక్షో స్సూర్యో అజాయత
ముఖాదింద్రశ్చాగ్నిశ్చ, ప్రాణాద్వాయురజాయత ॥ 14

నాభ్యాసీదంతరిక్షమ్, శీర్ష్ణో ద్యౌ స్సమవర్తత
పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్, తథా లోకాగ్‌ం అకల్పయన్ ॥ 15

వేదాహమేతం పురుషం మహాంతమ్, ఆదిత్యవర్ణం తమసస్తు పారే,
సర్వాణి రూపాణి విచిత్య ధీరః, నామాని కృత్వాఽభివదన్ యదాస్తే॥ 16

ధాతా పురస్తాద్యముదాజహార, శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః
తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పంథా అయనాయ విద్యతే 17

యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః, తాని ధర్మాణి ప్రథమాన్యాసన్
తే హ నాకం మహిమాన స్సచం తే, యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః 18

అద్భ్య స్సంభూతః పృథివ్యై రసాచ్చ
విశ్వకర్మణ స్సమవర్తతాధి
తస్య త్వష్టా విదధద్రూపమేతి
తత్పురుషస్య విశ్వమాజానమగ్రే ॥
వేదాహమేతం పురుషం మహాంతమ్
ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్
తమేవం విద్వానమృత ఇహ భవతి
నాన్యః పంథా విద్యతేఽయనాయ ॥
ప్రజాపతిశ్చరతి గర్భే అంతః
అజాయమానో బహుధా విజాయతే
తస్య ధీరాః పరిజానంతి యోనిమ్
మరీచీనాం పదమిచ్ఛంతి వేధసః,
యో దేవేభ్య ఆతపతి
యో దేవానాం పురోహితః
పూర్వో యో దేవేభ్యో జాతః
నమో రుచాయ బ్రాహ్మయే
రుచం బ్రాహ్మం జనయంతః
దేవా అగ్రే తదబ్రువన్
యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్,
తస్య దేవా అసన్వశే ॥

హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ అహోరాత్రే పార్శ్వే నక్షత్రాణి రూపమ్ । అశ్వినౌ వ్యాత్తమ్ । ఇష్టం మనిషాణ । అముం మనిషాణ । సర్వం మనిషాణ॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥ హరిః ఓమ్ ॥

## నారాయణసూక్తమ్

హరిః ఓమ్ ॥ సహస్ర శీర్షం దేవం, విశ్వాక్షం విశ్వశంభువం
విశ్వం నారాయణం దేవ, మక్షరం పరమప్రభుమ్
విశ్వతః పరమం నిత్యం, విశ్వం నారాయణగ్ం హరిం
విశ్వమేవేదం పురుష, స్తద్విశ్వ ముపజీవతి
పతిం విశ్వ స్యాత్మేశ్వరగ్ం, శాశ్వతగ్ం శివమచ్యుతం
నారాయణం మహాజ్ఞేయం, విశ్వాత్మానం పరాయణం
నారాయణ పరంబ్రహ్మ, తత్త్వం నారాయణః పరః ।
నారాయణ పరో జ్యోతి, రాత్మా నారాయణః పరః
నారాయణః పరో ధ్యాతా, ధ్యానం నారాయణః పరః ॥
యచ్చ కించి జ్జగత్సర్వం, దృశ్యతే శ్రూయతేఽపి వా
అంతర్బహిశ్చ తత్సర్వం, వ్యాప్య నారాయణః స్థితః
అనంతమవ్యయం కవిగ్ం, సముద్రేంఽతం విశ్వశంభువం
పద్మకోశ ప్రతీకాశగ్ం, హృదయం చాప్యధోముఖం
అధో నిష్ట్యా వితస్త్యాంతే, నాభ్యాముపరితిష్ఠతి ॥
జ్వాలమాలాకులం భాతీ, విశ్వస్యాయతనం మహత్
సంతతగ్ం శిలాభిస్తు, లంబత్యాకోశసన్నిభమ్
తస్యాం తే సుషిరగ్ం సూక్ష్మం, తస్మిన్ సర్వం ప్రతిష్ఠితమ్
తస్య మధ్యే మహా నగ్ని, ర్విశ్వార్చిర్విశ్వతోముఖః
సోఽగ్రభుగ్విభజన్ తిష్ఠ, న్నాహారమజరః కవిః
తిర్యగూర్ధ్వమధశ్శాయీ, రశ్మయస్తస్య సంతతా
సంతాపయతి స్వం దేహ మాపాద తల మస్తకమ్*
తస్య మధ్యే వహ్ని శిఖా, అణీయోర్ధ్వా వ్యవస్థితః,

---

* ఆపాదతలమస్తకమ్ అను నదియే సాధుపాఠము.

నీలతోయదమధ్యస్థా, విద్యుల్లేఖేవ భాస్వరా
నీవారశూకవత్తన్వీ, పీతాభా స్వత్తణూపమా
తస్యా శ్శిఖాయా మధ్యే, పరమాత్మా వ్యవస్థితః.
స బ్రహ్మా స శివ స్సేంద్ర, స్సోక్షరః పరమ స్స్వరాట్*
ఋతగ్ం సత్యం పరంబ్రహ్మ, పురుషం కృష్ణ పింగళమ్
ఊర్ధ్వరేతం విరూపాక్షం, విశ్వరూపాయ వై నమః
ఓం నమో నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి
తన్నో విష్ణుః ప్రచోదయాత్ ॥
విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచం యః పార్థివాని
విమమే రజాగ్ంసి యో అస్కభాయ దుత్తరగ్ం
సదస్థం విచక్రమాణ స్త్రేధో రుగాయో విష్ణో
రరాట మసి విష్ణోః పృష్ఠ మసి విష్ణో శ్నప్త్రేస్థో
విష్ణో స్స్యూరసి విష్ణో ర్ధ్రువ మసి వైష్ణవ మసి విష్ణవే త్వా.

1. తదస్య ప్రియ మభి పాథో అస్యాం । నరో యత్ర దేవ యవో మదంతి।
ఉరుక్రమస్య స హి బంధు రిత్థా । విష్ణో పదే పరమే మధ్వ ఉత్యః ॥

2. ప్రత ద్విష్ణు స్తవతే వీర్యాయ । మృగో న భీమః కుచరో గిరిష్ఠాః ।
యస్యోరుషు త్రిషు విక్రమణేషు అధి క్షియంతి భువనాని విశ్వా।

3. పరో మాత్రయా తనువా వృధాన । న తే మహిత్వ మన్వ శ్నువంతి ।
ఉభే తే విద్మ రజసీ పృథివ్యా విష్ణో దేవ త్వం పరమస్య విత్సే ॥

4. విచక్రమే పృథివీ మేష ఏతాం క్షేత్రాయ విష్ణు ర్మనుషే దిశ స్యన్ ।
ధృవాసో అస్య కీర యోజనాసః । ఉరుక్షితిగ్ం సుజనిమా చకార ।
త్రిర్దేవః పృథివీ మేష ఏతాం । విచక్రమే శతర్చసం మహిత్వా । ప్రవిష్ణు
రస్తు తపస స్తవీయాన్ । తేషగ్గ్ం హ్యస్య స్థవిరస్య నామ ॥

---

* స్స శివస్సహరి స్సేంద్ర యను నది యపపాఠము. ఛందోభంగము.

5. అతో దేవా అవంతునో యతో విష్ణు ర్విచక్రమే పృథివ్యా స్సప్తధామభిః॥

6. ఇదం విష్ణు ర్విచక్రమే త్రేథా నిదథే పదం, సమూఢ మస్య పాగ్ం సురే॥

7. త్రీణి పదాని చక్రమే । విష్ణు ర్గోపా అదాభ్యః । తతో కర్మాణి ధారయన్। విష్ణోః కర్మాణి పశ్యత । యతో వ్రతాని పస్పశే । ఇంద్రస్య యుజ్య స్సఖా ॥ తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి । సూరయః దివీవ చక్షురా తతం ॥ త ద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ం సస్సమింధతే॥ విష్ణో ర్య త్పరమం పదం ॥ హరిః ఓమ్

వీనికి సప్త వైష్ణవమంత్రము లని పేరు.

**శ్రీసూక్తమ్**

హరిః ఓమ్ ॥ హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజామ్ ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషానహమ్ ॥

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రబోధినీమ్ ।
శ్రియం దేవీముపహ్వయే శ్రీర్మా దేవీజుషతామ్ ॥

కాంసోస్మి తాం హిరణ్యప్రాకారామార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయంతీమ్।
పద్మే స్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥

చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియం లోకే దేవజుష్టా ముదారామ్।
తాం పద్మినీమీం శరణమహం ప్రపద్యేఽ లక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే।

ఆదిత్యవర్ణే తపసోఽ ధిజాతో వనస్పతిస్తవ వృక్షోఽ థ బిల్వః ।
తస్య ఫలాని తపసానుదంతు మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః॥

ఉపైతు మాం దేవసఖః, కీర్తిశ్చ మణినా సహ ।
ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రేఽస్మిన్, కీర్తిమృద్ధిం దదాతు మే ॥

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠా మలక్ష్మీర్నాశయామ్యహమ్ ।
అభూతిమసమృద్ధిం చ, సర్వాం నిర్ణుద మే గృహాత్ ॥

గంధద్వారాం దురాధర్షాం, నిత్యపుష్టాం కరీషిణీమ్ ।
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ।
శ్రీర్మే భజతు । అలక్ష్మీర్మే నశ్యతు
మనసః కామమాకూతిం వాచ స్సత్యమశీమహి,
పశూనాగ్ం రూపమన్నస్య, మయి శ్రీశ్శ్రయతాం యశః ॥

కర్దమేన ప్రజా భూతా మయి సంభవ కర్దమ ।
శ్రియం వాసయ మే కులే మాతరం పద్మమాలినీమ్ ॥

ఆపస్సృజంతు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే ।
ని చ దేవీం మాతరం శ్రియం వాసయ మే కులే ॥

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పింగళాం పద్మమాలినీమ్ ।
చంద్రాం హిరణ్మయీాం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥

ఆర్ద్రాం యః కరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీం ।
సూర్యాం హిరణ్మయీాం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీం ।
యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యోఽశ్వా, న్విందేయం పురుషానహమ్.

ఓం మహాదేవ్యై చ విద్మహే విష్ణుపత్న్యై చ ధీమహి తం నో లక్ష్మీః ప్రచోదయాత్ ॥ హరిః ఓమ్ ॥

పద్మప్రియే పద్మిని పద్మహస్తే
పద్మాలయే పద్మదళాయితాక్షి
విశ్వప్రియే విష్ణు మనోనుకూలే
త్వ త్పాదపద్మం మయి సన్నిధత్స్వ ॥

**భూసూక్తమ్**

హరిః ఓమ్ ॥ భూమిర్భూమ్నా ద్యౌర్వరిణాఽంతరిక్షం మహిత్వా । ఉపస్థే తే దేవ్యదితేఽగ్నిమన్నాద మన్నాద్యాయాఽధదే । ఆయం గౌః పృశ్నిరక్రమీ దసన న్మాతరం పునః । పితరం చ ప్రయన్త్సువః । త్రిగ్ం శద్ధామ విరాజతి । వాక్పతంగాయ శిశ్రియే । ప్రత్యస్య వహద్యుభిః । అస్య ప్రాణాదపానత్యంతశ్చరతి రోచనా । వ్యఖ్య న్మహిష స్సువః । యత్త్వా కృద్ధః పరోవప । మన్యునా యదవర్త్యా । సుకల్పమగ్నే తత్తవ । పునస్త్వో ద్దీపయామసి । యత్తే మన్యుపరోప్తస్య పృథివీమను దధ్వసే । ఆదిత్యా విశ్వే తద్దేవా వసవశ్చ సమాభరన్ ॥

మేదినీ దేవీ వసుంధరా స్యా ద్వసుధా దేవీ వాసవీ । బ్రహ్మవర్చసః పితృణాగ్ం శ్రోత్రం చక్షు ర్మనః । దేవీ హిరణ్యగర్భిణీ దేవీ ప్రసూవరీ । సదనే సత్యాయసే సీద । సముద్రవతీ సావిత్రీ హనో దేవీ మహ్యంగీ । మహీ ధరణీ మహో వ్యథిష్ఠా శృంగే శృంగే యజ్ఞే యజ్ఞే విభీషిణీ । ఇంద్రపత్నీ వ్యాపినీ సుర సరిదిహ వాయుమతీ జలశయనీ శ్రియం । ధారా జా సత్యం ధోపరిమేదినీ । శ్వోపరిధత్తం పరిగాయ । విష్ణుపత్నీం మహీం దేవీం మాధవీం మాధవప్రియాం । లక్ష్మీం ప్రియసఖీం దేవీం నమామ్యచ్యుతవల్లభాం ॥

ఓం ధనుర్ధరాయ విద్మహే సర్వసిద్ధ్యై చ ధీమహి, తం నో ధరా ప్రచోదయాత్ ॥

మహీం దేవీం విష్ణుపత్నీం మజూర్యాం ప్రతీచీ మేనాగ్ం హవిషా యజామః । త్రేధా విష్ణు రురుగాయో విచక్రమే । మహీం దివం పృథివీ

మంతరిక్షం తత్రోణైతి శ్రవ ఇచ్ఛమానా । పుణ్యగ్గ్ం శ్లోకం యజమానాయ కృణ్వతీ ॥ హరిః ఓమ్ ॥

**నీళాసూక్తమ్**

హరిః ఓమ్ ॥ నీళాం దేవీగ్ం శరణ మహం ప్రపద్యే ॥ సుతరసి తరసే నమః । గృణాహి ఘృతవతీ సవితరాధిపత్యైః పయస్వతీ రంతిరాశానో అస్తు । ధ్రువా దిశాం విష్ణుపత్న్యఘోరాஉ స్యేశానా సహసో యామనోతా। బృహస్పతి ర్మాతరిశ్వోత వాయు స్సంధువానా వాతా అభినో గృణంతు । విష్టంభో దివో దరుణః పృథివ్యా అస్యేశానా జగతో విష్ణుపత్నీ। ఓం మహాదేవ్యై చ విద్మహే విష్ణుపత్న్యై చ ధీమహి । తం నో నీళా ప్రచోదయాత్॥ హరిః ఓమ్.

ఈ పంచ సూక్తములచే నభిషేకింప విరామము లేనపుడు పురుషసూక్తముతో నభిషేకింపవలయును.

ఇట్లభిషేకము కాఁగానే దానికని ప్రత్యేకముగా నుంచఁబడిన వస్త్రముతోఁ దడి తుడిచి వేఱుపాత్రమందుంచి దానికి **విష్ణోర్ణుకం వీర్యాణి** యను మంత్రముతో నూర్ధ్వపుండ్రము లుంచవలయును. ఇట్లుంచి **'స్వామినః ఆచార్యహస్తేన ఊర్ధ్వపుండ్రాణి సమర్పయామి'** అనవలయును.

**ఆవల గంధద్వారాం దురాధర్షాం** అను మంత్రము చెప్పుచు **'స్వామినః ఆచార్యహస్తేన చందనం సమర్పయామి'** యనవలయును.

స్త్రీలు శూద్రులీ మంత్రములు చెప్పక **'స్వామినః ఆచార్యహస్తేన ఊర్ధ్వపుండ్రాణి సమర్పయామి, గంధం సమర్పయామి'** యనవలయును.

ఆవల **"అచ్యుతాయ నమః । అనంతాయ నమః । అచ్యుతానంత గోవిందాయ నమః । కేశవాయ నమః । నారాయణాయ నమః । మాధవాయ నమః । గోవిందాయ నమః । విష్ణవే నమః । మధుసూదనాయ నమః ।**

**త్రివిక్రమాయ నమః । వామనాయ నమః । శ్రీధరాయ నమః । హృషీకేశాయ నమః । పద్మనాభాయ నమః । దామోదరాయ నమః । ద్వాదశనామభిః తీర్థం సమర్పయామి"** అని యుద్ధరిణతో నీళ్లు తీసికొని స్వామికిఁ జూపించి పాత్రములో నుంచవలయును. **'స్వామినః ఆచార్యహస్తేన ఆచమనీయం సమర్పయామి'** యనవలెను.

**యజ్ఞోపవీతము**

**యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్। ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥**

**స్వామినః ఆచార్యహస్తేన యజ్ఞోపవీతం సమర్పయామి.**

**వస్త్రము**

**అభివస్త్రా సుపథనా న్యరుషాపి ధేనో సుపథాః పూజమానా ।**
**అధిచంద్రా భర్తమేనో హిరణ్యాభ్యస్వాన్ దధినో దేవ సోమ॥**

స్వామినః ఆచార్యహస్తేన వస్త్రం సమర్పయామి.

**అర్ఘ్యము**

**చరణం పవిత్రం వితతం పురాణం । యేన పూత స్తరతి దుష్కృతాని। తేన పవిత్రేణ శుద్ధేన పూతా । అతి పాప్మాన మరాతిం తరేమ ॥**

**స్వామినః ఆచార్యహస్తేన అర్ఘ్యం సమర్పయామి.**

**పాద్యము**

**లోకస్య ద్వారమర్చిమ త్పవిత్రం । జ్యోతిష్మద్భ్రాజమానం మహస్వత్। అమృతస్య ధారా బహుధా దోహమానం చరణం నో లోకే సుధితాం దధాతు.**

**స్వామినః ఆచార్యహస్తేన పాద్యం సమర్పయామి.**

ధూపము

శ్లో॥ వనస్పతిభవై ర్దివ్యై ర్గంధాఢ్యై స్సుమనోహరైః,
కపిలాఘృతసంయుక్తం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్.

స్వామినః ఆచార్యహస్తేన ధూపం సమర్పయామి.

దీపము

శ్లో॥ సాజ్యం ద్వివర్తిసంయుక్తం వహ్నినా యోజితం మయా ।
గృహాణ మంగళం దీపం త్రైలోక్యతిమిరాపహ ॥
భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే ।
పాహి మాం నరకాద్ఘోరాత్ దివ్యజ్యోతి ర్నమోస్తు తే ॥

స్వామినః ఆచార్యహస్తేన దీపం దర్శయామి.

స్త్రీలు శూద్రులు మంత్రములు చెప్పక

'స్వామినః ఆచార్యహస్తేన యజ్ఞోపవీతం సమర్పయామి. స్వామినః ఆచార్యహస్తేన వస్త్రం సమర్పయామి. స్వామినః ఆచార్యహస్తేన అర్ఘ్యం సమర్పయామి. స్వామినః ఆచార్యహస్తేన పాద్యం సమర్పయామి. స్వామినః ఆచార్యహస్తేన ధూపం సమర్పయామి. స్వామినః ఆచార్యహస్తేన దీపం సమర్పయామి' అనవలయును. ఆవల

(హరిః ఓమ్ ॥ అగ్నిమీళే పురోహితం । యజ్ఞస్య దేవ మృత్విజమ్। హోతారం రత్నధాతమమ్ ॥ హరిః ఓమ్.

హరిః ఓమ్ ॥ ఇషే త్వో ర్జేత్వా । వాయవస్థో పాయవస్థ దేవో వ స్సవితా ప్రార్పయతు । శ్రేష్ఠతమాయ కర్మణే ॥ హరిః ఓమ్ ॥

హరిః ఓమ్ ॥ అగ్న ఆయాహి వీతయే గృణానో హవ్యదాతయే నిహోతా సత్సి బర్హిషి ॥ హరిః ఓమ్ ॥

హరిః ఓమ్ ॥ శన్నో దేవీ రభీష్టయ ఆపో భవంతు పీతయే శంయో రభిస్రవంతు నః ॥ హరిః ఓమ్ ॥

ఓ మి త్యగ్రే వ్యాహరేత్ నమ ఇతి పశ్చాత్ నారాయణే త్యుపరిష్టాత్। ఓ మి త్యేకాక్షరం, నమ ఇతి ద్వే అక్షరే, నారాయణేతి పంచాక్షరాణి ఏతద్వై నారాయణస్యాష్టాక్షరం పదం యోహ వై నారాయణస్యాష్టాక్షరం పద మధ్యేతి అనపబ్రవం సర్వమాయు రేతి । విందతే ప్రాజాపత్యం రాయ స్పోషం గౌపత్యమ్ । తతోఽమృతత్వ మశ్నుతే. తతోఽమృతత్వ మశ్నుత ఇతి య ఏవం వేద. ఇత్యుపనిషత్. హరిః ఓమ్.)

అథాత స్సామయాచారికాన్ ధర్మాన్ వ్యాఖ్యాస్యామః । ధర్మజ్ఞ సమయః ప్రమాణం । వేదాశ్చ చత్వారో వర్ణాః బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాః । తేషాం పూర్వః పూర్వో జన్మత శ్శ్రేయాన్.

శ్లో॥ ఇచ్ఛా మోహి మహాబాహుం రఘువీరం మహాబలమ్,
గజేన మహతా యాంతం రామం ఛత్రావృతాననమ్ ॥

తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ,
పుండరీకవిశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ ॥

ఫలమూలాశనౌ దాంతౌ తాపసౌ ధర్మచారిణౌ,
పుత్రౌ దశరథ స్యాస్తాం భ్రాతరౌ రామలక్ష్మణౌ ॥

తం దృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహం,
బభూవ దృష్ట్వా వైదేహీ భర్తారం పరిషస్వజే ॥

తాసా మావిరభూ చ్ఛౌరిః స్మయమాన ముఖాంబుజః
పీతాంబరధర స్స్రగ్వీ సాక్షాన్మన్మథమన్మథః ॥

నమామి సర్వలోకానాం జననీ మబ్ధిసంభవామ్,
శ్రియ మున్నిద్రపద్మాక్షీం విష్ణువక్షస్థలే స్థితామ్ ॥

వైకుంఠే తు పరే లోకే శ్రియా సార్థం జగత్పతిః,
ఆస్తే విష్ణు రచింత్యాత్మా భక్తై ర్భాగవతై స్సహ ॥

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః,
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

శ్లో॥ కదా పున శ్శంఖ రథాంగ కల్పక
ధ్వజారవిందాంకుశవజ్రలాంఛనమ్,
త్రివిక్రమ త్వచ్చరణాంబుజద్వయం
మదీయ మూర్ధాన మలంకరిష్యతి ॥

శ్లో॥ ఉపవీతిన మూర్ధ్వపుండ్రవంతం
త్రిజగ త్పుణ్యఫలం త్రిదండహస్తం,
శరణాగత సార్థవాహ మీడే
శిఖయా శేఖరిణం పతిం యతీనామ్ ॥

శ్లో॥ భాద్రపద మాసగత విష్ణు విమల ఋక్షే
వేంకట మహీధ్రపతి తీర్థ దిన భూతే
ప్రాదుర్భవ జ్జగతి దైత్య రిపు ఘంటా
హంత కవి తార్కిక మృగేంద్ర గురుమూర్త్యా॥

అని మంత్రపుష్పము సమర్పించవలెను.

ఇట్లు సమర్పించినమీఁద వ్యూహచతుష్టయనామములతోను కేశవాది నామములతోను దశావతారవ్యూహనామములతోను శ్రీకృష్ణాష్టోత్తర శతనామములతోను, శ్రీ రామాష్టోత్తరశతనామములతోను, విష్ణుసహస్రనామములతోను విరామముకొలఁది తులసితోను, బూలతోను బూజింపవలయును. ఇవి యేవన –

## వ్యూహనామములు

1. వాసుదేవాయ నమః
2. సంకర్షణాయ నమః
3. ప్రద్యుమ్నాయ నమః
4. అనిరుద్ధాయ నమః

## ద్వాదశవ్యూహనామములు

1. కేశవాయ నమః
2. నారాయణాయ నమః
3. మాధవాయ నమః
4. గోవిందాయ నమః
5. విష్ణవే నమః
6. మధుసూదనాయ నమః
7. త్రివిక్రమాయ నమః
8. వామనామ నమః
9. శ్రీధరాయ నమః
10. హృషీకేశాయ నమః
11. పద్మనాభాయ నమః
12. దామోదరాయ నమః

## దశావతారవ్యూహనామములు

1. మత్స్యాయ నమః
2. కూర్మాయ నమః
3. వరాహాయ నమః
4. నారసింహాయ నమః
5. వామనాయ నమః
6. పరశురామాయ నమః
7. శ్రీరామాయ నమః
8. బలరామాయ నమః
9. శ్రీకృష్ణాయ నమః
10. కల్కినే నమః

## శ్రీ కృష్ణాష్టోత్తర శతనామావళి

ఓం శ్రీకృష్ణాయ నమః
కమలానాథాయ నమః
వాసుదేవాయ నమః
సనాతనాయ నమః
వసుదేవాత్మజాయ నమః
పుణ్యాయ నమః
లీలామానుషవిగ్రహాయ నమః
శ్రీవత్సకౌస్తుభధరాయ నమః
యశోదావత్సలాయ నమః
హరయే నమః 10
చతుర్భుజాత్తచక్రాసిగదాశంఖా
ద్యాయుధాయ నమః

దేవకీనందనాయ నమః
శ్రీశాయ నమః
నందగోపప్రియాత్మజాయ నమః
యమునావేగసంహారిణే నమః
బలభద్రప్రియానుజాయ నమః
పూతనాజీవితహరాయ నమః
శకటాసురభంజనాయ నమః
నందవ్రజజనానందినే నమః
సచ్చిదానందవిగ్రహాయ నమః 20
నవనీతవిలిప్తాంగాయ నమః
నవనీతనటాయ నమః
అనఘాయ నమః
నవనీతనవాహారిణే నమః
ముచుకుందప్రసాదకాయ నమః
షోడశస్త్రీసహస్రేశాయ నమః
త్రిభంగినే నమః
మధురాకృతయే నమః
శుకవాగమృతాబ్ధీందవే నమః
గోవిందాయ నమః 30
యోగినాంపతయే నమః
వత్సవాటచరాయ నమః
అనంతాయ నమః
ధేనుకాసురభంజనాయ నమః
తృణీకృతతృణావర్తాయ నమః
యమలార్జునభంజనాయ నమః
ఉత్తాలతాలభేత్రే నమః
గోపగోపీశ్వరాయ నమః
యోగినే నమః
కోటిసూర్యసమప్రభాయ నమః 40
ఇళాపతయే నమః
పరంజ్యోతిషే నమః
యాదవేంద్రాయ నమః
యదూద్వహాయ నమః
వనమాలినే నమః
పీతవాసినే నమః
పారిజాతాపహారకాయ నమః
గోవర్ధనాచలోద్ధర్త్రే నమః
గోపాలాయ నమః
సర్వపాలకాయ నమః 50
అజాయ నమః
నిరంజనాయ నమః
కామజనకాయ నమః
కంజలోచనాయ నమః
మధుఘ్నే నమః
మధురానాథాయ నమః
ద్వారకానాయకాయ నమః
బలినే నమః
బృందావనాంతసంచారిణే నమః
తులసీదామభూషణాయ నమః 60
శమంతకమణిహర్త్రే నమః

నరనారాయణాత్మకాయ నమః
కుబ్జాకృష్ణాంబరధరాయ నమః
మాయినే నమః
పరమపూరుషాయ నమః
ముష్టికాసురచాణూరమల్లయుద్ధ
విశారదాయ నమః
సంసారవైరిణే నమః
కంసారయే నమః
మురారయే నమః
నరకాంతకాయ నమః 70
అనాదిబ్రహ్మచారిణే నమః
కృష్ణావ్యసనకర్షకాయ నమః
శిశుపాలశిరచ్ఛేత్రే నమః
దుర్యోధనకులాంతకాయ నమః
విదురాక్రూరవరదాయ నమః
విశ్వరూపప్రదర్శకాయ నమః
సత్యవాచే నమః
సత్యసంకల్పాయ నమః
సత్యభామారతాయ నమః
జయినే నమః 80
సుభద్రాపూర్వజాయ నమః
జిష్ణవే నమః
భీష్మముక్తిప్రదాయకాయ నమః
జగద్గురవే నమః
జగన్నాథాయ నమః

వేణునాదవిశారదాయ నమః
వృషభాసురవిధ్వంసినే నమః
బాణాసురకరాంతకాయ నమః
యుధిష్ఠిరప్రతిష్ఠాత్రే నమః
బర్హిబర్హావతంసకాయ నమః 90
పార్థసారథయే నమః
అవ్యక్తాయ నమః
గీతామృతమహోదధ్యే నమః
కాళీయఫణిమాణిక్యరంజిత
శ్రీపదాంబుజాయ నమః
దామోదరాయ నమః
యజ్ఞభోక్త్రే నమః
దానవేంద్రవినాశకాయ నమః
నారాయణాయ నమః
పరబ్రహ్మణే నమః
పన్నగాశనవాహనాయ నమః 100
జలక్రీడాసమాసక్తగోపికా
వస్త్రాపహారకాయ నమః
పుణ్యశ్లోకాయ నమః
తీర్థపాదాయ నమః
వేదవేద్యాయ నమః
దయానిధయే నమః
సర్వతీర్థాత్మకాయ నమః
సర్వగ్రహరూపిణే నమః
పరాత్పరాయ నమః

## శ్రీ రామాష్టోత్తర శతనామావళి

ఓం శ్రీరామాయ నమః
రామభద్రాయ నమః
రామచంద్రాయ నమః
శాశ్వతాయ నమః
రాజీవలోచనాయ నమః
శ్రీమతే నమః
రాజేంద్రాయ నమః
రఘుపుంగవాయ నమః
జానకీవల్లభాయ నమః
జైత్రాయ నమః 10
జితామిత్రాయ నమః
జనార్దనాయ నమః
విశ్వామిత్రప్రియాయ నమః
దాంతాయ నమః
శరణత్రాణతత్పరాయ నమః
వాలిప్రమథనాయ నమః
వాగ్మినే నమః
సత్యవాచే నమః
సత్యవిక్రమాయ నమః
సత్యవ్రతాయ నమః 20
వ్రతధరాయ నమః
సదాహనుమదాశ్రితాయ నమః
కౌసలేయాయ నమః
ఖరధ్వంసినే నమః
విరాధవధపండితాయ నమః
విభీషణపరిత్రాత్రే నమః
హరకోదండఖండనాయ నమః
సప్తతాలప్రభేత్త్రే నమః
దశగ్రీవశిరోహరాయ నమః
జామదగ్న్యమహాదర్పదళనాయ నమః30
తాటకాన్తకాయ నమః
వేదాన్తసారాయ నమః
వేదాత్మనే నమః
భవరోగస్య భేషజాయ నమః
దూషణత్రిశిరోహన్త్రే నమః
త్రిమూర్తయే నమః
త్రిగుణాత్మకాయ నమః
త్రివిక్రమాయ నమః
త్రిలోకాత్మనే నమః
పుణ్యచారిత్రకీర్తనాయ నమః 40
త్రిలోకరక్షకాయ నమః
ధన్వినే నమః
దండకారణ్యకర్తనాయ నమః
అహల్యాశాపశమనాయ నమః
పితృభక్తాయ నమః
వరప్రదాయ నమః
జితేంద్రియాయ నమః
జితక్రోధాయ నమః

జితామిత్రాయ నమః
జగద్గురవే నమః 50
ఋక్షవానరసంఘాతినే నమః
చిత్రకూటసమాశ్రయాయ నమః
జయన్తత్రాణవరదాయ నమః
సుమిత్రాపుత్రసేవితాయ నమః
సర్వదేవాధిదేవాయ నమః
మృతవానరజీవనాయ నమః
మాయామారీచహన్త్రే నమః
మహాదేవాయ నమః
మహాభుజాయ నమః
సర్వదేవస్తుతాయ నమః 60
సౌమ్యాయ నమః
బ్రహ్మణ్యాయ నమః
మునిసంస్తుతాయ నమః
మహాయోగినే నమః
మహోదారాయ నమః
సుగ్రీవేప్సితరాజ్యదాయ నమః
సర్వపుణ్యాధికఫలాయ నమః
స్మృతసర్వాఘనాశనాయ నమః
ఆదిపురుషాయ నమః
పరమపురుషాయ నమః 70
మహాపురుషాయ నమః
పుణ్యోదయాయ నమః
దయాసారాయ నమః
పురాణపురుషోత్తమాయ నమః
స్మితవక్త్రాయ నమః
మితభాషిణే నమః
పూర్వభాషిణే నమః
రాఘవాయ నమః
అనన్తగుణగంభీరాయ నమః
ధీరోదాత్తగుణోత్తమాయ నమః 80
మాయామానుషచారిత్రాయ నమః
మహాదేవాదిపూజితాయ నమః
సేతుకృతే నమః
జితవారాశయే నమః
సర్వతీర్థమయాయ నమః
హరయే నమః
శ్యామాంగాయ నమః
సుందరాయ నమః
శూరాయ నమః
పీతవాససే నమః 90
ధనుర్ధరాయ నమః
సర్వయజ్ఞాధిపాయ నమః
యజ్వినే నమః
జరామరణవర్జితాయ నమః
విభీషణప్రతిష్ఠాత్రే నమః
సర్వావగుణవర్జితాయ నమః
పరమాత్మనే నమః
పరస్మై బ్రహ్మణే నమః

సచ్చిదానందవిగ్రహాయ నమః
పరస్మై జ్యోతిషే నమః 100
పరస్మై ధామ్నే నమః
పరాకాశాయ నమః
పరాత్పరాయ నమః
పరేశాయ నమః
పారగాయ నమః
పారాయ నమః
సర్వదేవాత్మకాయ నమః
పరస్మై నమః 108

## శ్రీలక్ష్మ్యష్టోత్తర శతనామావళి

ఓం ప్రకృత్యై నమః
వికృత్యై నమః
విద్యాయై నమః
సర్వభూతహితప్రదాయై నమః
శ్రద్ధాయై నమః
విభూత్యై నమః
సురభ్యై నమః
పరమాత్మికాయై నమః
వాచే నమః
పద్మాలయాయై నమః 10
పద్మాయై నమః
శుచయే నమః
స్వాహాయై నమః
స్వధాయై నమః
సుధాయై నమః
ధన్యాయై నమః
హిరణ్మయై నమః
లక్ష్మ్యై నమః
నిత్యపుష్టాయై నమః
విభావర్యై నమః 20
అదిత్యై నమః
దిత్యై నమః
దీప్తాయై నమః
వసుధాయై నమః
వసుధారిణ్యై నమః
కమలాయై నమః
కాంతాయై నమః
కామాక్ష్యై నమః
క్రోధసంభవాయై నమః
అనుగ్రహప్రదాయై నమః 30
బుద్ధ్యై నమః
అనఘాయై నమః
హరివల్లభాయై నమః
అశోకాయై నమః
అమృతాయై నమః
దీప్తాయై నమః

లోకశోకవినాశిన్యై నమః
ధర్మనిలయాయై నమః
కరుణాయై నమః
లోకమాత్రే నమః 40
పద్మప్రియాయై నమః
పద్మహస్తాయై నమః
పద్మాక్ష్యై నమః
పద్మసుందర్యై నమః
పద్మోద్భవాయై నమః
పద్మముఖ్యై నమః
పద్మనాభప్రియాయై నమః
రమాయై నమః
పద్మమాలాధరాయై నమః
దేవ్యై నమః 50
పద్మిన్యై నమః
పద్మగంధిన్యై నమః
పుణ్యగంధాయై నమః
సుప్రసన్నాయై నమః
ప్రసాదాభిముఖ్యై నమః
ప్రభాయై నమః
చంద్రవదనాయై నమః
చంద్రాయై నమః
చంద్రసహోదర్యై నమః
చతుర్భుజాయై నమః 60
చంద్రరూపాయై నమః

ఇందిరాయై నమః
ఇందుశీతలాయై నమః
ఆహ్లోదజనన్యై నమః
పుష్ట్యై నమః
శివాయై నమః
శివకర్యై నమః
సత్యై నమః
విమలాయై నమః
విశ్వజనన్యై నమః 70
తుష్ట్యై నమః
దారిద్ర్యనాశిన్యై నమః
ప్రీతిపుష్కరిణ్యై నమః
శాంతాయై నమః
శుక్లమాల్యాంబరాయై నమః
శ్రియై నమః
భాస్కర్యై నమః
బిల్వనిలయాయై నమః
వరారోహాయై నమః
యశస్విన్యై నమః 80
వసుంధరాయై నమః
ఉదారాంగాయై నమః
హరిణ్యై నమః
హేమమాలిన్యై నమః
ధనధాన్యకర్యై నమః
సిద్ధయే నమః

| | |
|---|---|
| స్త్రైణసౌమ్యాయై నమః | విష్ణుపత్న్యై నమః |
| శుభప్రదాయై నమః | ప్రసన్నాక్ష్యై నమః |
| నృపవేశ్మగతానందాయై నమః | నారాయణసమాశ్రితాయై నమః 100 |
| వరలక్ష్మ్యై నమః 90 | దారిద్ర్యధ్వంసిన్యై నమః |
| వసుప్రదాయై నమః | దేవ్యై నమః |
| హిరణ్యప్రాకారాయై నమః | సర్వోపద్రవవారిణ్యై నమః |
| సముద్రతనయాయై నమః | నవదుర్గాయై నమః |
| జయాయై నమః | ఓం మహాకాళ్యై నమః |
| మంగళాయై నమః | బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః |
| దేవ్యై నమః | త్రికాలజ్ఞానసంపన్నాయై నమః |
| విషువక్షస్థ్సలస్థితాయై నమః | భువనేశ్వర్యై నమః 108 |

తులసీపుష్పాదులచేఁ జేయు నారాధనమునకంటెను శ్రేష్ఠమైనదని మఱియొక విధమైన యారాధనమును శాస్త్రములు చెప్పుచున్నవి. వానితో నారాధించినను ఆరాధింపకయున్నను వీనిచేఁ బ్రతిదినము నారాధింపవలయును. అది యేదన –

**శ్లో॥ రాగాదపేతహృదయం, వాగదుష్టానృతాదినా,**
**హింసాదిరహితః కాయః కేశవారాధనం త్రయమ్ ॥**

అనురాగ మాత్సర్యములు లేని హృదయము, అసత్యమాడని వాక్కు, హింసాదులు లేని దేహము – ఈ మూఁడును కేశవారాధన మనఁబడును.

1. జలమున కంటె శ్రేష్ఠమైన తీర్థమేదనిన –

**శ్లో॥ సత్యం తీర్థం క్షమా తీర్థం తీర్థ మింద్రియనిగ్రహః,**
**సర్వభూతదయా తీర్థం సర్వత్రార్జవ మేవ చ ॥**

**దానం తీర్థం దమ స్తీర్థం సంతోష స్తీర్థ ముచ్యతే,**
**బ్రహ్మచర్యం పరం తీర్థం తీర్థం చ ప్రియవాదితా ॥**

**జ్ఞానం తీర్థం, ధృతి స్తీర్థం పుణ్యం తీర్థ ముదాహృతం,**
**తీర్థానామపి తత్తీర్థం విశుద్ధి ర్మానసం పరమ్ ॥**

సత్యము – క్షమ – ఇంద్రియనిగ్రహము – సర్వభూతదయ – ఆర్జవము[6] – దానము – దమము[7] – సంతోషము – బ్రహ్మచర్యము – ప్రియవాదిత్వము – జ్ఞానము – ధృతి – పుణ్యము ఇవన్నియుఁ బుణ్యతీర్థములే. ఈ తీర్థములలోఁ బరమతీర్థము నిర్మలమనస్సు.

2. అట్టి హృదయముతో, నట్టివాక్కుతో, నట్టి దేహముతో నర్పింపవలసిన పుష్పాదులేవనఁగా –

**శ్లో॥ అహింసా ప్రథమం పుష్పం పుష్ప మింద్రియనిగ్రహః**
**సర్వభూతదయా పుష్పం క్షమా పుష్పం విశేషతః ॥**

**జ్ఞానం పుష్పం తపః పుష్పం ధ్యానం పుష్పం తు సప్తమం,**
**సత్య మష్టవిధం పుష్పం విష్ణోః ప్రీతికరం భవేత్ ॥**

1 అహింస, 2 ఇంద్రినిగ్రహము, 3 సర్వభూతదయ, 4 క్షమ, 5 జ్ఞానము, 6 తపస్సు, 7 ధ్యానము, 8 సత్యము. ఈ యెనిమిది పుష్పములు విష్ణువునకు మిగులఁ బ్రీతిని గలిగించును.

**3. ఆద్యం తు వైష్ణవం ప్రోక్తం, శంఖచక్రాంకనం హరేః,**
**ధారణం చోర్ధ్వపుంద్రాణాం, తన్మంత్రాణాం పరిగ్రహః.**

**అర్చనం చ జపం ధ్యానం త న్నామస్మరణం తథా,**
**కీర్తనం శ్రవణం చైవ వందనం పాదసేవనమ్ ॥**

**తత్పాదోదకసేవా చ తన్నివేదితభోజనం,**
**తదన్యానామసేవా చ ద్వాదశీవ్రతనిష్ఠితా ॥**

---

6. ఆర్జవము : ఋజుభావము 7. దమము : ఇంద్రియనిగ్రహము

**తులసీరోపణం విష్ణోః దేవదేవస్య శార్ఙ్గిణః**
**భక్తి ష్షోడశధా ప్రోక్తా భవబంధవిముక్తయే ॥**

విష్ణువునందుఁ బ్రీతి – శంఖము చక్రము భుజములందు ధరించుట– ఊర్ధ్వపుండ్రధారణము – మంత్రత్రయపరిగ్రహణము – అర్చనము – జపము – ధ్యానము – నామస్మరణము – కీర్తనము – శ్రవణము – వందనము – పాదసేవనము – పాదతీర్థసేవనము – నివేదితాన్నము – అన్యులసేవ మానుట – ద్వాదశీవ్రతనిష్ఠ – తులసిచెట్లు వేసి పెంచి వాని దళములను స్వామికి సమర్పించుట – యీ పదునాఱు విధములు గల భక్తి ముక్తినిచ్చును. ఒకటిలో స్నానముచేసి రెంటిచేఁ బూజించి మూఁడవ మార్గమున నుండువాఁడు ముక్తికై చేయవలసిన యితర కార్యము లేదు.

మీఁద వివరించిన ప్రకారము పుష్పాదుల నర్చించి **'స్వామినః శ్రీ ఆచార్యహస్తేన శ్రీతులసీదళమిశ్రిత చందన పుష్పం సమర్పయామి – సకలోపచారాన్ సమర్పయామి'** అని చెప్పి మూలమంత్రము జపించి భోజ్యాసనమలంకరించి యందాసీనుఁ గావించి పాద్యము ఆచమనీయము నిచ్చి వంటచేసిన పదార్థములెల్ల స్వామికి ఎదుట ఉంచి తేనె, నెయ్యి, పెరుఁగు, పాలు, బెల్లము పాత్రములందుంచి (దీనికే మధుపర్క మని పేరు) మంచి నీళ్లుంచి ప్రోక్షించి ఘంట వాయించుచు,

**పాయసాన్నం గుడాన్నం చ ముద్గాన్నం శుద్ధమోదనమ్ ।**
**దధిక్షీరాజ్యసంపన్నం నానాశాకఫలాన్వితమ్ ॥**

**అపూపాన్ వివిధాన్ స్వాదూన్ శాలిపిష్టోపపాయసం ।**
**పృథుకం గుడసంమిశ్రం సజీరక మరీచకమ్ ॥**

**కదలీపనసామ్రాణి సుపక్వాని ఫలాని చ ।**
**కందమూలవ్యంజనాని సూపమిశ్రమధూని చ ॥**

అన్నం చతుర్విధం జ్ఞేయం క్షీరాన్నం ఘృతశర్కరం ।
ఏవం పాత్రగతం దివ్యం పరమాన్నం పదార్థకమ్ ॥

పంచధా షడ్రసోపేతం గృహాణ మధుసూదన ।
మయా సమర్పితం జ్ఞేయం శక్త్యా భక్త్యా శ్రియా సహ ॥

కౌసల్యయార్పితం గేహే కాననే లక్ష్మణార్పితమ్ ।
పంపాయాం శబరీదత్తం భరద్వాజార్పితం జపేత్ ॥

ఇత్యాదు లనుసంధానముచేసి భగవంతునకు సమర్పించి నడుమ నడుమ **'మధ్యే మధ్యే పానీయం సమర్పయామి - ఉత్తరాపోశనం సమర్పయామి'** అనవలయును. ఆవల

శ్లో॥ పూగీఫలై స్సకర్పూరైః నాగవల్లీదళై ర్యుతమ్ ।
ఏలాచూర్ణసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥

**స్వామినః ఆచార్యహస్తేన తాంబూలం సమర్పయామి** అనవలయును-

**మంగళాశాసనము**

కర్పూరము వెలిఁగించి నీరాజన మిచ్చుచు,

శ్లో॥ లక్ష్మీచరణలాక్షాంక సాక్షాత్ శ్రీవత్సవక్షసే ।
క్షేమంకరాయ సర్వేషాం శ్రీరంగేశాయ మంగళమ్ ॥

శ్రియః కాంతాయ కల్యాణనిధయే నిధయేఽర్థినాం ।
శ్రీ వేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥

అస్తు శ్రీహస్తకస్తూరీ వాసనాలసితోరసే ।
హస్తిశ్రీగిరినాథాయ దేవరాజాయ మంగళమ్ ॥

కమలాకుచకస్తూరీ కర్దమాంకితవక్షసే ।
యాదవాద్రినివాసాయ సంపత్పుత్రాయ మంగళమ్ ॥

నీలాచలనివాసాయ నిత్యాయ పరమాత్మనే ।
సుభద్రాప్రాణనాథాయ శ్రీజగన్నాథాయ మంగళమ్ ॥

శ్రీనగర్యాం మహాపుణ్యాం తామ్రపర్ణోత్తరే తటే ।
తింత్రిణీమూలధామ్నే చ శఠగోపాయ మంగళమ్ ॥

యతీశా యామునమునే ర్వేదాంతద్వయసంపదః ।
అహోబలమఠస్థాయ వర్తమానాయ మంగళమ్ ॥

రుక్మిణీప్రాణనాథాయ సామగానప్రియాయ చ ।
శ్రీశుభాద్రినివాసాయ శ్రీ నృసింహాయ మంగళమ్ ॥

తూలామూలావతీర్ణాయ తోషితాసురసూనవే ।
రమ్యజామాతృమునయే, శేషాంశాయాస్తు మంగళమ్ ॥

ఏకశైలనివాసాయ, వాసుదాసార్చితాయ చ ।
జానకీప్రాణనాథాయ రామచంద్రాయ మంగళమ్ ॥

మంగళాశాసనపరై ర్మదాచార్యపురోగమైః ।
సర్వైశ్చ పూర్వై రాచార్యైః సత్కృతాయాస్తు మంగళమ్ ॥

అని నీరాజనమిచ్చి ప్రదక్షిణనమస్కారముల గావించి,

"అజ్ఞానా దథవా జ్ఞానా దశుభం యన్మయా కృతం ।
క్షంతుమర్హసి తత్సర్వం, దాస్యేన చ గృహాణ మామ్ ॥

జ్ఞానతోఽజ్ఞానతో వాపి విహితం యన్మయా శుభం ।
తత్సర్వం పూర్ణ మేవాస్తు ప్రీతో భవ జనార్దన ॥

ఓ మచ్యుత జగన్నాథ మంత్రమూర్తే జనార్దన ।
రక్ష మాం పుండరీకాక్ష క్షమస్వ పురుషోత్తమ ॥

అని ప్రార్థింపవలెను.

సమస్త సన్మంగళాని భవంతు.

శ్రీరామచంద్రాయ నమః
శ్రీమతే రామానుజాయ నమః

# భగవదారాధనవిధానము

## - గురువిధానము -

మోఁకాళ్లవఱకు మోచేతులవఱకు – రెండు హస్తములు కడుగుకొని, యాచమించి యాయా క్షేత్రాధీశులను శ్రీరంగనాథ, వేంకటేశ్వర, వరదరాజ, కోదండరాముల మనస్సుచే నభ్యర్చించి పూజాగృహము వెలుపల దూరమందే యుండి, **'చండాది ద్వారపాలేభ్యో నమః'** అని నమస్కరించి గంధాదుల నర్చించి లోపలఁ బ్రవేశించుట కాజ్ఞను వేఁడికొని ద్వారమునకుఁ బ్రక్కన నిలఁబడి యస్త్రమంత్రముచే నభిమంత్రించిన పుష్పమును దుష్టజంతుపలాయననిమిత్తము దేవమందిరములో వైచి యుత్తరీయము నడుమునకుఁ జుట్టుకొని కుడికాలు ముందుగా లోపలఁ బ్రవేశించి 'కూర్మాదీన్' అను శ్లోకము పఠించి

**శ్లో॥ నమో నమోఽవాఙ్మనసాతిభూమయే**
**నమో నమోఽవాఙ్మనసైకభూమయే ।**
**నమో నమోఽనంత మహావిభూతయే**
**నమో నమోఽనంత దయైకసింధవే ॥**

**శ్లో॥ న ధర్మనిష్ఠోఽస్మి న చాత్మవేదీ**
**న భక్తిమాం స్త్వ చ్చరణారవిందే ।**
**అకించనోఽనన్యగతి శ్శరణ్య!**
**త్వత్పాదమూలం శరణం ప్రపద్యే ॥**

**శ్లో॥ అపరాధసహస్రభాజనం**
**పతితం భీమ భవార్ణవోదరే ।**

**అగతిం, శరణాగతం హరే!**
**కృపయా కేవల మాత్మసాత్కురు ॥**

**శ్లో॥ అమర్యాదః క్షుద్ర శ్చలమతి రసూయా ప్రసవభూః**
**కృతఘ్నో దుర్మానీ స్మరపరవశో వంచనపరః ।**
**నృశంసః పాపిష్ఠః కథ మహ మితో దుఃఖజలధే**
**రపారాదుత్తీర్ణ స్తవ పరిచరేయం చరణయోః ॥**

అని యిత్యాదిశ్లోకములచే సాష్టాంగ నమస్కారము గావించి, ప్రదక్షిణించి, యక్షతలు, పుష్పములు చల్లి కర్పూరాగరుచందనములచే ధూప మిచ్చి చేతులతో ముమ్మాఱు తట్టుచు ఘంటానాదముచే భగవంతుని హెచ్చరించుచుఁ బ్రణవముచేతను, అస్త్రమంత్రము చేతను – దలుపులు దెఱచి **'కౌసల్యా సుప్రజారామ'** అను శ్లోకములచే భగవంతుని మేలుకొలిపి, చప్పుడుచేయక **"ఓం భూం భూమ్యై నమః"** అని భూమిని గ్రహించి మూలమంత్రముచే కుడిచేతితో **"శోషయామి"**, ఆ మంత్రముచేతనే "దాహయామి", ఆ మంత్రముచేతనే **"ప్లావయామి"** యని భూమికి యోగ్యత కల్పించి అస్త్రమంత్రముచే రక్ష సలిపి సురభిముద్రను జూపి, దర్భాసనముగాని కొయ్యపీఁటగాని తనకై దేవునకుఁ గుడివైపుగ వైచి చిటికె తోడ నస్త్రమంత్రముచే నభిమంత్రించి యాసనమంత్రముచే నాసనమందుఁ గూర్చుండి **'అస్మద్గురుభ్యో నమః'** అని గురుపరంపర చెప్పుచు భగవంతుని శరణు వేడి యాయనయే ప్రాప్యము – ప్రాపకము – అనిష్టనివారకుఁడు నగుటచేఁ యథావస్థిత స్వరూపరూపగుణవిభూతి లీలోపకరణ విస్తారమును ననుసంధించి చేయఁబోవు భగదారాధనము ముగియువఱకు దానియందు విశేషప్రీతి కలిగించుటకును, మిగుల విశదముగఁ బ్రత్యక్షరూపాను ధ్యానమునకు ననుకూలమైన మనోవృత్తి సిద్ధించు కొఱకును ద్వయ ముచ్చరించుచు శరణాగతి గద్యమందలి **"అఖిలహేయ"** మొదలు

**"ప్రాప్యశ్చాస్మి"** వఱకు (ఇది రహస్య రత్నాకరమందుఁ గలదు) పఠించి న్యాసదశకము చెప్పవలయును. ఆవలఁ బూజ నారంభింపవలయును.

మూలమంత్ర మిరువదియెనిమిది మార్లుచ్చరించుచు ముమ్మాఱు ప్రాణాయామము సలిపి "కృతం చ కరిష్యామి" అనువానిచే సాత్త్వికత్యాగము గావింపవలయును.

ఆవల భూతశుద్ధి గావింపవలయును.

ఆవల నష్టాక్షరి యంగన్యాస కరన్యాసములతోఁ గాని పదన్యాసముతోఁ గాని జపింపవలెను.

ఆవల యాగ మారంభించి ''భగవానేవ'' యని ధ్యానించి యధోముఖముగ నుండు హృదయమును నూర్ధ్వముగ ద్రిప్పి, యిఁకమీఁదఁ జెప్పఁబడు ప్రకారము ఆధారశక్త్యాది క్రమమున యోగపీఠము కల్పించి పర్యంకము నాదిశేషుని గల్పించి దానికిఁ గుడివైపు తాను కూర్చుండిన వానిగా దన్ను భావించి యా పీఠము మీఁద "సవ్యం పాదం" అను శ్లోకప్రకారము ఇఁకఁ జెప్పఁబడురీతి భగవంతుని పరివారము తోడ ధ్యానించి 'సౌవర్ణ స్థాలివర్యే' యను శ్లోకప్రకారము భోగములచే నర్చించి భగవంతునకు నమస్కారము గావింపవలయును. (లఘువిధానమందలి మానసికారాధనము చూడవలయును.)

"భగవన్ పుండరీకాక్ష" యను శ్లోకములఁ జెప్పుచు ననుజ్ఞపొంది చండాదిద్వారపాలుర గంధాదుల నర్చించి పూజకుఁ గావలసిన సంభారము లన్నియు సమకూర్చియుంచుకొని తనకు నెడమవైపు పాత్రమును నీళ్లతో నింపి దానియందు గంధము పూలు వైచి మూలమంత్రముతో నేడు మార్లు మంత్రించి మూలమంత్రముచేతనే **'శోషయామి, దాహయామి'** యని చెప్పి దివ్యామృతజలమును దానిలో నుత్పత్తి చేసి యస్త్రమంత్రముతో రక్ష సలిపి సురభిముద్ర చూపి, తక్కిన పూజాద్రవ్యములన్నియుఁ దనకుఁ గుడివైపుగ

నుంచి వాని కెల్ల శోషణ దాహన ప్లావనములచే యోగ్యతఁ గలిగించి ముందువైపు దేవునికిఁ దూర్పు మొదలుగాఁ గల దిక్కుల వరుసగా అర్ఘ్య పాద్య ఆచమనీయ స్నానీయ పాత్రముల నుంచి మధ్య శుద్ధోదక పాత్రముంచి మూలమంత్రముచేఁ గాని యస్త్రమంత్రముచేఁ గాని కడిగి శోషణ దాహన ప్లావనంబులు గావించి సంస్కరింపఁబడిన (ఎడమప్రక్క నుండు పాత్రమున నుండు) జలముచే వానిని నిండింపవలయును. ఈ పాత్రములను బ్రతిదిన మొక్కచోటనే యుంచవలెను. ఈ నాఁడొకచోట నుంచినది ఱేపు మఱియొకచోట నుంచరాదు. ఒకదానికి మఱియొకటి మాఱు పడరాదు. ఇట్లు పాత్రము లుంచి

**అర్ఘ్యపాత్రమందు :** తెల్ల యావాలు, అక్షతలు (పచ్చనివి) దర్భకొనలు, నూవులు, యవలు, గంధము, ఫలము, పుష్పము.

**పాద్యపాత్ర మందు :** దూర్వ – విష్ణుపర్ణి, శ్యామాకము, పద్మము, అక్షతలు.

**ఆచమనీయపాత్రమందు :** ఏలక కాయగింజలు – లవంగము – తక్కోలము – జాజికాయ – పచ్చకర్పూరము – చందనము – వట్టివేరు– పుష్పములు.

**స్నానీయపాత్రమందు :** గంధము – సర్వౌషధులు – రత్నము – ఫలము – బీజము – కుశము – తిలలు – అక్షతలు – పెరుఁగు – పాలు – నెయ్యి – పసుపు నుంచవలెను.

కోష్ఠము[8] – మాంసి – రెండు పసుపులు – మురా – శైలేయము – చంపకము – వస – కచ్చూరము – ముస్తెలు. వీనికి సర్వౌషధులని పేరు.

ఈ పదార్థములు లేనపుడు తులసీదళము లుంచవలెను – అర్ఘ్యాది పాత్రములను జేతితో మూలమంత్రముచే మంత్రించి **“ఓం నమో భగవతే అర్ఘ్యం పరికల్పయామి”** అని యర్ఘ్యమును గల్పింపవలయును – **“ఓం**

---

8. కోష్ఠము : లోకదుపు, గాదె.

**నమో భగవతే పాద్యం పరికల్పయామి"** యని పాద్యమును, **"ఓం నమో భగవతే ఆచమనీయం పరికల్పయామి"** యని యాచమనీయమును **"ఓం నమో భగవతే శుద్ధోదకం పరికల్పయామి"** యని శుద్ధోదకమును గల్పింపవలెను. ఆవల నర్ఘ్య పాత్రమందలి జలమును నుద్ధరిణతోఁ దీసికొని మూలమంత్రముచే నభిమంత్రించి యాగభూమిని సర్వ పూజాద్రవ్యములను దన్ను బ్రత్యేకము బ్రోక్షించుకొనవలయును.

ఆవల నాసనము కల్పింపవలయును.

**ఆధారశక్త్యాదిపీఠకల్పనము**

ఓం ఆధారశక్త్యై నమః

ఓం ప్రకృత్యై నమః

ఓం అఖిలజగదాధారాయ కూర్మరూపిణే నారాయణాయ నమః

ఓం అనంతాయ నాగరాజాయ నమః

ఓం భూం భూమ్యై నమః

అని యథాస్థానముగ నొకదానిమీఁద నొకటి యున్నట్లు ధ్యానించి నమస్కరింపవలయును.

ఓం శ్రీ వైకుంఠాయ దివ్యలోకాయ నమః – శ్రీ వైకుంఠదివ్యలోకము ధ్యానించి నమస్కరింపవలెను.

ఓం శ్రీ వైకుంఠాయ దివ్యజనపదాయ నమః – దివ్యజనపదము ధ్యానించి నమస్కరింపవలయును.

ఓం శ్రీ వైకుంఠాయ దివ్యనగరాయ నమః – వైకుంఠదివ్యనగరమును ధ్యానించి నమస్కరింపవలెను.

ఓం శ్రీ వైకుంఠాయ దివ్యవిమానాయ నమః - వైకుంఠ దివ్యవిమానము ధ్యానించి నమస్కరింపవలెను.

ఓం ఆనందమయాయ దివ్యమంటపరత్నాయ నమః - ఆనందమయమయిన దివ్యరత్న మంటపమును ధ్యానించి నమస్కరింపవలెను.

ఓం ఆస్తరణరూపాయానంతాయ నాగరాజాయ నమః - శేషశయ్యను ధ్యానించి నమస్కరింపవలెను.

ఓం ధర్మాయ పీఠపాదాయ నమః అని యాగ్నేయము నందు
ఓం జ్ఞానాయ పీఠపాదాయ నమః నైర్ఋతియందు
ఓం వైరాగ్యాయ పీఠపాదాయ నమః వాయవ్యమందు
ఓం ఐశ్వర్యాయ పీఠపాదాయ నమః ఈశాన్యమందు

పీఠపాదము లుంచి ధ్యానించి నమస్కరింపవలయును.

ఓం అధర్మాయ పీఠగాత్రాయ నమః తూర్పునందు
ఓం అజ్ఞానాయ పీఠగాత్రాయ నమః పడమటినందు
ఓం అవైరాగ్యాయ పీఠగాత్రాయ నమః దక్షిణమందు
ఓం అనైశ్వర్యాయ పీఠగాత్రాయ నమః ఉత్తరమున

పీఠగాత్రముల నుంచి ధ్యానించి నమస్కరింపవలెను.

ఓం ఏభిః పరిచ్ఛిన్నతనవే పీఠభృతే సదాత్మనేఽనంతాయ నాగరాజాయ నమః - సదాత్మకుఁడు సర్వకార్యోన్ముఖుఁడు విభుఁడు నగు ననంతు నుంచి ధ్యానించి నమస్కరింపవలెను. దానిమీఁద

ఓం అష్టదళపద్మాయ నమః

అష్టదళపద్మముంచవలెను. ఆ పద్మముయొక్క యెనిమిది రేకులయందు-

ఓం విమలాయై చామరహస్తాయై నమః తూర్పుదళమందు

ఓం ఉత్కర్షిణ్యై చామరహస్తాయై నమః ఆగ్నేయమందు

ఓం జ్ఞానాయై చామరహస్తాయై నమః దక్షిణమందు

ఓం క్రియాయై చామరహస్తాయై నమః నైరృతియందు

ఓం యోగాయై చామరహస్తాయై నమః పశ్చిమదళమందు

ఓం ప్రభ్యై చామరహస్తాయై నమః వాయవ్యదళమందు

ఓం సత్యాయై చామరహస్తాయై నమః ఉత్తరదళమందు

ఓం ఈశానాయై చామరహస్తాయై నమః ఐశానదళమందు

– విమలాదులు విష్ణుముఖముఁజూచుచు నొకచేతితోఁ జామరములు ధరించి యలంకరించుకొని రెండవ హస్తమును శిరస్సునందుంచి నమస్కరించుచున్నట్టు ధ్యానించి నమస్కరించి గంధాదుల నర్చింపవలెను.

**కర్ణికాపూర్వభాగమందు యోగపీఠమందు**

ఓం అనుగ్రహాయై చామరహస్తాయై నమః – మీదఁ జెప్పఁబడిన ప్రకారము గల యనుగ్రహమను చామరహస్తను ధ్యానించి నమస్కరింపవలయును.

ఓం జగత్ప్రకృతయే దివ్యయోగపీఠాయ నమః – జగత్ప్రకృతిభూతమై ఆధారశక్త్యాది సకల దేవతామయమై యద్భుతమైన యోగపీఠమునుంచి నమస్కరించి యర్చింపవలెను.

ఓం దివ్యయోగపర్యంకాయ నమః – దివ్యయోగపర్యంక ముంచవలయును.

ఓం సహస్రఫణామణిమండితాయానంతాయ నాగరాజాయ నమః– నడుమఁ జుట్టచుట్టుకొన్న యాకారముగలిగి వెండికొండతో సమానమై విచ్చిన

తామరరేకులవలె నెఱ్ఱనగు కన్నులు గలిగి శైత్యము సౌగంధ్యము సౌకుమార్యము మార్దవము లోనగు గుణములు కలిగి మేలుకట్టువలె వేయి పడగలమణులు గలిగి వితత్యాసీనుఁడైన యనంతుని నాగరాజు నుంచి ధ్యానించి యర్చింపవలెను.

**ఓం పాదపీఠాత్మనేఽనంతాయ నాగరాజాయ నమః** – అని ముందు పాదపీఠము నుంచి

**ఓం సర్వపరివారాణాం పద్మాసనేభ్యో నమః** – అని ముందు పాదపీఠము నుంచి ముందు – ప్రక్కల వెనుక – నన్నిచోటుల పద్మాసనము లుంచవలెను.

**ఓం అనంత గరుడవిష్వక్సేనానాం సపీఠకపద్మాసనేభ్యో నమః** – యోగపీఠమునకు వెనుక – తూర్పు ఉత్తరముల వరుసగా సపీఠక పద్మాసనము లుంచవలెను. అన్నిచోటుల పుష్పాక్షతలు చల్లి ధూపము వేయవలెను.

యోగపీఠమునకుఁ బశ్చిమోత్తరదిక్కుల సమీపమున

ఓం అస్మద్గురుభ్యో నమః అని రహస్యత్రయ, గాయత్రుల నుపదేశించినవారిని, వాని యర్థము దెలిపినవారిని, ఆరాధన ప్రయోగము నేర్పినవారిని, భరసమర్పణ[1]కర్తలను, సర్వగురువులను, వారి గురువులను ధ్యానించి నమస్కరించి గంధాదులఁ బూజించి నమస్కరించి ప్రసన్నులఁ జేసి

**గురవ స్తదీయ గురవోఽపి దిశత మమ సాధ్వనుగ్రహమ్ ।**
**యుష్మదుపజనిత శక్తిమతిః హరి మర్చయామి గతభీః ప్రసీదతి ॥**

యని నమస్కరించి యనుజ్ఞ తీసికొని భగవద్యాగ మారంభింపవలెను.

---

1. భరసమర్పణ : అతిశయము, బరువు.

**'ఓం శ్రీమతే నారాయణాయ నమః'** అని కల్పిత నాగభోగమందుఁ గూర్చున్న వానిని భగవంతుని - నారాయణుని - బుండరీక దళామలాయతేక్షణుని - కిరీట మకుట హారకేయూర కటకాది సర్వభూషణములచే భూషితుని - ముడువఁబడిన కుడికాలు - చాఁచిన యెడమకాలు - కుడిమోకాఁటిపై నుంచఁబడిన కుడిభుజము - శేషుని దేహమునం దుంచఁబడిన యెడమభుజము - మీఁది రెండు హస్తములందు శంఖచక్రములు గలవానిని - సమస్తమునకు సృష్టి స్థితి ప్రళయ హేతువయిన వానిని నీలమేఘశ్యాముని - నీక్రింద జెప్పఁబడిన శ్లోకముల యర్థము ననుసంధించుచు పరమసత్త్వ పంచశక్తిమయువిగ్రహుని పంచోపనిషన్మంత్రములచే ధ్యానింపవలెను.

**శ్లో॥ విరాజమానోజ్జ్వలపీతవాససం**
**స్మితాతసీసూన సమామలచ్ఛవిమ్ ।**
**నిమగ్ననాభిం తనుమధ్య మున్నతం**
**విశాలవక్ష స్థలశోభిలక్షణమ్ ॥ 1**

**చకాసతం జ్యాకిణకర్కశై శ్శుభైః**
**చతుర్భిరాజానువిలంబిభి ర్భుజైః ।**
**ప్రియావతంసోత్పలకర్ణభూషణ**
**శ్లథాలకాబంధవిమర్దశంసిభిః ॥ 2**

**ఉదగ్రపీనాంస విలంబికుండలా**
**లకావళీబంధురకంబుకంధరమ్ ।**
**ముఖశ్రియా న్యక్కృతపూర్ణనిర్మలా**
**మృతాంశుబింబాంబురుహోజ్జ్వలశ్రియమ్ ॥ 3**

**ప్రబుద్ధముగ్ధాంబుజచారులోచనం**
**సవిభ్రమభ్రూలతముజ్జ్వలాధరమ్ ।**

**శుచిస్మితం కోమలగండ మున్న సం**
**లలాటపర్యంత విలంబితాలకమ్ ॥ 4**

**స్ఫురత్కిరీటాంగదహారకంఠికా**
**మణీంద్రకాంచీగుణనూపురాదిభిః ।**
**రథాంగశంఖాసిగదాధనుర్వరై**
**ర్లసత్తులస్యా వనమాలయోజ్జ్వలమ్ ॥ 5**

**అపూర్వనానారసభావనిర్భర**
**ప్రబుద్ధయా ముగ్ధవిదగ్ధలీలయా ।**
**క్షణాణువ త్క్షిప్తపరాదికాలయా**
**ప్రహర్షయంతం మహిషీం మహాభుజమ్ ॥ 6**

**అంచిత్య దివ్యాద్భుతనిత్యయౌవన**
**స్వభావలావణ్యమయామృతోదధిం,**
**శ్రియ శ్శ్రియం భక్తజనైకజీవితం**
**సమర్థ మాపత్సఖ మర్థి కల్పకమ్ ॥ 7**

ఈ ప్రకారము భగవంతుని నాసీనుఁగా భావించి **"భగవన్ సమారాధనాభిముఖో భవ"** అని ప్రార్థించి మూలమంత్రముచే దండవత్ప్రణామము గావించి లేచి,

**శ్లో॥ బ్రహ్మాద్యా స్సకలా దేవాయన్నస్మర్తు మపీశ్వరాః ।**
**స ఏవ భగవా నద్య మమ ప్రత్యక్షతాం గతః ॥**
**స్వాగతం భగవన్నద్య మాం తారయితు మాగత ।**
**ధన్యోఽస్మ్యనుగృహీతోఽస్మి కృతార్థోఽస్మి కృపానిధే ॥**

అని స్వాగతము చెప్పవలయును.

**శ్లో॥ సాన్నిధ్యం కురు దేవేశ సర్వదా సర్వకామద ।**
**ద్రవ్యమంత్రక్రియాభక్తిశ్రద్ధాహానిం సహ ప్రభో ॥**

అని సాన్నిధ్యమును యాచింపవలయును. ఈ సాన్నిధ్యయాచన మీ ప్రకారము చేయవలయును.

ఉద్ధరిణతో నర్ఘ్యజలము దీసికొని దానియందుఁ బుష్పముంచి **"ఓం ఓం జ్ఞానాయ హృదయాయ నమః, భగవన్ సన్నిధత్స్వేహ విగ్రహే"** యని భగవంతుని శిరస్సునందుఁ బుష్పముతో జలము ప్రోక్షింపవలయును. ఉద్ధరిణలోని తక్కిన తీర్థము ప్రతిగ్రహపాత్రమందుఁ బోయవలయును. మరల నర్ఘ్యజలము దీసికొని దానిలో మఱియొక పుష్పముంచి **"ఓం నాం బలాయ కవచాయ హుమ్, భగవన్ సన్నిధత్స్వేహ విగ్రహే"** అని భగవంతుని శిరస్సునందు జలము ప్రోక్షించి శేషము ప్రతిగ్రహపాత్రమందుఁ బోయవలయును. మరల నర్ఘ్యజల ముద్ధరిణతోఁ దీసికొని **"ఓం యం తేజసే నేత్రాభ్యాం వౌషట్, భగవన్ యావదారాధనపరిసమాప్తి సన్నిధత్స్వేహ విగ్రహే"** యని భగవంతుని శిరస్సునందుఁ బుష్పముతో నర్ఘ్యజల మిచ్చి శేషము ప్రతిగ్రహపాత్రమందుంచవలయును. **'సాన్నిధ్యం కురు దేవేశ'** యను శ్లోకము చెప్పవలయును. ఇట్లాహ్వానించి–

భగవంతునకుఁ గుడివైపు

(ఓం శ్రీం) **శ్రియై నమః** అని గోరోచనవర్ణము.

**భగవన్నారాయణాభిమతానురూపస్వరూపరూపగుణవిభవైశ్వర్యశీలాద్యనవధికాతిశయాసంఖ్యేయ కల్యాణగుణగణాం పద్మవనాలయాం భగవతీం శ్రియం దేవీం నిత్యానపాయినీం నిరవద్యాం దేవదేవ దివ్యమహిషీ మఖిల జగన్మాతర మస్మన్మాతర మశరణ్యశరణ్యాం** అను గుణములు గలదియు నగు శ్రీదేవి నాహ్వానించి నమస్కరించి

ఎడమవైపు

(ఓం భూం) **భూమ్యై నమః** అని శ్యామవర్ణను భూమిని ఆహ్వానించి నమస్కరించి

అందే

(ఓం నీం) **నీళాయై నమః** అని పసరువర్ణము గలదానిని నీళాదేవి నాహ్వానించి నమస్కరించి

(ఓం) **సర్వాభ్యో భగవద్దివ్యమహిషీభ్యో నమః** అని భగవంతుని దివ్యమహిషుల కందఱకు నొక్కటిగ నమస్కరింపవలయును. శ్రీ విగ్రహము వేఱుగ నున్న యెడల భగవంతుని సాన్నిధ్య యాచనమందువలెనే చేయుచు **'భగవన్'** అను మాటకు బదులు **భగవతిశ్రీ** యని జలమర్పింపవలయును.

సాలగ్రామశిలావిషయమున ఆవాహనము లేదు. సాన్నిధ్యయాచన మనఁగా ఆభిముఖ్యప్రార్థనము గలదు. **'మమ అభిముఖో భవ'** యనవలయును. ఆవల

| | |
|---|---|
| (ఓం) కిరీటాయ మకుటాధిపతయే నమః<br>(ఓం) కిరీటమాలాయై ఆపీడాత్మనే నమః | భగవంతునకు పశ్చిమమందు ముందుప్రక్క |
| (ఓం) దక్షిణకుండలాయ మకరాత్మనే నమః | కుడిప్రక్క |
| (ఓం) వామకుండలాయ మకరాత్మనే నమః | ఎడమవైపు |
| (ఓం వైం) వైజయంత్యై వనమాలాయై నమః | ముందువైపు |
| (ఓం) శ్రీమత్తులస్యై నమః | వైజయంతికి ప్రక్కన ముందువైపు |
| (ఓం) శ్రీవత్సాయ శ్రీనివాసాయ నమః | ముందువైపు |
| (ఓం) హారాయ సర్వాభరణాధిపతయే నమః | ముందువైపు |

(ఓం) కౌస్తుభాయ సర్వరత్నాధిపతయే నమః ముందువైపు

(ఓం) కాంచీగుణోజ్జ్వలాయ దివ్యపీతాంబరాయ నమః ముందువైపు

(ఓం) సర్వేభ్యో భగవద్దివ్యభూషణేభ్యో నమః ముందువైపు

(ఓం) సుదర్శనాయ హేతిరాజాయ నమః కుడివైపు

(ఓం) నందకాయ ఖడ్గాధిపతయే నమః కుడివైపు

(ఓం) పద్మాయ నమః కుడివైపు

(ఓం) పాంచజన్యాయ శంఖాధిపతయే నమః ఎడమవైపు

(ఓం) కౌమోదక్యై గదాధిపత్యై నమః ఎడమవైపు

(ఓం) శార్ఙ్గాయ చాపాధిపతయే నమః ఎడమవైపు

(ఓం) సర్వేభ్యో భగవద్దివ్యాయుధేభ్యో నమః

అని వీనికన్నిటికి నమస్కరింపవలయును.

(ఓం) సర్వేభ్యో భగవత్పాదారవిందసంవాహినీభ్యో నమః – అని నమస్కరింపవలెను.

(ఓం) అనంతాయ నాగరాజాయ నమః వెనుకవైపు

(ఓం) సర్వేభ్యో భగవత్పరిజనేభ్యో నమః అన్నివైపుల

(ఓం) భగవత్పాదుకాభ్యాం నమః ముందువైపు

(ఓం) సర్వేభ్యో భగవత్పరిచ్ఛదేభ్యో నమః అన్నివైపుల

(ఓం) వై వైనతేయాయ నమః ముందువైపు

(ఓం) భగవతే విష్వక్సేనాయ నమః

ఈశాన్యమూల దక్షిణముఖము సూత్రవతీసమేతము.

(ఓం) గం గజాననాయ నమః

(ఓం) జం జయత్సేనాయ నమః

(ఓం) హం హరివక్త్రాయ నమః

(ఓం) కం కాలప్రకృతిసంజ్ఞకాయ నమః

(ఓం) సర్వేభ్యో భగవద్విష్వక్సేనపరిజనేభ్యో నమః అన్నివైపుల

| | |
|---|---|
| (ఓం) చండాయ ద్వారపాలాయ నమః<br>(ఓం) ప్రచండాయ ద్వారపాలాయ నమః | తూర్పువాకిట |
| (ఓం) భద్రాయ ద్వారపాలాయ నమః<br>(ఓం) సుభద్రాయ ద్వారపాలాయ నమః | దక్షిణ ద్వారమున |
| (ఓం) జయాయ ద్వారపాలాయ నమః<br>(ఓం) విజయాయ ద్వారపాలాయ నమః | పశ్చిమ ద్వారమున |
| (ఓం) ధాత్రే ద్వారపాలాయ నమః<br>(ఓం) విధాత్రే ద్వారపాలాయ నమః | ఉత్తర ద్వారమున |
| (ఓం) సర్వేభ్యో భగవద్ద్వారపాలేభ్యో నమః | సర్వద్వార పాలకులకు నమస్కారము |
| (ఓం) కుముదాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | తూర్పు |
| (ఓం) కుముదాక్షాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | ఆగ్నేయము |
| (ఓం) పుండరీకాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | దక్షిణము |

| | |
|---|---|
| (ఓం) వామనాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | నైరృతి |
| (ఓం) శంఖకర్ణాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | పశ్చిమదిశ |
| (ఓం) సర్వనేత్రాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | వాయవ్యమున |
| (ఓం) సుముఖాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | ఉత్తరమున |
| (ఓం) సుప్రతిష్ఠితాయ గణాధిపతయే<br>సవాహనపరివారప్రహరణాయ నమః | ఐశాన్యమున |

వీరిని ధ్యానించి నమస్కరింపవలయును.

(ఓం) సర్వేభ్యో భగవత్పారిషదేభ్యో నమః

అని యందఱను అన్నిచోటుల నమస్కరించి గంధాదుల నర్చించవలయును.

ఈ విధముగ భగవంతుని నారాయణుని ధ్యానించి నమస్కరించి మూలమంత్రముచే తన్ను భగవంతునకు నివేదించుకొని మరల నమస్కరించి యనుజ్ఞ దీసికొని పూజ నారంభింపవలయును.

**శ్లో॥ ఇజ్యాకాల స్తృతీయోఽ_యం మహ్యోంశ స్సముపాగతః ।**
**సంభృతాశ్చైవ సంభారాః కల్పితాన్యాసనాని చ ॥**
**స్నానాద్యర్థాని దేవేశ తవేచ్ఛా వర్తతే యది ।**
**అవలోకనదానేన తత్సర్వం సఫలం కురు ॥**
**తదర్థం సహ దేవీభ్యాం సానుగై స్సచివై స్సహ ।**
**మదనుగ్రహాయ కృపయా హ్యత్రాగంతుం త్వమర్హసి ॥**

అని విన్నవించి మంత్రాసనముఁ దెచ్చి, గంధాదుల నర్చించి మూలమంత్రముచేఁ బాదుక లర్పించి, అందు భగవంతుఁడు కూర్చుండఁగా, ఉద్ధరిణతో నర్ఘ్యపాత్రమునుండి యర్ఘ్యజలము గ్రహించి, రెండు చేతులతో నాసికకు సరిగా నెత్తి కూర్చుండి, తలవంచుకొని, **“భగవన్ మత్పూజాం ప్రతిగృహ్ణీష్వ”** యని ప్రార్థించి, భగవన్ముఖమునకుఁ జూపి గంటవాయించుచు భగవంతుని కుడిచేతియందుఁ గొంచెమునుంచి శేష మర్ఘ్యప్రతిగ్రహపాత్రమున బోయవలెను. ఆవల చేతిగుడ్డ సమర్పించి, తన చేతులు కడుగుకొని పాదములందుఁ బూలుంచి, తరువాతఁ దన రెండు చేతులు చాఁచి

**శ్లో॥ అకృత్రిమ ప్రేమ రస నిర్భరై స్స్వకరాంబుజైః ।**
**శుద్ధైః స్వభావసుభగై స్సుఖ స్పర్శై స్సుగంధిభిః ॥**

**సంవాహ్యమాన మనిశం శేషశేషాశనాదిభిః ।**
**అసత్య స్యాతినీచస్య భక్తిహీనస్య దుర్మతేః ॥**

**మమాపి కరయో రద్య స్వయైవ కృపయా హరే ।**
**నిధేహి చరణద్వంద్వం త్వా మస్మి శరణం గతః ॥**

అని ప్రార్థించి పాద్యపాత్రమునుండి జలము తీసికొని మూలమంత్రము నుచ్చరించుచు **“భగవ న్నిదం పాద్యం ప్రతిగృహ్ణీష్వ”** అని ప్రార్థించి తల వంచుకొని భగవత్పాదములందుఁ గొంచె ముంచి మనస్సుచేతఁ బాదములు కడిగి మిగిలినది యర్ఘ్యప్రతిగ్రహపాత్రమందుఁ బోయవలెను. ఇట్లు రెండుమార్లు చేసి పాదములను వస్త్రముచేఁ దుడిచి గంధపుష్పము లర్పించి - ఆచమనపాత్రమునుండి ఆచమనీయజలము తీసికొని మూలమంత్ర ముచ్చరించుచు “ఆచమనం ప్రతిగృహ్ణీష్వ” యని ప్రార్థించి భగవంతుని కుడిహస్తమునందుఁ గొంచె ముంచి యాచమనము చేయుచున్న వానిఁగా భగవంతుని ధ్యానించి శేషము ఆచమనప్రతిగ్రహపాత్రమందుఁ బోయవలెను. ఆవల గంధ పుష్ప ధూప దీపాచమన ముఖవాస (కర్పూరము-

కుంకుమపువ్వు-గుగ్గిలము మొదలగు వాసనాద్రవ్యములు) తాంబూలము మొదలైన విచ్చి నమస్కరించి **"ఆత్మాత్మీయం సర్వం భగవన్ నిత్యకింకరత్వాయ స్వీకురు"** అని భగవంతునకు నివేదింపవలెను. అర్ఘ్యమువెుదలు స్నానాంతమువఱకుఁ గలవికాక తక్కిన యుపచారములకుఁ గావలసిన పదార్థములు దొరకవేని సర్వార్థజలముతో నీయవలయును. మూలమంత్రముచే తనే సర్వోపచారములు ప్రదర్శనాదిపూర్వకముగ సమర్పింపవలెను. ఒక్కొక్క యుపచారము చేయునపుడు ఆయా పదార్థముల పేరు చెప్పుచు ఆ పదార్థమును **"ఇద మవలోకయ దేవ"** అని ప్రదర్శింపవలయును. **"ఇదం ప్రతిగృహ్ణీష్వ భగవన్"** అని యీయవలెను. **"దేవదేవ దత్త భోగానుబంధిన స్సర్వా నపరాధాన్ క్షమస్వ"** యని క్షమాపణము చేయవలెను. **"అనేన భగవాన్ ప్రీయతాం వాసుదేవః"** అని సంతోషింపఁ జేయవలయును.

ఆవల స్నానాసనము దెచ్చి గంధాదుల నర్చించి నమస్కరించి,

**శ్లో॥ స్నానకాల స్స్వయం ప్రాప్త స్తవేచ్ఛా వర్తతే యది ।**
**అభ్యంజయిత్వా దేవేశ సుస్నానం కర్తు మర్హసి ॥**
**స్ఫుటీకృత మ్మయా దేవ ఇదం స్నానపరే త్వయి ।**
**సపాదపీఠం పరమ మిదం స్నానాసనం మహత్ ॥**
**ఆసాదయాశు స్నానార్థం మదనుగ్రహకామ్యయా ॥**

అని విన్నవించి మూలమంత్రముచే పాదుక లర్పించి అందు భగవంతుఁ డాసీనుఁడు కాఁగా మాల్య, వస్త్రభూషణములను దీసి, విష్వక్సేనున కిచ్చి, స్నానశాటి సమర్పించి, పాద్య, ఆచమన, పాదపీఠప్రదాన, దంతకాష్ఠ, జిహ్వానిర్లేఖన, గండూష (13), ముఖప్రక్షాళన, హస్తప్రక్షాళన, ఆచమన, ఆదర్శ ప్రదర్శనహస్త ప్రక్షాళన, ముఖవాస, తాంబూల, తైలాభ్యంజన, ఉద్వర్తన[1], ఆమలకతోయ, ప్రక్షాళనతోయ, కంకత,

1. ఉద్వర్తన : నలుగు

ప్లోతదేహశోధన, శాటికాప్రదాన, హరిద్రాలేపన, ప్రక్షాళన, వస్త్రోత్తరీయ, యజ్ఞోపవీత, పాద్య, ఆచమన, పవిత్రప్రదాన, గంధ పుష్ప ధూప దీప ఆచమనము లర్పించి, నృత్తగీతవాద్యాది సర్వమంగళములతో (పురుషసూక్తేన) మూలమంత్రముచే భగవంతుని స్నానీయతోయముచే నభిషేకించి, నీరాజనము, ఆచమనము, దేహశోధన ప్లోతవస్త్రోత్తరీయము, పాద్యము, ఆచమనము సమర్పింపవలెను.

ఆవల నలంకారాసనముఁ దెచ్చి గంధాదుల నర్చించి నమస్కరించి,

**శ్లో॥ సంపన్నం దేవ సద్వస్త్రభూషాస్రక్చందనాదికమ్ ।**
**అలంకారాసనం భద్ర మధితిష్ఠ తృతీయకమ్ ॥**

అని విజ్ఞాపించి మూలమంత్రముచే పాదుక లర్పించి అందుఁ గూర్చుండఁజేసి పంచపాత్రములందున్న జల మంతయుఁ బాఱఁబోయవలయును. ఆవల స్నానీయపాత్రమును దప్పఁ దక్కినపాత్రములను పూర్వమువలె నింపవలయును. అర్ఘ్యము - పాద్యము- ఆచమనీయము నీయవలెను. గంధము పాదములొత్తు వస్త్రము ఉత్తరీయము భూషణములు - ఉపవీతము - ఆచమనజలము నిచ్చి పుష్పము లర్పించి అలంకారాంజనము నిచ్చి అద్దముచూపించి ఆచమనము సమర్పింపలయును. గంటవాయించుచు ధూపము దీపము ఆచమనము నీయవలెను. ధ్వజచ్ఛత్రచామరవాహనశంఖ కాహళీ (కొమ్ము) భేర్యాది సకల వాద్య నృత్త గీతాదులచే నర్చింపవలయును. ప్రత్యేకబింబములున్నయెడల శ్రీ, భూమి, నీళా దేవుల నీ ప్రకారమే యర్చింపవలయును. ఆవల అనంత గరుడ విష్వక్సేన సుదర్శనాదులను పరాంకుశాద్యాచార్యులను స్నానాది సర్వోపచారములచే వేఱు వేఱుగఁ బూజింపవలయును. లేక గంధ పుష్ప ధూప దీపాచమనీయముల మాత్రమే యీయవచ్చును. ఆవల నీ మంత్రములు చెప్పి పుష్పము లర్పింపవలయును.

ఈ మంత్రము లఘువిధానమందు **"హరిః ఓమ్॥ అగ్నిమీళే పురోహితం"** మొదలు **"మృగేంద్ర గురుమూర్త్యా"** వఱకును వ్యూహచతుష్టయ కేశవాది-దశావతార-అష్టోత్తర శత నామములు చెప్పి పూలచేఁ దులసి మూలమంత్ర మందలి ప్రత్యక్షముచే - ద్వాదశాక్షరము చేతను, విష్ణుగాయత్రిచేతను, పంచోపనిషన్మంత్రములచేతను, పురుషసూక్త ఋక్కులచేతను, నితర భగవన్మంత్రములచేతను పుష్పము లర్పింపవలయును.

శ్రీదేవి మొదలుగఁ బారిషదులవఱకు వారి వారి మంత్రములచేఁ బుష్పము లర్పింపవలయును. ఆవల నమస్కరింపవలయును. ప్రతిదిక్కున ప్రదక్షిణప్రణామపూర్వకముగ భగవంతునకై యంజలి ఘటియించి ముందువైపున నమస్కరించి శ్రుతిహితములైన స్తోత్రములచే స్తుతించి తన్ను నిత్యకింకరుఁగా గ్రహింపుమని నివేదించి అట్టులే ధ్యానించి యథాశక్తి మూలమంత్రము జపించి సర్వభోగములతో నిండిన బియ్యముచేఁ జేయఁబడిన యన్నము గల యాహారమును ముందుంచి

**శ్లో॥ "భోగాపవర్గ ఫలదాన్ భుంక్ష్వ భోగాన్ జగద్గురో ।**
**సతా మప్యసతా మేషా మస్తు తే పరిపూర్ణతా ॥**

అని ప్రార్థించి ముఖ[1]వాస తాంబూలాదులిచ్చి అర్ఘ్యమిచ్చి భోజ్యాసనముఁ దెచ్చి, యర్చించి నమస్కరించి,

**శ్లో॥ "ప్రాప్యం తు ప్రాపణే కాలే పతత్యానీత ఏష తే ।**
**మృష్ట మేధ్యస్థిరాన్నాని భక్ష్య భోజ్యా న్యనేకశః ॥**
**సంపన్నాని జగన్నాథ భోజ్యాసన ముపాశ్రయ ।"**

అని విజ్ఞాపించి పాదుక లిచ్చి యందుఁ గూర్చుండిన భగవంతునకుఁ బాద్యము-ఆచమనము-అర్ఘ్యము నిచ్చి బెల్లము-తేనె-నెయ్యి-పెరుఁగు-

1. ముఖవాస : కర్పూరాదివాసన

పాలు పాత్రలయం దుంచి శోషణాదుల శోధించి అర్ఘ్యజలముచేఁ బ్రోక్షించి శిరస్సు వంచి సంతోషముతో యాచమనీయమిచ్చి భగవంతుని ముందు కృతాంజలియై నిలువఁబడి శోషణదాహనాదుల శోధించి యర్ఘ్యజలముచేఁ బ్రోక్షించి యస్త్రమంత్రముచే రక్ష సలిపి సురభిముద్ర చూపి

**శ్లో॥ "అసత్య మశుచిం నీచ మపరాగైకభాజనం ।**
**అల్పశక్తి మచైతన్య మనర్హం త్వత్క్రియాస్వపి ॥**
**మా మనాదృత్య దుర్బుద్ధిం స్వయైవ కృపయా విభో ।**
**అతిప్రభూత మత్యంత భక్తి స్నేహోపపాదితమ్ ॥**
**శుద్ధసర్వగుణోపేతం సర్వదోషవివర్జితమ్ ।**
**స్వానురూపం విశేషేణ, స్వదేవ్యో స్సదృశం గుణైః ॥**
**త్వమేవేదం హవిః కృత్వా స్వీకురుష్వ సురేశ్వర ।**
**పాయసాన్నం గుడాన్నం చ............॥"**

అను శ్లోకములు పఠింపవలయును. ఇట్లు ప్రార్థించి,

**"అతిప్రభూత మతిప్రియతమ మతిసమగ్ర మత్యంత భక్తికృత మిదం స్వీకురు"** అని నమస్కరించి మిగుల భయవినయములతో శిరస్సు వంచి పరిషేచనమునకు, హస్తప్రక్షాళనమునకుఁ గుడిచేతియందు నర్ఘణాంబువు లిచ్చి (ఏలకులు పచ్చకర్పూరముతోఁగూడి చన్నీళ్ళతోఁ గలిసి వాసన గల కొంచెము వేఁడిగా నుండు నీరు అర్ఘణ మనఁబడును) గంట వాయించుచు గ్రాసముద్రచే (మధ్యమానామికల నడిమి గణుపులపై బొటనవ్రేలుంచుట గ్రాసముద్ర యగును.) హవిస్సు మొదలైనదానిని మూలమంత్రముచే నివేదింపవలయును.

నడుమ నడుమఁ బానీయము సమర్పింపవలయును. ఆవల ననుపానతర్పణము లర్పింపవలయును. నిమ్మపులుసు పిండిన మజ్జిగ మొదలైనవి యనుపానము, అపక్వములు-అతిపక్వములు-సుపక్వములు

–జలపక్వములు–పానీయములు–చెఱకు–పాలు–పచ్చకర్పూరము–టెంకాయ నీళ్లు కలిసినవి తర్పణము, ఆవల సర్వార్థతోయముచే హస్త ప్రక్షాళనము – పుక్కిలింత, ముఖప్రక్షాళనము గావింపఁజేసి పాద్యము, ఆచమనీయము సమర్పించి ప్లోతవస్త్రము[1]చే ముఖము తుడిచి చేతులు కాళ్ళు తుడిచి గంధపుష్పముఖవాస తాంబూలము లిచ్చి నమస్కరింపవలెను.

శ్రీ భూ నీళా దేవుల విగ్రహములు ప్రత్యేకముగా నుండి ప్రత్యేకముగా నివేదించునెడల భగవంతునికి నివేదించినదిగాక వేఱుగ హవిస్సు (నివేదనాన్నము) నివేదింపవలయును.

మరల మంత్రాసనమును కూర్చతో మార్జనము చేసి గంధాదుల నర్చించి నమస్కరించి యనుజ్ఞ పొంది

**"మంత్రాసన మిదం తుభ్యం మయా దత్త మనుత్తమమ్ ।**
**కూర్చేన శోధితం విష్ణో పున రాసాదయ ప్రభో ॥"**

అని విజ్ఞాపించి మూలమంత్రముచే పాదుక లర్పించి యందుఁ గూర్చున్న భగవంతునకు పాద్యాచమనము లిచ్చి మాల్యభూషణములు దీసి విష్వక్సేను స్వాధీనమం దిచ్చి పాద్యాచమనములు, గంధపుష్పధూపదీపాచమనములు, అపూప ఫలాచమనము, ముఖవాసతాంబూలాదులచే నర్చించి ప్రదక్షిణించి నమస్కరించి

పర్యంకాసన[2] మర్పించి నమస్కరించి

**"భగవన్ పుండరీకాక్ష కరుణామృతవారిధే,**
**ఆసాదయ మయా దత్తం పర్యంకాసన ముత్తమమ్ ॥**

1. ప్లోతవస్త్రము : పొడివస్త్రం (కుట్టబడిన వస్త్రం)
2. పర్యంకాసనము : శయ్యాసనము

అని ప్రార్థించి మూలమంత్రముచే పాదుక లర్పించి యందు భగవంతుఁ డాసీనుఁడు కాఁగా పాద్యాచమనము లిచ్చి మాల్య – భూషణ – వస్త్రాదులు దీసి విష్వక్సేనుస్వాధీనమం దిచ్చి, సుఖశయనమునకుఁ దగిన సుఖస్పర్శము గల వస్త్రములు భూషణము లర్పించి ఉపవీతమిచ్చి[1], ఆచమన మిచ్చి, గంధ పుష్ప, ధూప దీప, ముఖవాస, తాంబూలాదుల నర్చింపవలెను.

**చరణం పవిత్రం వితతం పురాణం యేన పూతస్తరతి దుష్కృతాని।**
**తేన పవిత్రేణ శుద్ధేన పూతాః అతిపాప్మాన మరాతిం తరేమ ॥**

**లోకస్య ద్వార మర్చిమ త్పవిత్రం జ్యోతిష్మ ద్భ్రాజమానం మహస్వత్।**
**అమృతస్య ధారా బహుధా దోహమానం చరణం నో లోకే సుధితాం దధాతు॥**

నీరాజనము లఘువిధానమందుఁ జెప్పఁబడిన "శ్రియః కాంతాయ" యను శ్లోకములతోఁ గాని

**తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః దివీవ చక్షురాతతమ్।**
**తద్విప్రాసో విపన్యవో జాగృవాం సస్సమింధతే విష్ణో ర్యయ త్పరమం పదమ్॥**

**పర్యాప్త్యా అనంతరాయాయ సర్వస్తోమోతిరాత్ర ఉత్తమమహర్భవతి।**
**సర్వస్యాప్త్యై సర్వస్య జిత్యై సర్వమేవ తేనాప్నోతి సర్వం జయతి ॥**

అని కాని కర్పూరనీరాజన మీయవలెను.

**సర్వదేశదశాకాలేష్వవ్యాహతపరాక్రమా ।**
**రామానుజార్యదివ్యాజ్ఞా వర్ధతా మభివర్ధతామ్ ॥**

**రామానుజార్యదివ్యాజ్ఞా ప్రతివాసరముజ్జ్వలా**
**దిగంతవ్యాపినీ భూయా త్సాహి లోకహితైషిణీ**
**శ్రీమన్ శ్రీరంగ శ్రియ మనుపద్రవా మనుదినం సంవర్ధయ**
**శ్రీమన్ శ్రీరంగ శ్రియ మనుపద్రవా మనుదినం సంవర్ధయ.**

---

1. ఉపవీతము : జందెము

**నమో రామానురాజార్యాయ వేదాంతార్థప్రదాయినే ।**
**ఆత్రేయపద్మనాభార్యసుతాయ గుణశాలినే ॥**

**రామానుజదయాపాత్రం జ్ఞానవైరాగ్యభూషణమ్ ।**
**శ్రీమద్వేంకటనాథార్యం వందే వేదాంతదేశికమ్ ॥**

**శ్రీమద్వేంకటనాథార్యః కవితార్కికకేసరీ ।**
**వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది ॥**

అని స్తోత్రము చేసి

**"భగవానేన స్వనియామ్య స్వరూపస్థితిప్రవృత్తి స్వశేషతైకరసేనానే నాత్మనా, స్వకీయైశ్చ దేహేంద్రియాంతఃకరణైః స్వకీయకల్యాణ తమద్రవ్య మయానౌపచారికసాంస్పర్శికాభ్యవహారకాది సమస్తభోగా నతిప్రభూతా నతిప్రియతమా నతిసమగ్రా నత్యంతభక్తికృతానఖిలపరిజనపరిచ్ఛ దాన్వితాయ స్వస్మై స్వప్రీతయే స్వయమేవ ప్రతిపాదితవాన్ ॥**

అని యనుసంధానము చేయవలెను. ఆవల **"విష్వక్సేనారాధనాయ మామనుజానీహి"** అని భగవంతునకు విన్నవించి భగవంతునకు నివేదించిన హవిస్సునందుఁ గొంత విష్వక్సేనునకై దీసియుంచి తక్కిన దానిని మూఁడు భాగములు చేసి యొకటి తనకై యుంచుకొని - రెండవ భాగ మనంతాదిపరిచారకుల కర్పించి మూఁడవది స్వాచార్యవైష్ణవులకు నివేదింపవలెను.

భగవద్యాగమున మిగిలిన జలముచే విష్వక్సేను నర్చించి ముందెత్తియుంచిన హవిస్సు నివేదించి యాయన యర్చనము ముగింపవలెను. ఆ యన్నమును ఆయనపరిచారకుల కర్పించి జలములో వేయవచ్చును. లేదా తాను వారియనుచరుఁడ నని భుజింపవచ్చును.

ఇట్లుచేసి సాష్టాంగ నమస్కారముచేసి పూజయందుఁ గలిగిన లోపముల క్షమింప శరణాగతి చేయవలయును. ఇది రహస్యరత్నాకరమునఁ జెప్పఁబడినది.

ఆవల హెచ్చరిక తెలుపుచు –

శ్లో॥ **సర్వే భవంత స్సగణా స్సన్నద్ధా స్సర్వదిక్ష్వపి ।**
**సావధానాశ్చ తిష్ఠంతు నిక్షిపామి భవ త్స్వహమ్ ॥**

**మమ నాథం మమ గురుం పితరం మాతరం చ మే ।**
**హరిం శ్రియం భువం చాపి తాన్ పాలయత సర్వతః ॥**

**యథా నిక్షిప్తరూపమ్మే సందర్శయతు సర్వదా ।**
**భవత శ్శరణం లబ్ధ్వా వ్రజామి గతసాధ్వసః ॥**

అని విన్నవించి భగవంతునిట్లు ప్రార్థింపవలెను.

శ్లో॥ **నను దేవ త్వమేవైక స్స్థావరచరం జగత్ ।**
**బ్రహ్మాదిస్థావరాంతం చ పరిపాసి బిభర్షి చ ।**

**సంహరిష్యసి చాప్యంతే రూపై స్తై స్తై ర్యథేప్సితైః ।**
**కేన త్వం పాల్యసే దేవ కేన వా త్వం విహన్యసే ॥**

**అత స్త్వమేవ త్వాం దేవ్యౌ చండాదీన్పాలకానపి ।**
**మాం చ మామక మప్యేతత్సర్వం గృహ మశేషతః ॥**

**పాలయిత్వా స్వసంకల్పమాత్రేణ మధుసూదన ।**
**త్వాం మయా త్వయి నిక్షిప్తం విశ్వస్తేనార్థికల్పకమ్.**
**ఆగతాయ యథా కాలం సర్వ మ్మే దాతు మర్హసి.**

అని విన్నవించి తలుపులు బిగించి జితంతాస్తోత్ర మనుసంధింపవలెను. ఆవల వెలుపల వచ్చి **"హగ్ంం సశ్శుచి"** యను మంత్రముతో సూర్యుని

దర్శింపవలెను. ధనుర్మాసమందు బ్రాహ్మముహూర్తమున భగవదారాధనము చేసి యావల సంధ్యవార్చవలయును.

**ఇది గురువిధానము.**

పూజాగృహ మింటికి వాయువ్యభాగమం దుండవలెను. సంహారశయనమూర్తుల నింటియం దర్చింపరాదు. కృష్ణునిఁ దప్పఁ దక్కిన మూర్తులను దేవీరహితునిఁగా బూజింపరాదు.

చక్రతీర్థశిలలకు సాలగ్రామములకు నావాహనాదులు లేవు. జపము–అధివాసము – సంస్థాపనము సాలగ్రామములకు లేవు. బింబములం దొకమూర్తిని వేఱొకమూర్తిగాఁ బూజింపరాదుగాని సాలగ్రామమందే మూర్తినైనఁ బూజింపవచ్చును. సాలగ్రామశిల భుక్తిముక్తుల రెంటి నీయఁగలదు. విగ్రహములకుఁ బ్రతిదిన మావాహన ముద్వాసనము చేయవలయును. సాలగ్రామముల కవి లేవు. విగ్రహముల పూజాంతమున **"ఓం భవన్మంత్రమూర్తే స్వపద మాసాదయ క్షమస్వ క్షమస్వ నమో నమో"**యని యుద్వాసనము చెప్పవలెను.

**శ్లో॥ వినా తీర్థై ర్వినా దేవై ర్వినా యజ్ఞై ర్వినా జపైః ।**
**ముక్తిం యాంతి నరా వైశ్య సాలగ్రామశిలార్చనాత్ ॥**

**– మాఘమాహాత్మ్యము**

తీర్థయాత్ర చేయనివాఁడైనను వేదములు చదువనివాఁడైనను యజ్ఞములు చేయనివాఁడైనను జపము లేనివాఁడైనను సాలగ్రామశిల నర్చించెనేని, యో వైశ్యుఁడా! ముక్తుఁ డగును.

**శ్లో॥ అంధాః క్లీబా జడా వ్యంగాః పతితా రోగిణోఽంత్యజాః**
**సాలగ్రామశిలాం పూజ్య పదం గచ్ఛం త్యనుత్తమమ్ ।**
**నీచా యే చ జనా స్తేషాం సాలగ్రామశిలాగతిః ॥**

**– విష్ణుధర్మోత్తరము**

గ్రుడ్డివారు, షండులు[1], జడులు, వికలాంగులు, పతితులు, రోగులు, అంత్యజులు సాలగ్రామశిలను బూజించి యత్యుత్తమలోకములకుఁ బోదురు. నీచజనులకును సాలగ్రామశిలయే గతి.

తొలుత భూతశుద్ధిచేసికొనక యారాధనము చేయరాదు. మానసికారాధనమందును భూతశుద్ధియుఁ బ్రాణప్రతిష్ఠయు నభిషేకము చేసికొనవలయును.

ఏ పదార్థము భగవంతునకు సమర్పించినను వాయ్వగ్న్యమృతబీజములచే శోషణాదులు చేసి యర్ఘ్యజలముచేఁ బ్రోక్షించి యస్త్రమంత్రముచే రక్షసలిపి సురభిముద్ర ప్రదర్శించి సమర్పింపవలయును.

**శ్లో॥ అర్ఘ్యం శిరసి విన్యస్య పాద్యం పాదతలే న్యసేత్ ।**
**హస్తే చాచమనం చైవ గంధం కాయానులేపనమ్ ॥**
**పుష్పం మూర్ధ్ని తు విన్యస్య భోజ్యం హస్తతలే న్యసేత్ ।**
**దీపం తు నేత్రయోర్దద్యా ద్ధూపం నాసాంతరే న్యసేత్ ।**
**అన్యథా విపరీత శ్చేత్కులక్షయకరం భవేత్ ॥**

శిరస్సున నర్ఘ్యము, పాదములఁ బాద్యము, హస్తముల నాచమనము, గాత్రలేపనముగ గంధమును, శిరస్సునఁ బుష్పము, హస్తతలమున (నఱచేతియందు) భోజ్యము, నేత్రములకు సరిగా దీపము, వామనాసికకు సరిగా ధూపము నర్పింపవలయును. ఇట్లు చేయక తాఱుమాఱు చేసిన వంశక్షయ మగును.

ప్రభువులకు ముక్కులో దీపము, కంటిలో ధూపము తలమీఁద గంధము నర్పించిన నే మందురు?

అర్ఘ్యము - ఆచమనము - హవిస్సు - తాంబూలము భగవంతుని కుడిచేతియందుంచవలెను.

1. షండులు : పేడి

ఆవాహనము – స్నానము – పుష్పము – ధూపము – దీపము – నీరాజనము – నివేదనము నందును, బిశాచాదులను దఱుముట యందును, దేవతల నాహ్వానించుటయందును సంస్కరింపఁబడిన గంట వాయింపవలెను. సంస్కరింపఁబడని గంట వాయింపరాదు. పితృకార్యములందు గంట వాయింపరాదు.

సాలగ్రామశిల, శంఖము, చక్రము, తులసీదళము, పురుషసూక్తాది మంత్రములు ఈ యైదింటిచేఁ దీర్థ మేర్పడుచున్నది. భగవంతునకు నివేదించినది యయోగ్యులకీయరాదు.

భగవద్భక్తిభావితులగు బ్రాహ్మణులుగాని, క్షత్రియులుగాని, వైశ్యులుగాని, శూద్రులుగాని, స్త్రీలుగాని, తదితరులుగాని యోగ్యతానుసారముగ గౌరవింపఁబడ నర్హులు. వారిని జాతిమాత్రదృష్టిఁ జూడరాదు. వాఁడే వర్ణమువాఁ డైనను భగవంతునం దకృతిమభక్తి గలిగి బాహ్యచిహ్నములు ధరించినవాఁడు భక్తులలో నెన్నఁదగినవాఁడే. ఎవఁడైనను 'నేను వైష్ణవుఁడను అన్నము పెట్టు'మని యడిగిన లేదనరాదు. గృహస్థునకుఁ బరిచితు లయినను, గాకున్నను వారనర్హు లయినయెడల లౌకికాగ్నియందుఁ బ్రత్యేకముగ వండినది పెట్టవలయునుగాని భగవన్ని వేదితము పెట్టరాదు.

మఱియొకమూర్తికి నివేదించినది అయత్నముగ లభించెనేని తన మంత్రమూర్తిని స్మరించి భుజింపవచ్చును. తన భగవంతున కర్పింపక తన మంత్రములచే నారాధింపక యెవఁడు భుజించునో యెవఁడు కర్మము చేయునో యాఫలమాద్రవ్యము కలవానిదగును.

ప్రతిదినము మూఁడు సంధ్యలయందుఁ దన్ను నివేదించుకొనుటేకాక తన దారపుత్రులను శిష్యులను సేవకులను 'స్వామీ! వీరు నీవారు రక్షింపు' మని నివేదింపవలెను.

మీఁద వివరించినట్లు విస్తరించి చేయలేనివారు పురుషసూక్తముచే నర్చింపవచ్చును.

**శ్రీ పురుషసూక్తస్య శ్రీమన్నారాయణో ఋషిః. అనుష్టుప్ ఛందః – భగవాన్ నారాయణః పరమాత్మాదేవతా** యని చెప్పి **'సహస్రశీర్‌షా'** యని యావాహనము పురుష ఏ వేద మ్మని యాసనము – ఏతావానస్య యని పాద్యము – త్రిపాదోర్ధ్వ యని యర్ఘ్యము – తస్మాద్విరాడ యని ఆచమనీయము – యత్పురుషేణ యని మధుపర్కము – సప్తాస్యాస న్నని స్నానము – తం యజ్ఞ మని వస్త్రమును – తస్మాద్యజ్ఞాత్సర్వహుత యని యజ్ఞోపవీతము – తస్మాద్యజ్ఞా దని గంధము – తస్మాదశ్వా యని పుష్పము – యత్పురుష మని ధూపము – బ్రాహ్మణోఽస్య యని దీపము – చంద్రమా యని నైవేద్యము – నాభ్యా ఆసీ దని తాంబూలము – వేదాహమని పుష్పాంజలి – ధాతాపురస్తా త్తని ప్రదక్షిణము – యజ్ఞేన యజ్ఞ మ్మని యుద్వాసనము – ఆవల నారాయణునకుఁ బ్రదక్షిణించి నమస్కరింపవలయును. పురుషసూక్తవిధానముగ నర్చించినవారికి నాఱుమాసములలో సిద్ధి యగునని నారదీయమందుఁ గలదు. ఇదియును జేయలేనివాఁడు 'తద్విష్ణో' యను మంత్రముచేతనే షోడశోపచారములు చేయవచ్చును.

ఇదియును సాధ్యముగానివారు (స్త్రీలకు శూద్రులకుఁ బై రెండు యోగ్యములు గావు) మూలమంత్రముచేతనే షోడశోపచారములు చేయవచ్చును. ఇది శాస్త్రసమ్మతమైన విషయము. ఇది యితర విధమునఁ జేయవల్లలేని మగవారును జేయవచ్చును. ఈవిధముగ బింబముగాని సాలగ్రామముగాని పూజింపవచ్చును. అవి లేని సమాజసభ్యులు, సభ్యురాండ్రు తమ పతకములను బైవిధముగాఁ బూజింపవచ్చును.

ఆరాధనసమయమున శబ్దము చేయరాదు. నేలమీఁద నీళ్లు పోయరాదు. అహంకారము కూడదు. ఇతర విషయములు మాటలాడవలదు.

భగవత్స్తోత్రములు గట్టిగాఁ జెప్పుటవలన మౌనమునకు హానిలేదు. ఆరగింపు పెట్టినప్పుడు తానుగాని యితరులుగాని చూడరాదు.

ప్రాణాయామమున గాలిపీల్చుట విడుచుటయే సర్వము గాదు. మొదటిసారి రేచకసమయమున నాభిదేశస్థుఁడైన భగవంతుఁడు సుషుమ్నాద్వారమున జీవుని కల్మషము దీసికొని నిశ్శబ్దముగా వాయువుతోడ కుడిముక్కు నుండి వెలువడుచు ద్వాదశాంగుళ్యంత స్థితమగు శతదళపద్మమునందుండి జీవుని కల్మషమును బయట జిమ్ముచున్నట్లు ధ్యానింపవలెను.

రెండవ ప్రాణాయామమందు నెడమముక్కుతో గాలి వదలి కుడిముక్కుతో గాలి పీల్చుచు దానితోడ భగవంతుని హృదయమందు స్థాపించి కుంభకముచేసి యెడమముక్కుతో గాలి విడువవలయును. మూఁడవ ప్రాణాయామమందు నెడమ ముక్కుతో గాలి పీల్చి కుంభకముచేసి రేచకసమయమున మొదటి ప్రాణాయామమునందువలెనే చేయవలెను.

ఆరాధనమార్గములు సంగ్రహముగ విపులముగఁ దెలుపఁబడెను. మనుష్యులగువా రంద ఱేవర్ణమువా రైనను స్త్రీలయినను బురుషులయినను సువాసినులయినను విధవలయినను వారి వారి యోగ్యతానుసారముగ వారివారికి సాధ్యమైన విధముగ భగవంతు నర్చింపక భుజింపరాదు. అది మహాపాపము. అట్టివాఁడు దొంగ యని కృష్ణమూర్తి భగవద్గీతయందుఁ జెప్పెను. కావున వారు వారు వారి వారి శక్తికొలఁది భగవంతు నారాధింతురు గాక. మగవారు సోమరులయియో పామరులయియో ప్రాలుమాలిరేని స్త్రీలు వారికి హితము బోధించి వినరేని వారిచేఁ దిట్లుపడియో, కొట్లుపడియో, మొండికి బడియో వారిచేఁ జేయింపవలెను. ఆ మొండిబండ లప్పటికి వినరేని, వారికి వాస్తవముగ విరామము లేదేని, యశక్తులేని, తమయోగ్యతకొలఁది తామర్చించి, చేసిన యాహారము భగవంతునకు నివేదించి దానిని మగవారికిఁ బెట్టవలయును.

**శ్లో॥ అర్చ్యా విష్ణౌ శిలాధీ ర్గురుషు నరమతి ర్వైష్ణవే జాతిబుద్ధి**
**ర్విష్ణోర్వా వైష్ణవానాం కలిమలమథనే పాదతీర్థేంబు బుద్ధిః ।**
**సిద్ధేతన్నామమంత్రే సకలకలుషహే శబ్దసామాన్యబుద్ధిః**
**శ్రీశే సర్వాత్మకేశే తదితరసమధీ ర్యస్య వా నారకీనః ॥**

**– సంగ్రహము**

విష్ణుదేవుని యర్చామూర్తియందు శిలయను బుద్ధియు, గురువునందు మనుష్యుఁ డను బుద్ధియుఁ, గేవలవిష్ణుభక్తులందు జాతిసామాన్యబుద్ధియుఁ, గలిమలమును హరింపఁగల విష్ణువైష్ణవపాదతీర్థమందు జలమను బుద్ధియు, సకల పాపహరమైన విష్ణు నామములందు సామాన్యశబ్దములను బుద్ధియు సర్వాత్మకుఁడై యీశుఁడైన శ్రియఃపతిని నితరదేవతలతో సమానుఁడని తలంచు బుద్ధియు నరకకారణములు.

ఆ గ్రంథమునందే –

**శ్లో॥ అర్చ్యా విష్ణో రుపాదానం వైష్ణవోత్పత్తిచింతనం ।**
**మాతృయోనిపరీక్షాయా స్తుల్య మాహు ర్మనీషిణః ॥**

కావునఁ దమశ్రేయస్సుగోరు బుద్ధిమంతులు భగవదపచారముగాని భాగవతాపచారముగాని చేయరాదు.

**శ్లో॥ హవ్యార్థం గోఘృతం గ్రాహ్యం తదలాభే తు మాహిషమ్ ।**
**ఆజవం త దలాభే తు సాక్షా త్తైలం తు గృహ్యతే ॥**

హవిస్సునిమిత్తమై (దేవుని దీపమునకు) ఆవునెయ్యి శ్రేష్ఠము. అది లభింపకపోయిన మాహిషఘృతము, అది దొరకక పోయెనా మేఁకనెయ్యి, అది దొరకకపోయెనా కేవలము నూవులనూనె యుపయోగింపవలెను.

**శ్లో॥ దివోదితాని కర్మాణి ప్రమాదా దకృతాని తు ।**
**రాత్రౌ ప్రహరపర్యంతం, దివా కర్మాణి కారయేత్ ।**
**అవగాహం చ సౌరం చ వర్జయిత్వా విశేషతః ॥**

పగలుఁ జేయవలసిన కర్మములు ప్రమాదమునఁ బగలుఁ జేయఁబడవేని రాత్రిజాములోపలఁ జేయవచ్చును. కాని రాత్రివేళఁ దలఁకు మునుఁగరాదు, సంధ్యవార్చరాదు. (సంధ్యావిషయమున నభిప్రాయభేదము గలదు.) – స్మృతిరత్నాకరము

**శ్లో॥ అజ్ఞాతా యది వా మంత్రాః స్వస్య గృహ్యేషు చోదితాః ।**
**ఉపవీతప్రముఖ్యానాం తేషాం వై ధారణే ద్విజాః ॥**

**కేవలం ప్రణవం వాపి వ్యాహృతిత్రితయం తు వా ।**
**స్యాతాం విప్రాది వర్ణేషు ద్వా వేతౌ సర్వశాఖినామ్ ॥**

వారి వారి గృహ్యసూత్రముల ప్రకారము మంత్రములు దెలియని ద్విజులు ప్రణవముతోఁ గాని మూఁడు వ్యాహృతులతోఁగాని యాకార్యములు చేయవచ్చును. ప్రత్యాబ్దికము అమావాస్యలు వీనియందుఁ దప్ప నుదయమున నే తిథియో యదే గ్రాహ్యము. పైతృకములం దపరాహ్ణవ్యాప్తి యుండవలెను అనగా – ౧ గంటకుమీఁద. తీర్థమును గోకర్ణాకృతిహస్తముతోఁ దీసికొనవలయును. బొటనవ్రేలు వంచి నడిమివ్రేలి నడిమిగణుపుమీఁద నుంచిన గోకర్ణహస్తమగును. ఈ తీర్థము మినుముగింజ మునుఁగునంత యుండవలయును. ఎక్కువయుండరాదు. అర్చామూర్తిని పాదములు మొదలు మౌళివఱకు దర్శింపవలెనుగాని శిరసునుండి పాదములవఱకు దర్శింపరాదు. తీర్థము మూఁడుసార్లు తీసికొనవలయును. మొదటిది కాయశుద్ధ్యర్థము, రెండవది ధర్మసాధననిమిత్తము, మూఁడవది మోక్షము నిమిత్తము. తీర్థజలము నేలఁబడరాదు. అది మహాపాపకరము. తీర్థము కూర్చుండి గాని నిలుచుండి గాని తీసికోవచ్చును. విష్ణుతీర్థము గాని, భాగవతతీర్థము గాని తీసికొని, ఊర్ధ్వపుండ్రము ధరించి, నైవేద్యము భుజించి చేతులు కడుగుకొనరాదు. విష్ణునైవేద్యము తీసికొని యాచమింపరాదు. మామిడిపండు – చెఱకుగడ – తాంబూలము – సోమపానము – విష్ణుపాదతీర్థము గ్రహించి యాదియందుఁగాని యంత్యమందుఁగాని యాచమింపరాదు.

సమిధలు గాని, పుష్పములు గాని, దర్భ గాని కొనినవి శూద్రులు తెచ్చినవి పనికిరావు. పూలు-తులసి తాను సంపాదించినవి (తాను వేసి పెంచిన చెట్లలోనివి) యుత్తమము. అడవుల యందలివి మధ్యమము (ఇవి యొకరు వేసి పెంచినవి కావు). వెలకుఁ గొనినవి యధమము. పరులుతెచ్చి యిచ్చినది యధమాధమము. చేతిలో నుంచుకొని తెచ్చినవి, గుడ్డలోవేసి కొని తెచ్చినవి తమంతట నేల రాలినవి, దేవోద్యానములందలివి పూలు గృహార్చనలయందుఁ బనికిరావు. స్త్రీలు, శూద్రులు తెచ్చిన తులసితో నెవరు పూజింతురో వారు నరకములపా లగుదురు. స్త్రీలు, శూద్రులు, ఉపనయనము గానివారు, అశుచులు, తులసి కోయరాదు. సంవత్సరము నాఁటి తులసి, ఆఱునెలలనాఁటి బిల్వము, పక్షమునాఁటి వెలగ, ఏడు దినములనాఁటి పద్మము, మూఁడునాళ్ళ గన్నేరు విష్ణుపూజకు గ్రాహ్యములే. చెవిసందున నెవఁడు తులసి యుంచుకొనునో వాఁ డా రాత్రి పగలు చేసిన పాపము నశించును. తులసి యెండినదిగాని ప్రాఁతపడినదిగానియైనను దాని కట్టె - వేరు - మన్ను అయినను విష్ణుబింబపూజకు గ్రాహ్యము. ఒకనాఁడు వాడినది మరల వాడరాదు. అక్షతలచే విష్ణువు నారాధింపరాదు. (అక్షతలు= విఱుగని బియ్యము పసుపుతోఁ గలిసినవి). తన జన్మనక్షత్రమునకు నిరువది యొకటవ నక్షత్రమందుఁ దులసి కోయరాదు. దేవపూజకు వస్త్రపూతజలము ప్రశస్తము.

పగటివేళ వెలగ, రాత్రివేళ తేనె, నెయ్యి, సప్తమినాఁడుసిరిక తినరాదు. ఆదిత్యవారమందు రాత్రిపగలు కూడ నుసిరిక తినరాదు. రాత్రిపూఁట పేలపిండి, పెరుఁగు, నూవులు కలిసినదేదియు తినరాదు. పగలు బొరుగులు తినరాదు.

**శ్లో॥ యః శ్రాద్ధకాలే హరిభుక్తశేషం**
**దదాతి భక్తః పితృదేవతానామ్,**

**తేనైవ పిండం చ తిలై ర్విమిశ్ర**
**మాకల్పకోటిం పితర స్సుతృప్తాః — భార. జ్ఞానకాండము**

శ్రాద్ధకాలమందు హరిభుక్తశేషము పితృదేవతల కిచ్చినయెడల నూవులతోఁ గలసిన యాపిండముచేఁ గల్పకోటివఱకుఁ బితరులు తృప్తులగుదురు.

ప్రభుభుక్తశేషము దాసులు గ్రహింపవచ్చును గాని, దాసుల భుక్తశేషము ప్రభువులు గ్రహింపరానట్టు, భగవన్నివేదితము నితర దేవతలకుఁ బితృదేవతలకు నివేదింపవచ్చును. కాని ముందు పితృదేవతలకు నివేదించినది భగవంతునకు నివేదింపరాదు.

ఈక్రింది వాక్యములు స్మృతిముక్తాఫలమునుండి గ్రహింపఁబడినవి.

శౌనకః –

**శ్లో॥ జ్ఞానం మహేశ్వరా దిచ్ఛే న్మోక్ష మిచ్ఛే జ్జనార్దనాత్ ।**
**ప్రణమ్య దండవ ద్భూమౌ నమస్కారేణ చార్చయేత్ ॥**

జ్ఞానముఁ గోరువారు మహేశ్వరు నర్చింపవలెను. మోక్షముఁగోరువారు శ్రీవిష్ణువు నారాధింపవలెను. కట్టెవలె నేలమీఁదఁ బడి నమస్కరించుట మొదలైనవానిచే నర్చింపవలయును.

**శ్లో॥ విష్ణోః పాదోదకం జుష్టం నైవేద్యస్య చ భక్షణమ్ ।**
**నిర్మాల్యధారణం చైవ మహాపాతకనాశనమ్ ॥**

విష్ణుపాదోదకపానము, విష్ణునైవేద్యభక్షణము, విష్ణునిర్మాల్యమును ధరించుట – యివి మహాపాతకముల నాశము చేయును.

* * *